తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital
Published from Ongole,Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-10-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 245 పేజీలు: 12 వెల: 6.50

## శ్రద్ధాంజలి



## కీ.శే. శ్రీమతి పురిటిపాటి విజయలక్ష్మి

(1951 – 05/10/2025)

ప్రేమకు ప్రతిరూపంగా.. ధైర్యానికి నిలువుటద్దంగా..
మా వెన్ను తట్టి నడిపించిన మీరు భౌతికంగా దూరమైనా..
మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచే వుంటారు.

భర్త
**పి. వీరా రెడ్డి**

సోదరుడు
**పి.పి. రెడ్డి - పి. రమ**

కుమారులు
**పి.వి. కృష్ణా రెడ్డి – పి. సుధారాణి**
**పి.వి. సుబ్బా రెడ్డి – పి. సుమలత**

కుమార్తె
**పి. ప్రసన్న కుమారి – పి. నాగి రెడ్డి**

**పెద్దకర్మ**

2025 అక్టోబరు 15వ తేదీ
బుధవారం

**స్థలం:**
**హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్,**
**హైదరాబాద్.**

meil family

06-10pg2exHMNWJQE 2_06-10pg2exHMNWJQE.qxd 10/6/2025 12:40 AM Page 1






ఆదివారం కోక్రాఝర్‌లో బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణం దృశ్యం

# నిందితులపై కొరడా

>> చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు.

అద్దేపల్లి జనార్ధన్ రావు సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్న అంశాన్ని మిగతా నిందితులు అంగీకరించారని సిఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయిం చిన రాక్ స్టార్ లైసెన్స్ టి రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్ రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సిఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టారాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరిం చారు. ఆర్థిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదలొద్దని సిఎం స్పష్టం చేశారు.

# బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే

>> వచ్చే ఏడాది చివరి నాటికి హైవేను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారిపై వాహనాలు గంటకు 120 కి.మీ. వేగంతో ప్రయాణించవచ్చు. బెంగళూరుచెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కర్ణాటక పరిధిలో హుస్‌కోట నుంచి సుందరపాళ్య వరకు 91 కి.మీ. మేర నాలుగు వరుసల రహదారి ఇప్పటికే పూర్తి అయింది. ఈ విభాగంలో వాహన రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సుందరపాళ్య నుంచి తమిళనాడు సరిహద్దు గుడిపాల వరకు పనులు చురుకుగా సాగుతున్నాయి. చిత్తూరు జిల్లా పరిధిలోని బైరెడ్డిపల్లె, చీలాపల్లె, బలిజపల్లె వద్ద లింకు రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. ఈ లింకు రోడ్లతో సమీప గ్రామాలు, పట్టణాలు ప్రధాన రహదారితో నేరుగా అనుసంధానం కానున్నాయి. ప్రస్తుతం హైవే నాలుగు వరుసలుగా నిర్మాణం జరుగుతున్నా, రాబోయే సంవత్సరాల్లో ట్రాఫిక్ పెరుగుదల దృష్ట్యా ఎనిమిది వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు మొత్తం దశలవారీగా అభివృద్ధి చెందుతోంది. ఇందులో చిత్తూరు జిల్లాలోని లింకు రహదారులను విస్తరించడమే కాకుండా, ఇంటర్‌చేంజ్‌లు, ఓవర్‌పాసులు, సర్వీస్ రోడ్లు కూడా నిర్మిస్తున్నారు. బెంగళూరు- చెన్నై హైస్పీడ్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే (ఎన్‌హెచ్7) కుప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా 2022లో శంకుస్థాపన చేసారు. నిర్మాణానికి అంచనా వ్యయం: రూ.17,980 కోట్లుగా గుర్తించారు.

# దివ్యక్షేత్రంగా శ్రీశైలం

>> చేయాలని సిఎం సూచించారు. డోర్నాల, సుండిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్టు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సిఎం పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సిఎం ప్రతిపాదించారు.

**రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలం అభివృద్ధి**

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవని అన్నారు. భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని.. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఢిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు. ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సిఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు. శ్రీశైల మహాక్షేత్రం అభివృద్ధికి నూతన ప్రతిపాదనలను దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోడీ శ్రీశైలం దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైల మల్లన్న ఆలయానికి దాదాపు రూ.1,657 కోట్ల ఆర్థిక సహాయం చేయాలని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో ప్రధానిని కోరనున్నారు. కాశీ క్షేత్రంలో కాశీ విశ్వనాథ్ కారిడార్, ఉజ్జయిని మహాకాళ్ కారిడార్ తరహాలో శ్రీశైల క్షేత్ర కారిడార్‌ను అభివృద్ధి చేయడానికి సదరు నిధులు వినియోగించాలని దేవాదాయశాఖ, దేవస్థానం అధికారులు యోచిస్తున్నారు. అందుకుగాను రూ.90 కోట్లతో నూతన క్యూకాంప్లెక్స్, రూ.65 కోట్లతో గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు సాలుమండపాల నిర్మాణం, రూ.25 కోట్లతో కైలాస మానస సరోవరం ఏనుగుల చెరువు కట్ట అభివృద్ధి, రూ.25 కోట్లతో కైలాస కళాక్షేత్రం, రూ.13 కోట్లతో నూతన ప్రసాదాల తయారీ పోటు నిర్మాణం, రూ.10 కోట్లతో సామూహిక అభిషేక మండప నిర్మాణం, రూ.5 కోట్లతో దేవస్థానం వర్క్‌షాప్ నుంచి రుద్రపార్కు వరకు బ్రిడ్జి నిర్మాణం, రూ.95 కోట్లతో సిద్ధరామప్ప కొలను అభివృద్ధి పనులు చేయాలని ఇఒ. ఎం. శ్రీనివాసరావు ఇప్పటికే దేవాదాయశాఖ అనుమతి కోరారు. శ్రీశైలం దేవస్థానం నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు పరిధిలోనే ఉండడంతో అభివృద్ధి పనులను చేయాలంటే తరచూ అటవీశాఖ నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో శ్రీశైల దేవస్థానం భూమి సమస్యను సైతం ప్రధాని దృష్టికి తీసుకెళ్లేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. అటవీశాఖ ఎటువంటి అభ్యంతరాలను లేవనెత్తకుండా 5,362 ఎకరాల భూమిని దేవస్థానానికి చెందే విధంగా సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా విన్నవించనున్నారు తెలంగాణ పరిధిలో అమ్రాబాద్ నుంచి బ్రహ్మగిరి(దోమపెంట)వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని తెలంగాణ సర్కారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. అదే విధంగా కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల నుంచి వచ్చేటటువంటి భక్తులు ఆత్మకూరు -దోర్నాల మధ్యనున్న ఇరుకైన రహదారి వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆత్మకూరుదోర్నాల మధ్య నల్లమల అడవులు ఉండడంతో జాతీయ రహదారి నిర్మాణం ఊసే లేకుండా పోయింది. అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉండడంతో ఘాట్ రోడ్డు విస్తరణ పనులు చేయడం సమస్యగా మారింది. తెలంగాణ ప్రాంతం తరహాలో ఇక్కడ కూడా ఎలివేటెట్ కారిడార్‌ను నిర్మిస్తే ప్రయాణాలకు అసౌకర్యాలన్నీ తొలగిపోతాయని ఉమ్మడి కర్నూలు జిల్లా వాసులంతా అభిప్రాయపడుతున్నారు.

# 'కల్తీ' నెయ్యి కేసులో ఇక కీలక వ్యక్తుల విచారణ!

## మళ్లీ రంగంలోకి దిగిన సిబిఐ సిట్

**తిరుపతి,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి పాత్రధారులైన కారకులనుగుర్తించిన సిబిఐ సిట్ అధికారులు తాజాగా కీలక వ్యక్తులైన సూత్రధారులను గుర్తించనుంది. ఇందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో ఆదిశగా మళ్లీ సిట్ బృందం చర్యలకు సిద్ధమవుతోంది. శనివారం తిరుపతికి చేరుకున్న సిట్ అధికారులు టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాజీ పిఎకి మళ్లీ నోటీసులు జారీచేశారు. విచారణ పూర్తిస్థాయిలో ముందుకు కదలనుంది. చాలావరకు ఈ కల్తీ వ్యవహారంలో పెద్దలు బయటకు రానున్నారనేది ఇప్పుడుసంచలనంగా మారింది. గతంలోనే హైకోర్టుఇచ్చిన ఆదేశాలపై సిట్ సుప్రీంకోర్టుకెళ్లడం, ఆదిశగా విచారణ చేసిన ధర్మాసనం న్యాయమూర్తులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కేసులో సమగ్రవిచారణ చేపట్టాలని ఆదేశించడంతో సిట్ అధికారులు మళ్ళీ రంగంలోకి దిగారు. ఇప్పటికే అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వు నూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు ఉన్నాయి. ఈ కేసులోమళ్ళీ దర్యాప్తు పున:ప్రారంభించడంతో క్లైమాక్స్‌లో పెద్దలు తప్పు చేసిన వారికి శిక్ష ఎవరికి పడనుందనేది త్వరలోనే తేలిపోనుంది.



పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాల కారణంగా డార్జిలింగ్ జిల్లాలో ఓ బ్రిడ్జి కూలిపోయిన దృశ్యం

# ఉత్సవ శోభాయాత్ర

>> స్కేటర్స్, పైడితల్లి అమ్మవారి కలశాలు, తప్పెటగుళ్ళు, థింసా డాన్స్, పులి వేషాలు, విచిత్ర వేషాలు, ఆగమ పండితుల బృందం, విజయనగరం వైభవం, కేరళ వాయిద్యాలు, కర్ర సాము, అడుగుల బొమ్మలు, కొమ్మ కోయ డాన్స్, బిందెల డాన్స్, గరగల డాన్స్, చెక్క భజన, గంగిరెద్దులు, జముకుల బృందం, కాళీమాత డాన్స్, ఎన్సీసీ కాడేట్స్ మార్చ్, కోలాటం, క్రీడా సంఘాలు మరియు క్రీడాకారులు, అంగన్వాడి సిబ్బంది, ఎన్‌ఆర్‌ఇజిఎస్.., ఎస్‌హెచ్‌జి గ్రూప్స్ తదితర బృందాలు ర్యాలీలో అలరించాయి. ఈ సందర్భంగా విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు ఇటువంటి పండుగలు దోహదం చేస్తాయనున్నారు. నేటి తరానికి సంప్రదాయాలు, కళలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. జానపద కళలను, కళాకారులను ఆదుకునేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో అవసరమని అన్నారు. పైడితల్లి అమ్మవారు జిల్లా ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, మార్కెట్ చైర్మెన్ కర్రోతు బంగారురాజు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, జెసి ఎస్. సేధు మాధవన్ తదితర ప్రముఖులు, కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**పైడితల్లి అమ్మవారి ఉత్సవాల్లో హోంమంత్రి అనిత దింసా నృత్యం:**

విజయనగరం జిల్లాలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన దింసా నృత్యంలో హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కళాకారుల పులి వేషాలు, సాంప్రదాయ నృత్యాలు భక్తులను అలరించాయి. తరువాత విజయనగరం కోటలో హోంమంత్రి అనిత, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుని మర్యాద పూర్వకంగా కలసి పైడితల్లి అమ్మవారి జాతర, విజయనగరం ఉత్సవాలపై చర్చించారు. కోట ప్రాంగణంలో విద్యార్థినులు నిర్వహించిన కోలాటంలో హోంమంత్రి, ఎమ్మెల్యే విద్యార్థినీల ఆహ్వానంతో పాల్గొని వారిని ప్రోత్సహించారు.

# రేపు నారావారిపల్లికి సిఎం చంద్రబాబు

## జిల్లా యంత్రాంగం భారీ భద్రతా ఏర్పాట్లు

**తిరుపతి,అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మంగళవారం ఉదయం తిరుపతిజిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం స్వగ్రామమైన నారావారిపల్లికి వస్తున్నారు. ఆయన సోదరుడు దివంగత రామ్మూర్తినాయుడు సంవత్సరీకంలో పాల్గొని పలు కార్యక్రమల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి నారావారిపల్లికి రానుండటంతో జిల్లా యంత్రాంగం భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, సంయుక్త కలెక్టర్ శుభంబన్సల్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, నాగభూషణరావ్, వెంకటరాముడు, డిఎస్పీలు వెంకటనారాయణ (ఎస్‌బి), రవిమనోహరచారి, శ్యామ్‌సుందర్, ప్రసాద్‌రావు,సిఐలుతో కలసి ఆదివారం మధ్యాహ్నం ఏర్పాట్లు పరిశీలించారు. ఒకరోజుసిఎం పర్యటనతో భద్రతను కట్టుదిట్టం చేశారు. పూర్తిగా ఆయన కుటుంబం కార్యక్రమం కావడంతో మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. భద్రత పరంగా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# కామెర్ల కలకలం

>> ఇప్పటికే రక్త పరీక్షలు నిర్వహించి 100 మందికి పైగా విద్యార్థులకు ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. ఇంకా పలువురికి రక్త పరీక్షలు రిపోర్ట్‌లు రావాల్సి ఉంది. గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం, వాటర్ ప్లాంట్ పని చేయకపోవడంతో కలుషితమైన నీరు త్రాగడం వల్ల పచ్చకామెర్లు సోకినట్లు తెలుస్తోంది. పచ్చకామెర్లతో గత నెల 26న 9వ తరగతి చదువుతున్న కల్పన(14) తన ఇంటి వద్ద మృతి చెందింది. ఈ నెల 1న పదవ తరగతి విద్యార్థిని పువ్వల అంజలి(15) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, ఆదివాసీ గిరిజన సంఘాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు అలాగే పాఠశాలను పరిశీలించి గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు లోపించాయని, కలుషిత నీరు త్రాగటం వలన విద్యార్థులకు వ్యాధి సోకి మృతి చెందారని అన్నారు. ఆదివాసి సంఘాలు విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆందోళన చేపట్టారు. దీంతో జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. దీంతో విద్యార్థులందరికీ రక్త పరీక్షలు నిర్వహించి వెంటనే వాటి రిపోర్టులను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల్లో ఇప్పటికే 112 మందికి వ్యాధి సోకినట్లు ఇందులో 28 మంది పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. మిగిలిన వారికి జిల్లా ఆసుపత్రి పార్వతీపురం, కురుపాం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం రాష్ట్రస్థాయి వరకు వ్యాపించడంతో గురుకులాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.గౌతమ్ శనివారం రాత్రి పాఠశాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే రక్షిత మంచినీరు అందివ్వాలని ఆమె అధికారులకు ఆదేశించారు. ఇంతమంది విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ఇద్దరు విద్యార్థులు మృతి చెందినా గిరిజన మంత్రిగాని, ఎమ్మెల్యే గాని విద్యార్థులకు పరామర్శించలేదని, కనీసం పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను చూసి చర్యలు తీసుకోలేదని సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు, ఆదివాసి సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మృతి చెందిన విద్యార్థునిలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ఇద్దరు విద్యార్థినిల మృతి బాధాకరం: పవన్ కల్యాణ్**

కురుపాం గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిల మృతి బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కురుపాం బాలికల గురుకులంలోని విద్యార్థినిలు అనారోగ్యానికి గురైన విషయం తెలిసి బాధపడినట్లు చెప్పారు. అక్కడ నెలకొన్న పరిస్థితిపై జిల్లా అధికారులు, వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. అక్కడి పిల్లలు పచ్చకామెర్లు సంబంధిత లక్షణాలతో అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు రోజుల్లో ఇంటి దగ్గర ఒకరు, మరొకరు ఆసుపత్రిలో మృతి చెందినట్లు పవన్ కల్యాణ్ వివరించారు. మృతి చెందిన విద్యార్థినిలు కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే.. విశాఖపట్నం కేజీహెచ్‌లో 37 మంది విద్యార్థినులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అదనపు ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. త్వరలో కురుపాం వెళ్ళి గురుకులంలో పరిస్థితిని పరిశీలిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# పర్యటనకు వెళ్తుండగా కాటేసిన మృత్యువు



ప్రమాదంలో మరణించిన రామ్‌సుధీర్, లావణ్య, గాయపడిన వారి కొడుకు ఉదయ్ అద్విక్ (ఫైల్)

>> మరణించగా వారి కొడుకు ఉదయ్ ఆద్విక్ తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడి చికిత్స పొందుతున్నాడు. తల్లిదండ్రులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారన్న విషయాన్ని కూడా అర్థం చేసుకోలేని అభం శుభం తెలియని ఆ పసివాడిని చూసి రక్త సంబంధీకులు, బంధువులు భగవంతుడా ఇంత చిన్న వయసులో ఎంత పెద్ద కష్టం ఇచ్చావు తండ్రి అంటూ విలపించడం అందరినీ కంటతడి పెట్టిస్తోంది.

విశాఖపట్టణానికి చెందిన రామ్ సుధీర్, లావణ్యలకు ఆరేళ్ల క్రితం వివాహంకాగా వారికి ఐదేళ్ల కొడుకు ఉదయ్ ఆద్విక్ ఉన్నాడు. మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన రామ్ సుధీర్ పెనుకొండవద్దగల కియా కార్ల పరిశ్రమలో అసెంబుల్డ్ డిపార్టుమెంటులో గత మూడేళ్లుగా సూపర్‌వైజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగరిత్యా అనంతపురంలోని టివి టవర్ ఎదురుగాగల శివసాయినగర్‌లో ఆ కుటుంబం నివాసముంటోంది. కియా కంపెనీలో రెగ్యూలర్ ఉద్యోగి అయిన రామ్‌సుధీర్‌కు వీకెండ్స్ శని, ఆదివారాలు సెలవు కావడంతో భార్య లావణ్య, కొడుకు ఉదయ్ ఆద్విక్‌తో కలిసి ప్రముఖ చారిత్మక పర్యాటక ప్రాంతమైన కర్నాటకలోని హంపీకు కారులో బయలు దేరారు. అయితే వారు విడపనకల్లు శివార్లు పెట్రోల్ బంకువద్దకు చేరుకోగానే ఎదురుగా మృత్యువు రూపంలో వచ్చిన మరొక కారు ఢీకొట్టడంతో అప్పటిదాకా ఉన్న సంతోషం కాస్త విషాదంగా మారింది. ప్రమాదంలో ముగ్గరికీ తీవ్రగాయాలు కాగా ఉరవకొండ ఆసుపత్రికి తీసుకొచ్చిన కొద్దిసేపటికే లావణ్య మరణించగా అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి రామ్ సుధీర్ మరణించాడు. కాలు విరిగిపోయి బాలుడు ఉదయ్ ఆద్విక్ చికిత్స పొందుతున్నాడు.

**మిన్నంటిన రక్తసంబంధీకులు, బంధువుల రోధనలు:**

రోడ్డు ప్రమాదంలో మరణించిన లావణ్య మృతదేహానికి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో, రామ్ సుధీర్ మృతదేహానికి అనంతపురం ఆసుపత్రిలో ఆదివారం శవపరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి వచ్చిన లావణ్య తల్లిదండ్రులు సూర్యనారాయణ, కుమారి, సోదరుడు సుధాకర్, బంధువులు, అనంతపురం ఆసుపత్రిలో రామ్ సుధీర్ తల్లి విజయలక్ష్మి, (తండ్రి లేదు) ఇతర కుటుంబ సభ్యులు బోరున విలపించడం అందరినీ కలిచి వేసింది. ఎక్కడో విశాఖ పట్టణంలో పుట్టి పెరిగి ఉద్యోగ రిత్యా ఇక్కడికి వచ్చి మూడు పదుల వయసులోనే నిండు నూరేళ్లు నిండిపోయాయి అంటూ రోదించడం కంటతడి పెట్టిస్తోంది. ప్రత్యేక అంబులెన్స్‌లో ఇరువురి మృతదేహాలతోపాటు గాయపడిన చికిత్స పొందుతున్న పసివాడు ఉదయ్ ఆద్విక్‌ను విశాఖపట్టణం తరలించారు.

## వారం - వర్జ్యం

06-10-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.12.24
పూర్వాభాద్ర ఉ.6.16, ఉత్తరాభాద్ర రా.4.01
వర్జ్యం : రా.3.42-6.36
దు.మ.12.20-1.08,
2) మ.2.43-3.31
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక చిక్కుల నుండి తప్పుకోవడానికి గాను ఆర్థిక వనరులను అన్వేషిస్తారు.

**వృషభం:** స్త్రీల వలన చిక్కు సమస్యలు ఏర్పడతాయి. ఫలితాలు మాత్రం వెనువెంటనే రావు.

**మిథునం:**రాజకీయ పరపతి పెరుగుతుంది. కీళ్ళ బాధలు ఇబ్బంది పెడతాయి.

**కర్కాటకం:**శత్రు వర్గంలోని అనైక్యతను గుర్తించి వారితో ముఖాముఖీ పోరాడి లాభపడతారు.

**సింహం:**స్పెక్యులేషన్ నామ మాత్ర లాభాలను ఇస్తుంది. ధన లాభం.

**కన్య :** ఎవ్వరిని నమ్మకుండా మీ పనిని మీరే స్వయంగా చేసుకోవడం చెప్పదగిన సూచన.

**తుల :** ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. వస్తు కోనుగోలు.

**వృశ్చికం:**కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆభరణాల కొనుగోలు.

**ధనుస్సు:** సంఘములోని పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం తెలుసుకుంటారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. సోదరీసోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విజయవాడ- హైదరాబాద్

# జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ




ఆదివారం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ దృశ్యం

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ నెలకొంది. దసరా సెలవులు ముగియడంతో హైదరాబాద్‌కు తిరిగివెళ్లే వాహనాలతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు బారులు తీరాయి. కీసర, గట్టుభీమవరం, చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతుండటంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. విజయవాడ నగరంలోను పండుగ శెలవులకు వచ్చి వివిధ ప్రదేశాలకు తిరిగి వెళ్తున్న వాహనాల రద్దీ ఎక్కువగానే ఉంది. బస్‌స్టేషన్ నుంచి ఫ్లైఓవరు చేరుకునే దారిలోను ట్రాఫిక్ అధికంగా ఉంది. గొల్లపూడి వన్ సెంటరులోను ఇదే పరిస్థితి.

# ఎపి కేడర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్ర మీనా బదలీ

## ఎజిఎంయూటి కేడర్‌కు పంపిస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి రాఘవేంద్ర మీనాను అరుణాచల్‌ప్రదేశ్-గోవా-మిజోరాం-కేంద్రపాలిత ప్రాంతాలు(ఎజిఎంయూటీ)కేడర్‌కు బదిలీ చేస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఏజీఎంయూటీ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారిని సులేఖా జగర్వార్‌ను వివాహం చేసుకున్నారు. మీనా విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతితో బదిలీ చేసినట్లు సిబ్బంది వ్యవహారాల శాఖ ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# నకిలీ మద్యం దందా నడుపుతున్న టిడిపి

>> వ్యూహం ప్రకారం రద్దు చేసి, ఆ స్థానంలో టిడిపి నేతల సిండికేట్లకు అప్పగించారని ఆరోపించారు. "మద్యం దుకాణాలు, బెల్టు షాపులు, అక్రమ పర్మిట్ రూమ్‌లు అన్నీ టిడిపి నేతలవే. వారే నకిలీ మద్యం తయారు చేసి, వారి దుకాణాల ద్వారా అమ్మి, అక్రమ సంపాదనను పంచుకుంటున్నారు" అని జగన్ విమర్శించారు.మద్యం అమ్మకాలపై కాగ్ నివేదికలను ప్రస్తావిస్తూ జగన్ గణాంకాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం అమ్మకాల ద్వారా రూ. 6,782.21 కోట్ల ఎక్సైజ్ ఆదాయం రాగా, 2025- 26లో టిడిపి ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా అమ్మకాలు పెంచినా కేవలం రూ. 6,992.77 కోట్లు మాత్రమే వచ్చిందని తెలిపారు. ఇది కేవలం 3.10 శాతం పెరుగుదల మాత్రమేనని, సహజంగా రావాల్సిన 10 శాతం వృద్ధి కూడా లేకపోవడం వెనుక భారీ దోపిడీ దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయమంతా సిండికేట్ల రూపంలో టిడిపి నేతల జేబుల్లోకి వెళుతోందని ఆయన పేర్కొన్నారు.ములకలచెరువు ఘటనలో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న జిల్లా స్థాయి టిడిపి ఇన్‌ఛార్జిని కాపాడేందుకు, విదేశాల్లో ఉన్న వ్యక్తిపై నెపం నెట్టి కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలతోనే రాత్రికి రాత్రే కేసును మార్చేశారని, ఈ దందాకు ప్రభుత్వ పూర్తి సహకారం ఉందని ఆరోపించారు. సొంత ఆదాయం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం న్యాయమేనా అని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

06-10Pg3exHMNWJQE 3 ONG_06-10Pg3exHMNWJQE.qxd 10/6/2025 12:47 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-10-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 245 పేజీలు: 12 వెల: 6.50



రేపు నారావారిపల్లికి సిఎం చంద్రబాబు

'కల్తీ' నెయ్యి కేసులో ఇక కీలక వ్యక్తుల విచారణ!

2లో




ఆదివారం కురుపాం గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

## గురుకులంలో కామెర్ల కలకలం

### వారం రోజుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి

### 112 మందికి ఆసుపత్రిలో చికిత్స

### కలుషిత నీరే కారణం: ప్రిన్సిపల్ సెక్రటరీ

**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబర్ 5 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో గల గురుకుల పాఠశాలలో వందల సంఖ్యలో విద్యార్థులకు పచ్చకామెర్లు సోకటంతో జిల్లాలో కలకలం రేగింది. ఇప్పటికే వారం రోజులు వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, విశాఖ, పార్వతీపురం, కురుపాం ఆసుపత్రులలో వందల సంఖ్యలో చికిత్స పొందడంతో తమ పిల్లలకు ఏం అవుతుందోనన్న భయంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కురుపాం మండలం శివన్న పేటలోగల గురుకుల పాఠశాలలో సుమారు 612 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో >>2

# దివ్యక్షేత్రంగా శ్రీశైలం

### మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధికి చర్యలు

### తిరుమల తరహాలో భక్తులకు సౌకర్యాలు

### 2వేల హెక్టార్ల అటవీభూమి కేటాయించాలని కేంద్రానికి విన్నపం: సిఎం చంద్రబాబు

### సమీక్షలో సూచనలు చేసి డి.సిఎం పవన్



ఆదివారం శ్రీశైలం దేవాలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆలయాల అభివృద్ధి వలన ఆయా ప్రదేశాలు, పర్యాటకరంగంలోను అద్భుతరీతిలో వృద్ధి సాధించవచ్చునని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అటవీప్రాంతాల సంరక్షణ విషయంలో కీలకంగా వ్యవహరించాలన్నారు.శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్‌తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులకు మార్గదర్శనం చేసారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వర్చువల్‌గానే డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో సిఎం చంద్రబాబు మాట్లాడారు. సిఎంతో పాటు సమావేశంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజర య్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధిపై సిఎం చర్చించారు.

తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. దేవాలయ అభి వృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవా దాయశాఖకు కేటాయించేలా కేంద్రఅటవీ మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెల 16 తేదీన ప్రధాని మోడీ శ్రీశైల మల్లిఖా ర్జున స్వామిని దర్శించు కొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు >>2



## పశువులకు హాస్టళ్లు

### ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వినూత్న ఆలోచనలతో, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది. ఇక ఎపిలో ప్రజల కోసం మాత్రమే కాకుండా, పశువుల సంరక్షణ కోసం కూడా ఎపి ప్రభుత్వం తాజాగా కొత్త ఆలోచన చేసింది. పశువుల కోసం ప్రత్యేక హాస్టల్స్ నిర్మించేందుకు ఎపి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తోంది. రాష్ట్రంలోని 157 నియోజకవర్గాలలో పశువుల హాస్టల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చంద్రబాబు పేర్కొన్నారు. పశుసంవర్థక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు ఈ ప్రయత్నాలు చేస్తున్నారు. పశువుల కోసం సామూహిక షెడ్ల నిర్మాణం పైన దృష్టి సారించాలని పేర్కొన్న చంద్రబాబు ఈ షెడ్ల నిర్వహణ పశుపోషణ బాధ్యతలను డ్వాక్రా మహిళలతో నిర్వహించనున్నారు. పట్టణాలలో రోడ్లమీద తిరుగుతూ రోడ్ల మీద ఉండే పశువులకు ఆశ్రయం కల్పించి, వాటికి మేతను, ఇతర సదుపాయాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ హాస్టల్స్ నిర్వహణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఇటీవల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు ఈ విషయాన్ని నేరుగా వెల్లడించారు. పశువుల సంఖ్యను పెంచడం, పాల ఉత్పత్తిని వృద్ధి చేయడం, పశువులకు వచ్చే వ్యాధులను తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. పశువుల షెడ్ల ఏర్పాటుతోపాటు, పాల ఉత్పత్తి యూనిట్లు, పాల చిల్లింగ్ యూనిట్లు, దాణా బ్యాంకులు, పశువుల పేడతో బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు.

## నకిలీ మద్యం నిందితులపై కొరడా

### నిష్పాక్షిక దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశం

### ఎక్సైజ్ తనిఖీల్లో కొందరు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారన్న మంత్రులు

### ఎ-1గా గుర్తించిన జనార్దన్‌కు విజయవాడలో బార్ లైసెన్స్ ఉంది

### నలుగురిని అరెస్టు చేసే అవకాశం



ఆదివారం నకిలీ మద్యం వ్యవహారంపై సమీక్షిస్తున్న చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి అధికారులకు స్పష్టంచేశారు. ఈ వ్యవ హారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదే శించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్య దర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం సాయంత్రంతరువాత క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు తెలిపారు. ములకలచెరువులో జరిపిన ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారన్నారు. వారిని విచా రించి సేకరించిన సమాచారం అధారంగా ములకల చెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధి కారులు సిఎంకు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహిం చిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సిఎంకు తెలియ జేశారు. నకిలీ మద్యం తయారు >>2



## చిత్తూరు మీదుగా బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే

### గంటన్నరలోనే చిత్తూరు నుంచి బెంగళూరుకు ప్రయాణం

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ భారతదేశంలోని మూడు ప్రధాన రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడును అనుసంధానం చేస్తూ నిర్మాణం జరుగుతున్న బెంగళూరుచెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే దాదాపు తుది దశకు వచ్చింది.అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న. ఈ హైవే అందుబాటులోకి వస్తే చిత్తూరు జిల్లావాసులు గంటన్నరలోనే బెంగళూరు లేదా చెన్నై చేరుకునే వీలుంటుంది. వి.కోట ప్రాంతం నుంచి అయితే కేవలం గంటలోనే బెంగళూరు చేరుకోవడం సాధ్యమవుతుంది. గరిష్ఠ వేగం గంటకు 120 కి.మీగా నిర్ధారించిన ఈ రహదారి, రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదమవుతుందని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రంలో మొత్తం 65 కి.మీ. మేర ఈ హైవే చిత్తూరు జిల్లా మీదుగా వెళ్తుంది. ఈ మార్గం పూర్తయితే చిత్తూరు, కుప్పం, పుంగనూరు ప్రాంతాలకు పరిశ్రమలు, రవాణా రంగాల్లో పెద్ద అవకాశాలు లభించనున్నాయి. రహదారి నిర్మాణం పూర్తయ్యాక బెంగళూరు నుంచి చెన్నై మధ్య ప్రయాణ సమయం ప్రస్తుతం 6 గంటల నుంచి 1.5 గంటలకు తగ్గనుంది. ఇది దక్షిణ భారత వాణిజ్యానికి కీలకంగా మారనుందనే అంచనాలు ఉన్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే పూర్తయితే, బెంగళూరుచెన్నై మధ్య ప్రయాణ సమయం 75 తగ్గుతుంది. చిత్తూరు జిల్లాలో పరిశ్రమల స్థాపన వేగవంతమవుతుంది. రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. బెంగళూరు, చెన్నైకి వాణిజ్యం సులభం అవుతుంది. పర్యా టకం, పెట్టుబడులు పెరగడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఉత్సాహం లభిస్తుంది. ప్రత్యేకించి చిత్తూరు జిల్లా కేంద్రంగా దక్షిణ భారత పరిశ్రమ లకు కొత్తకారిడార్‌గా ఎదగనుందనే అంచ నాలు ఉన్నాయి.ప్రాజెక్టు అధికారులు >>2



ఆదివారం పైడితల్లి అమ్మవారి ర్యాలీలో పాల్గొన్న మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్

## ఘనంగా విజయనగర ఉత్సవ శోభాయాత్ర

### కనువిందు చేసిన జానపద కళలు

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, అక్టోబరు 5 ప్రభాతవార్త:** జానపద కళలతో కనువిందు చేస్తూ, కళా రూపాలతో మైమరిపింపజేస్తూ, విచిత్ర వేషధారణలతో ఆకట్టుకుంటూ విజయనగర ఉత్సవ శోభా యాత్ర శోభాయమానంగా జరిగింది. విజయనగర ఉత్సవాల ప్రారంభానికి సంకేతంగా పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం ఉదయం మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కోట వద్ద ప్రముఖులు ఆశీనులై కళా రూపాలను తిలకించారు. ఈ ర్యాలీలో స్వాగత శకటం, రోలర్ >>2



## నకిలీ మద్యం దందా నడుపుతున్న టిడిపి

### -మాజీ సిఎం జగన్ ఆరోపణ

**విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అధికార టిడిపి నేతృత్వంలో వ్యవస్థీకృ తంగా నకిలీమద్యం దందా జరుగుతోందని వైఎ స్సార్సీ అధ్యక్షుడు, మాజీ సిఎం జగన్ తీవ్ర ఆరో పణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యం సిండికేట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని, ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు.

అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టిడిపి నేతలు నిర్వహిస్తున్న కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీ పట్టుబడటమే రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలకు నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలను ఒక >>2

## రాజధానిలో 6 లేన్ల కారిడార్

### అమరావతి నుంచి జాతీయ రహదారికి కనెక్టివిటీ

**విజయవాడ,అక్టోబరు5.ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో నిర్మించిన సీడ్ యాక్సెస్ రోడ్డు (ఇ3)ని జాతీయ రహదారి వరకూ విస్తరించేం దుకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎడిసిఎల్) కొత్త ప్రణాళికను రూపొందిస్తోంది. దొండపాడు నుంచి వెంకటపాలెం వరకూ నిర్మించిన ఈ రహదారిని అక్కడ నుండి మణిపాల్ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిలో కలపనున్నారు. 45వ ప్యాకేజీలో భాగంగా రెండోదశలో సీతానగరం నుండి మణిపాల్ ఆస్పత్రి వరకూ సుమారు రూ.613.30 కోట్లతో దీనిలో 6 లైన్ల ఎలివేటెడ్ కారిడార్లు, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. 2024 చివర్లో ప్రభుత్వం ఈ అంచనాలు రూపొందించింది. అయితే ప్రాజెక్టులో స్వల్ప మార్పులతో గతంలో ఉన్న అంచనాలు సవరించేందుకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి 1089 విడుదల చేసింది. ఎపిసిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ఛైర్మన్‌గానూ, ఎడిసిఎల్ చీఫ్ ఇంజినీరు మెంబర్ కన్వీనర్‌గానూ వ్యవహరించే ఈ కమిటీలో ఆర్‌అండ్‌బి, పబ్లిక్‌హెల్త్, ఎపిసిఆర్‌డిఎ ఇఎన్‌సిలు, గుంటూరు ఆర్‌డిఒ సభ్యులుగా ఉంటారు. రెండోదశలో నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ పనులకు గతంలో నిర్ణయించిన ధరలు సరిపోవని వాటిని సవరించాలని నిర్ణయించి వెంటనే కమిటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ రోడ్డును సీతానగరం నుండి ఎన్‌టిఆర్ కట్ట వరకూ ఆధునిక పద్ధతుల్లో వైర్ బ్రిడ్జి, ఎలివేటెడ్ కారిడార్ రూపంలోనూ, మణిపాల్ ఆస్పత్రి వద్ద జాతీయ రహదారికి అండర్‌పాస్ నిర్మించి జాతీయ రహదారిలో ఇంటర్‌ఛేంజ్ పద్ధతిలో నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. ఈ ప్లానులో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## పర్యటనకు వెళ్తుండగా కాటేసిన మృత్యువు

### కారు ప్రమాదంలో మరణించిన దంపతులు

### కాలు విరిగి అనాధగా మిగిలిన ఐదేళ్ల బిడ్డ

### విడపనకల్లు వద్ద దుర్ఘటన

**ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదం అందమైన కుటుంబాన్ని చిదిమేసింది. వీకెండ్ కావడంతో భార్యాభర్తలు తమ ఐదేళ్ల కొడుకుతో కలిసి చారిత్రాత్మక పర్యాటక ప్రాంతమైన కర్నాటకలోని హంపీకు వెళుతుండగా విడపనకల్లువద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు రూపంలో మృత్యువు వారిని కబలించింది. ప్రమాదంలో భార్యాభర్తలు రామ్ సుధీర్, లావణ్య >>2

వార్త

ఎవరైనా కోపం తెచ్చుకోగలరు. కాని సరైన వ్యక్తిపై సరైన స్థాయిలో, సరైన సమయంలో, సరైన విధానంలో కోపగించుకోవడం మాత్రం అందరికీ సాధ్యం కాదు.

-అరిస్టాటిల్

# మన ఆర్థిక వ్యవస్థపై అమెరికా షట్‌డౌన్ ప్రభావం?

**కొత్త హెచ్1బి వీసా పిటిషన్‌ను దాఖలు చేయడానికి లేదా ఉద్యోగాన్ని మార్చడానికి, ముందుగా లేబర్ కండిషన్ అప్లికేషన్ను డిఒఎల్ ధృవీకరించాలి. ఓఎఫ్ఎల్‌సీ పనిచేయక పోవడంతో కొత్త ఎల్సీలు దాఖలు చేయడానికి వీలులేకుండా పోయింది. దీని అర్థం హెచ్1బి వ్యవస్థ నుండి అత్యధికంగా లబ్ధిపొందుతున్న నైపుణ్యం గల భారతీయ నిపుణులు వేలాది మంది అనిశ్చితిలో చిక్కుకున్నారు. వారి ఉద్యోగ మార్పిడులు, కొత్త నియామకాలు నిరవధికంగా ఆగిపోయాయి. అదేవిధంగా, శాశ్వత నివాసానికి అవసరం అయిన గ్రీన్ కార్డ్ దరఖాస్తుల ప్రక్రియ కూడా స్తంభించింది. ఈ ప్రక్రియకు కూడా డీఓఎల్ నుండి ధృవీకరణలు లేదా ప్రస్తు త వేతనాల నిర్ధారణలు అవసరం. ఇది ప్రవాస భారతీయులకు ఇప్పటికే కఠినంగా ఉన్న నిరీక్షణ సమయాన్ని మరింత పెంచుతోంది. షట్‌డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే అమెరి కన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుంటాయి. దీనివల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి పెరిగి, భారత స్టాక్‌మార్కెట్లు నష్టపోవడం, రూపాయి విలువ తగ్గడం వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావచ్చు.**

డి జయరాం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికాలో ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతుంది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్‌డౌన్. ఇది కేవలం తాత్కాలిక పాలనాపరమైన ఇబ్బంది కాదు. రాజకీయ నాయకులు దేశ బడ్జెట్ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతే, దేశ కార్యకలాపాలే ఆగిపోయే ప్రమాదకరమైన సంక్షోభం ఇది. అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే అక్కడి పార్లమెంటు అయిన కాంగ్రెస్‌ఖర్చు పెట్టడానికి చట్టపరమైన అనుమతి ఇవ్వాలి. ఈ విధానం యాంటీడిఫిషియెన్సీ చట్టం (ఎడిఎ) అనే పాత చట్టంలో ఉంది. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు అందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఒక బడ్జెట్‌ను లేదా తాత్కాలిక ఖర్చు బిల్లును ఆమోదించాలి. ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి కాంగ్రెస్ ఈ నిధుల బిల్లులను ఆమోదించడంలో విఫలమైతే, ప్రభుత్వంలో అత్యవసరం కాని విభాగాల సేవలు తాత్కాలికంగా మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్‌డౌన్ అంటారు. గత దశాబ్దాలలో ఈ పరిస్థితి తరచుగా సంభవించడం పెరిగింది. ఇది ఒక సాధారణ ప్రక్రియ లోపం కాస్తా, అపారమైననష్టం కలిగించే శక్తివంతమైన రాజకీయ అస్త్రంగా మారింది. కొన్ని నిధులను ఆమోదించి, మరికొన్నింటిని ఆమోదించకపోతే అది పాక్షిక షట్‌డౌన్ అవుతుంది. ఇది అధ్యక్షుడు ఇష్టపూర్వకంగా తీసుకునే నిర్ణయం కాదు. బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ విఫలమైనప్పుడు చట్టంప్రకారం స్వయం చాలకంగా జరిగే ప్రక్రియ ఇది. అందుకే, ఈ వైఫల్యానికి కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి. నిజానికి, ఈ చట్టాన్ని డబ్బు వృథా కాకుండా ఉండాలనే ఉద్దేశంతో తెచ్చారు. కానీ ఇప్పుడు, రాజకీయ పార్టీలు తమ విధానపరమైన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి బడ్జెట్ ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా దీనిని ఒక రాజకీయఒత్తిడి సాధనంగా ఉపయోగిస్తున్నాయి. అంటే, డబ్బును నియంత్రించే చట్టం, ప్రభుత్వ కార్యకలాపాలను ఆపేసే సాధనంగా మారిందన్నమాట. షట్‌డౌన్‌కు అసలు అధికారం అమెరికా రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణంలో ఉంది. యుఎస్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 1, సెక్షన్ 9, క్లాజ్ 7 ప్రకారం, 'చట్టం ద్వారా చేసిన కేటాయింపుల పర్యవసానంగా తప్ప, ఖజానా నుండి డబ్బు తీయరాదు.' ప్రభుత్వ ఖజానాపై అంతిమ అధికారం పూర్తిగా కాంగ్రెస్‌కే చెందుతుంది. దీని అర్థం, ప్రభుత్వ కార్యకలాపాలు సాగడానికి కాంగ్రెస్ డబ్బును ఆమోదించాలి. ఒకవేళ ఆమోదించకపోతే, చట్టబద్ధంగా కార్యకలాపాలు ఆగిపోతాయి. కాంగ్రెస్ నిధులను ఆమోదించడంలో విఫలమైతే, చట్టాన్ని గౌరవించి, ఖర్చును ఆపడం తప్పనిసరి. అందుకే, షట్‌డౌన్ అనేది బడ్జెట్ ఆమోదం విఫలమైనప్పుడు ఆటోమేటిక్‌గా సంభవించే ఒక పరిణామం. ఈ షట్‌డౌన్‌కు ప్రధాన కారణం పార్టీల మధ్య ఉన్న తీవ్రమైన విభేదాలు. ఈ సంక్షోభం కేవలం ఆర్థిక సమస్య కాదు, ఇది తీవ్రమైన రాజకీయ విభేదాల ఫలితం.

ఉదాహరణకు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు, డెమొక్రాట్‌పార్టీ మరోవైపు మొండి పట్టుదలకుపోవడం ఈ సంక్షోభానికి దారితీస్తుంది. సాధారణంగా, ఆరోగ్య సంరక్షణ నిధులు అంటే మెడికేయిడ్ కోతలు, వలస విధానాలు వంటి కీలక అంశాలపై రాజకీయ డిమాండ్లను నిధుల బిల్లుకు జతచేయాలని డెమొక్రాట్లు ప్రయత్నించడంవల్ల ప్రతిష్టంభన ఏర్పడుతుంది. డెమొక్రాట్లు ఆరోగ్య సంరక్షణ పథకాలకు నిధులు కొనసాగించాలని పట్టుబడుతుంటే, అధ్యక్షుడుట్రంప్ దీన్ని తన రాజకీయ ఆయుధంగా వాడుకుంటారు. డెమొ




క్రాట్ల పాలనలోని రాష్ట్రాలకు కేటాయించిన అభివృద్ధి నిధులను నిలిపివేయడం, అలాగే ప్రభుత్వ ఉద్యోగులలో తనకు వ్యతిరేకంగా ఉన్నవారిని తొలగిస్తానని బహిరంగంగా బెదరించడం వంటి చర్యలు అమెరికా రాజకీయాల స్థాయిని దిగజార్చాయి. 1980 తరువాత పాత ఎడిఎ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం మొదలుపెట్టాక షట్‌డౌన్‌లు తప్పనిసరి అయ్యాయి. ఈ విధంగా, బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ వైఫల్యం చెందితే, ఆ పరిణామాలకు కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి. 1976వ సంవత్సరం నుండి అమెరికా 20 సార్లకు పైగా నిధుల కొరతను ఎదుర్కొంది. ఈ సమస్య ఇప్పుడు మరింత తరచుగా, ఎక్కువ రోజులు కొనసాగుతోంది. ఇది రాజకీయ నాయకులు పార్టీ ప్రయోజనాలను దేశ పాలన కంటే ముఖ్యమని భావిస్తున్నారనడానికి నిదర్శనం. చారిత్రక ఉదాహరణలను పరిశీలిస్తే, 1996లో బిల్ క్లింటన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 21 రోజులు ఈ షట్‌డౌన్ కొనసాగింది. 2013లో బరాక్ ఒబామా ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఆరోగ్య సంరక్షణ చట్టాన్ని రద్దుచేయాలనే డిమాండ్‌పై 16 రోజుల పాటు షట్‌డౌన్ జరిగింది. ఇక, 2018-19లో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సరిహద్దు గోడ నిర్మాణానికి నిధులు ఇవ్వాలనే డిమాండ్‌తో రికార్డు స్థాయిలో 35 రోజులు షట్‌డౌన్ జరిగింది. షట్‌డౌన్ జరిగినా, ప్రాణాలు, ఆస్తులను కాపాడే జాతీయ భద్రత, పోలీసు సేవలు వంటివి కొనసాగుతాయి. సామాజిక భద్రత వంటి తప్పనిసరి కార్యక్రమాల నిధులు కూడా ఆగవు. అయితే, ఈ విభాగంలో పనిచేసే ఉద్యోగులు జీతం లేకుండా పనిచేయాలి. ఫెడరల్ పార్కులు, శాస్త్రీయ పరిశోధన, కొన్ని ప్రభుత్వ అనుమతులు ఇచ్చే కార్యాలయాలు మూసివేయబడతాయి. దాదాపు 7.5 లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులు జీతాలు లేకుండా బలవంతంగా సెలవులో ఉండాల్సివస్తుంది. రోజుకు సుమారు 400 మిలియన్ల డాలర్ల జీతం నష్టం జరుగుతుంది. జీతం తిరిగి వచ్చినప్పటికీ, ఈ మధ్యలో వచ్చే ఆర్థిక కష్టాలు, ఇంటి అద్దెలు కట్టలేని పరిస్థితి ఇబ్బంది పెడుతుంది. కాంట్రాక్టు ఉద్యోగులకు పోయిన జీతం తిరిగిరాదు. అమెరికా ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబట్టి, ఇక్కడి ఆర్థిక అనిశ్చితి వల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు, విదేశీ మారక మార్కెట్లు, వస్తువుల మార్కెట్లలో అస్థిరత పెరుగుతుంది. అమెరికా ప్రభుత్వం తన బడ్జెట్‌ను నిర్వహించలేకపోవడం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఇది ప్రపంచ పెట్టుబడుల ప్రవాహాన్ని తగ్గిస్తుంది. అంతేకాక, ద్రవ్యోల్బణంవంటి కీలక ఆర్థికసమాచారాన్ని సేకరించే సంస్థలు ఆగిపోతాయి. ఈ సమాచారం లేకపోవడం వల్ల, ప్రపంచ బ్యాంకులతోసహా అంతర్జాతీయ సంస్థలు, ఫెడరల్ రిజర్వ్ వంటివి సరైన నిర్ణయాలు తీసుకోలేవు. షట్‌డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే, అమెరికా వృద్ధి మందగించడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. తరచుగా షట్‌డౌన్‌లు రావడం వల్ల, అమెరికా ఒక స్థిరమైన, నమ్మదగిన దేశం అనే పేరును కోల్పోతుంది. అంతర్జాతీయ సహాయకార్యక్రమాలు, వీసాప్రక్రియలు వంటివి ఆగిపోవడంవల్ల విదేశీ సంబంధాలు దెబ్బతింటాయి. అత్యంత తక్షణ, బాధాకరమైన ప్రభావం హెచ్1బి వీసా, గ్రీన్ కార్డ్ ప్రక్రియల్లో ఏర్పడిన అంతరాయం. నిధుల కొరత కారణంగా యుఎస్ కార్మిక శాఖలోని ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ కార్యాలయం అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తుంది. కొత్త హెచ్1బి వీసా పిటిషన్‌ను దాఖలు చేయడానికి లేదా ఉద్యోగాన్ని మార్చడానికి, ముందుగా లేబర్ కండిషన్ అప్లికేషన్ను డీఓఎల్ ధృవీకరించాలి. ఓఎఫ్ఎల్‌సీ పనిచేయక పోవడంతో కొత్త ఎల్సీలు దాఖలు చేయడానికి వీలులేకుండా పోయింది. దీని అర్థం హెచ్1బి వ్యవస్థ నుండి అత్యధికంగా లబ్ధి పొందుతున్న నైపుణ్యం గల భారతీయ నిపుణులు వేలాది మంది అనిశ్చితిలో చిక్కుకున్నారు. వారి ఉద్యోగ మార్పిడులు, కొత్త నియామకాలు నిరవధికంగా ఆగిపోయాయి. అదేవిధంగా, శాశ్వత నివాసానికి అవసరం అయిన గ్రీన్ కార్డ్ దరఖాస్తుల ప్రక్రియ కూడా స్తంభించింది. ఈ ప్రక్రియకు కూడా డీఓఎల్ నుండి ధృవీకరణలు లేదా ప్రస్తుత వేతనాల నిర్ధారణలు అవసరం. ఇది ప్రవాస భారతీయులకు ఇప్పటికే కఠినంగా ఉన్న నిరీక్షణ సమయాన్ని మరింత పెంచుతోంది. షట్‌డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే అమెరికన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుంటాయి. దీనివల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి పెరిగి, భారత స్టాక్ మార్కెట్లు నష్టపోవడం, రూపాయి విలువ తగ్గడం వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావచ్చు. ●

# అర్హులకు అందలాలు అందేనా?

ప్రజాస్వామ్య పాలనలో మానవీయ కోణం ఎంతో అవసరం. ఆ నేపథ్యంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు ఉచిత పథకాలు అమలవుతుంటాయి. అవన్నీ నిజమైన అర్హులకు అందితే ఎవరికీ ఏఅభ్యంతరం కలుగదు. ప్రధానంగా బిపిఎల్ వర్గాలకు అందితే స్వాగతించదగినదే. కానీ ప్రస్తుత పాలనల్లో భిన్న విధానాలు అనుసరించడం ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే కొన్ని ఉచిత పథకాలను ప్రకటించడం అసలు సిసలు పథకాలను సక్రమ అమలును పట్టించుకోకపోవడం వల్లనే ప్రభుత్వాలు విమర్శకు గురవుతున్నాయి. నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్న ఎన్నికల ముందు తతంగాలలో మందిని తమకు అనుకూలంగా మార్చుకోవడం ప్రస్తుత రాజకీయ మంత్రాంగం మారింది. ఆనక అమలులోనూ చిత్తశుద్ధి కొరవడుతుందన్నది. ప్రజలను పరాన్నజీవులుగా తయారు చేయొద్దని ఉచితల పంపిణీపై ఈ దేశ అత్యున్నత ధర్మాసనం ఏనాడో అభిప్రాయపడింది. మరికొన్ని సందర్భాలలో ఉచితాలు అనుభవించడానికి అలవాటుపడి జనం తమ సొంత జీవనోపాధులపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారనే అనుభవాలను కూడా చూసాము. అయినా ఉచితాల విషయంలో ఏ రాజకీయ పార్టీ నిష్ఠగా ఉండలేకపోతోంది. ఇప్పుడు 2 నెలల్లో బీహారు ఎన్నికలు రాబోతున్నాయి. బీహార్ ఎన్నికల ప్రభ ఏ మాత్రం తగ్గిపోకుండా వివిధ రాజకీయ పార్టీలు టక్కు టమార గోకర్ణ విద్యలు ప్రవేశించడానికి ఏనాడో అంకురార్పణ చేశాయి. దేశంలో పేదలు అణగారిన వర్గాల కోసం ప్రభుత్వ పథకాలకు కొరత లేదు, కానీ వాటి కింద ఆశించిన ప్రయోజనాలు ఉద్దేశించిన లబ్ధిదారులకు అరుదుగా చేరుతాయనే అపప్రథ ఉండనే ఉంది. వాటి అమలును పటిష్ట పరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అది మాని ఎన్నికల సమయంలో కొత్తగా రాజకీయ సంకల్పం చెప్పుకోవడం జరుగుతోంది. ఎన్నికలకు ముందు, పోలింగ్ రోజున ఓటర్లకు డబ్బు పంపిణీ ఎలా జరుగుతుందో తెలియనిది కాదు. వచ్చే ఏడాది తమిళనాడుకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎన్నికలు అనగానే బీహారు మాత్రమే గుర్తొచ్చే విన్యాసాలను ఇప్పటికే ఎన్నో చూసాం. ఎన్నికల కమిషన్ నిర్ణయాలు వివిధ రాజకీయ పార్టీలతో వ్యవహరిస్తున్న తీరును విపక్షాలు తప్పు పట్టే స్థాయికి చేరింది. అక్కడ ఓటర్ల సవరణ కార్యక్రమంలో అనుమానాస్పద అంశాలన్నీ విమర్శలకు గురవుతున్నాయి. వీటికి తోడు ఎన్నికల కమిషన్ అక్కడి విధానాలను ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించడంతో బీహారుప్రయోగాన్ని రాజకీయ పార్టీలెవరూ మరచిపోలేకపోతున్నారు. బీహారులోమళ్లీ అధికారం హస్తగతం చేసుకోవాలని ఆశిస్తున్న ప్రధాన పార్టీకి ఎన్నికల కమిషన్ ద్వారా ఏదో అనుచిత లబ్ధికలుగబోతోందన్న సందేహం ప్రజా బహుళ్యంలోకి బాగా వెళ్లిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ప్రస్తుత పాలనను బేరీజు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. అంతేగాక తాజాగా ప్రస్తుతప్రభుత్వాధినేత నితీష్‌కుమార్ తన నేతృత్వంలోని కూటమిప్రభుత్వం తరపున ప్రజా సంక్షేమ పథకాలు ప్రకటించారు. ప్రస్తుతం బీహార్లో ప్రభుత్వ ఉచితాల వర్షంకురుస్తోంది. గత పదేళ్లుగా అక్కడ అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి అకస్మాత్తుగా ప్రజలపై ప్రేమపుట్టుకొచ్చింది. బీహార్లో అనతి కాలం పనిచేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది నితీష్ కుమార్. గత 20సంవత్సరాలుగా 278రోజుల స్వల్పకాలిక పాలనతో రాష్ట్రంలో అధికారంలోఉన్నారు. అకస్మాత్తుగా దూరదృష్టిగల నాయకుడిగా మారారు. దాదాపు అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికసహాయ పథకాలను ప్రకటించారు. ఏ వర్గాన్ని వదిలిపెట్టలేదు. చూస్తుంటే మొన్నటి మహారాష్ట్ర ఎన్నికలలో లడ్కి బెహన్ యోజన పథకం ఇచ్చిన ఫలితాలనే ఇస్తాయనే నమ్మకం కలిగినా ఆశ్చర్యపడనక్కర్లేదు. వాటిలో గత నెల ఆగస్టు 1నుంచి నెలకు 125 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, ఎస్సీ, ఎస్టీ వర్గాలలో పనిచేసే 10,000మందికి పైగా 'వికాస్ మిత్ర'లకు ఒక్కొక్కరికి రూ 25 వేలు, టాబ్లెట్ల కొనుగోలు కోసం ప్రజలకు రూ10వేలు, 30వేల మందికి పైగా విద్యావేత్తలకు రూ.10 వేలు, వెనుకబడిన తరగతులు, మైనారి టీలలో పనిచేస్తున్నారు. సీనియర్ సిటిజన్లకు పెన్షన్‌పెంచారు. రెండేళ్లపాటు నెలకు వెయ్యి రూపాయల మేరకు నిరుద్యోగభృతిని అందించబోతున్నారు. ముఖ్యమంత్రి మహిళా రోజ్గార్ యోజన కింద 75లక్షలమంది మహిళా వ్యవస్థాపకులకు ఒక్కొక్కరికి రూ.10వేలు అందిస్తుంది. దీని మొదటి విడత తరువాత 2లక్షలకు పెంచుతారు. వృద్ధులకు, వికలాంగులకు భరోసా ప్యాకేజీలు పెంచారు. కొన్ని వర్గాలకు భత్యాలు పెంచారు. టీచర్ల నియామకం జరుగుతోందని ముఖ్యమంత్రి ప్రకటించారు. అంగన్‌వాడి సేవికల జీతం 7 వేల నుంచి 9వేలకు పెంపు, కూడా ఇందులో భాగమే. దానికి ప్రతిగా ప్రతిపక్ష ఆర్‌జెడి పార్టీ నెలకు 200 విద్యుత్ యూనిట్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు, మహిళలకు ఆర్థిక సహాయం నేరుగా 2500 ఇస్తామన్నారు. ఇలా ఎన్నికల సమయంలో ఒకరికి పోటీగా మరొకరు ఉచితాలు ప్రకటించడం పరోక్షం గా ప్రలోభ పెట్టడమే. దేశంలో స్వేచ్ఛగా న్యాయంగా ఎన్నికలను నిర్ధారించడానికి స్వర్గం భూమిని కదిలించే ఎన్నికల సంఘం వేరేవిధంగా చూడటానికి ప్రతి కారణం ఉంది. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాతే మోడల్ ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చే ముందు ఇలా పరోక్ష ఓట్ల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న ఈఉచిత ప్రచారాన్ని అంతం చేయక పోతే, నిష్పాక్షికమైన ఎన్నికల ప్రచారంపై ఉన్న అంచనాలు అగాధం లోకి పడిపోతాయి. ఇలాంటి వాటిని నిరోధించేందుకు అనుచితంగా ప్రకటించేందుకు ఎన్నికల సంఘం కూడా యోచించాలి.

ఒకే రకం కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.



గురునానక్

ప్రపంచంలో అన్నింటికన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థం చేసుకోవడమే.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

# లైంగిక ఉన్మాదానికి కొరడా చట్టాలవసరం

మహమ్మద్ ఆరిఫ్

సొంత పెదనాన్న లైంగిక వేధింపులు భరించలేక ఇటీవల ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఘటన పరిచయస్తులు, దగ్గరి బంధువుల నుంచి కూడా మహిళలకు రక్షణ లేదనే విషయాన్ని మరోసారి రుజువు చేసింది. బయటి వారి కంటే పరిచయస్తులు, బంధువుల నుంచే బాలికలకు ఎక్కువగా ముప్పు పొంచి ఉన్నట్టు ఈ ఘటన నిరూపిస్తున్నది. పాఠశాలలు, కాలేజీలు, ఆఫీసుల్లోనే కాదు సొంత ఇండ్లలో సైతం బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురవుతుండడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నది. లైంగిక వేధింపులపై నమోదవుతున్న కేసుల్లో 80 శాతానికి పైగా కేసులు ఇలాంటివే ఉండడం సమాజంలో పేరుకుపోయిన మానసిక రుగ్మతను తెలియజేస్తున్నది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) నివేదికల ప్రకారం భారతదేశంలో లైంగిక వేధింపుల కేసుల్లో చాలా వరకు నిందితులు బాధితులకు తెలిసినవారే అయి ఉంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రతిఏడాది లైంగిక వేధింపులకు సంబంధించి సుమారు 30వేల కేసులు నమోదవుతుంటే ఇందులో 80శాతానికి పైగా కేసుల్లో పరిచయస్తులు, బంధువులే నిందితులుగా ఉండడం గమనార్హం. బాలికలపై జరిగే లైంగిక వేధింపుల్లోనైతే 90 శాతానికి కంటే ఎక్కువ మంది నిందితులు వారికి తెలిసిన, నమ్మకమున్న వ్యక్తులే. అందులోనూ 30-40 శాతం మంది కుటుంబ సభ్యులే (తండ్రులు, సోదరులు, మామలు, పెదనాన్నలు, కజిన్స్) ఉంటున్నారు. ఈ గణాంకాలు బాలికలకు ఆప్తుల నుంచి పొంచి ఉన్న ప్రమాద తీవ్రతను తెలియజేస్తున్నాయి. లైంగిక వేధింపుల నుంచి పిల్లలను రక్షించడానికి తల్లిదండ్రులుఅనేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరమున్నది. ముందుగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌గురించి వారికి నేర్పించాలి. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే భయం లేకుండా తల్లిదండ్రుల వద్ద చెప్పుకునే స్వేచ్ఛావాతావరణం కల్పించాలి. అపరిచితులతోమాట్లాడడం, వారి నుంచి బహుమతులు తీసుకునే విషయాలపై వారికి స్పష్టమైన అవగాహన కల్పించాలి. సోషల్ మీడియా, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ వేధింపుల గురించి తెలియజేయాలి. లైంగిక వేధింపుల నివారణకు ప్రభుత్వాలు నిర్భయ వంటి అనేక కఠిన చట్టాలు అమలు చేస్తున్నాయి. బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా.. పోక్సో వంటి చట్టాలున్నాయి. అయితే గత కొన్ని సంవత్సరాల డేటా చూస్తే మాత్రం కేసుల నమోదులో ఎలాంటి తగ్గుదల కనిపించడం లేదు. 2020లో 28,046 లైంగిక వేధింపుల కేసులు నమోదైతే, 2021లో ఇది 31,677 కేసులకు పెరిగింది. 2022లో 31,982 కేసులు నమోదయ్యాయి. 2023తో పోల్చుకుంటే 2024లో కేసుల్లో 4.8 శాతం పెరుగుదల కనిపించింది. 2025 జనవరి డేటా ఇంకా విడుదల కాకపోయినా ఇప్పటికే 25 వేలకు పైగా కేసులు నమోదైనట్టు ఒక అంచనా. తెలంగాణలోనూ 2023లో 817 లైంగిక వేధింపుల కేసులు నమోదు కాగా, 2024, 2025 ల్లోనూ ఈ కేసుల్లో పెరుగుదల కనిపించింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఇదేస్థాయిలో లైంగిక వేధింపుల ఘటనలు వెలుగుచూడడం లేదనే చర్చ జరుగుతున్నది. వేధింపులకు గురైన బాధితురాలినే తప్పుపట్టే ధోరణిలో సమాజం వ్యవహరిస్తుండడంతో పరువుపోతుందనే భయంతో చాలా మంది ఫిర్యాదు చేయడానికే వెనుకాడుతున్నారు. ముఖ్యంగా దగ్గరి బంధువులే వేధింపులకు పాల్పడినప్పుడు కుటుంబ పరువుపోతుందని, బంధుత్వాలు చెడిపోతాయనే భయంతో చాలా మంది ఫిర్యాదు చేయకుండా మౌనం వహిస్తున్నారు. కేసుల విచారణలో జాప్యం, నేర నిరూపణ తక్కువ స్థాయిలో ఉండడంతో చట్టాలపట్ల నేరస్తుల్లోనూ భయం కనిపించడంలేదు. 2024లో లైంగిక దాడుల్లో కేసుల్లో కన్విక్షన్ రేటు 28శాతం మాత్రమే. ఎక్కువ కేసులు పెండింగులో ఉన్నాయి. మరోవైపు పోర్న్ వీడియోలు ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా అందుబాటులో ఉండడం కూడా లైంగిక వేధింపుల ఘటనలు పెరగడానికి పరోక్షంగా దోహదపడుతున్నాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. లైంగిక వేధింపులను కేవలం చట్టపరమైన సమస్యగా మాత్రమేచూడొద్దు. ఇది సమాజంలో పాతుకుపోయిన ఒక మానసిక రుగ్మత. ఈ కేసులను నివారించాలంటే ఒకవైపు కఠినచట్టాలను అమలు చేస్తూనే బాధితులకు సకాలంలో న్యాయంజరిగేలా చూడాలి. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న నేరాలను అరికట్టాలి

జాతీయ నేరగణాంకాల నివేదికను 2023 సంవత్సరానికి గానూ భారత ప్రభుత్వం విడుదల చేసింది. ఆ అధికారిక గణాంకాలు వివిధ నేరాల పెరుగుదలను సూచిస్తోంది. అందులోముఖ్యంగా గిరిజనులపైజరిగిన నేరాల్లో, అంతకు ముందు ఏడాది కన్నా, 28 శాతం పెరుగుదల కనబడడం తీవ్రఆందోళనకరం. మణిపూర్ మొదటి స్థానంలో నిలవగా, మధ్యప్రదేశ్ రెండో స్థానం పొందిన ఈ తరహా నేరాలు మిగతా రాష్ట్రాల్లో కూడా గణనీయంగానే నమోదైనాయి. పిల్లలపట్ల జరిగినవాటిలో తొమ్మిది శాతం పెరుగుదల, మహిళలపట్ల కూడా పెరుగుదలనే చూపిస్తున్నాయి. సైబర్ నేరాలైతే మరింత దూకుడుగా ఉన్నాయి. సాధారణంగా జరిగిన నేరాలన్నీ నమోదు కావు. పోలీసు స్టేషన్ దృష్టికి రానివి, నమోదు కానివి అధికంగానే ఉంటాయి. అధికారిక లెక్కలు పరిస్థితిని పైపైన చూపిస్తాయి. అసలు సమస్య ఇంకా తీవ్రంగానే ఉంటుంది.

\- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## కాలమే సమాధానం చెప్పాలి

బీహార్ ఎన్నికల ముందట వలసలు సర్ ఒక ప్రధాన అంశంగా నిలుస్తున్నాయి. గంగానది ఒడ్డున ఉన్న సారవంతం అయిన నేలలు కలిగి, బుద్ధుని చారిత్రక ఆనవాళ్లు కలిగిన రాష్ట్రం, ప్రణాళికలు సరిగాలేకపోవడం, ప్రభుత్వ పాలసీలు రూపకల్పన సరిగాలేకపోవడం మూలంగా వలసలు ఇబ్బడి ముబ్బడిగా సాగుతున్నాయి. అధికారమే పరమావధిగా నితీష్ కుప్పిగంతులు వేయడం లాలూ దాణా కేస్‌లోఉండడం అచ్చేదిన్ పేరిట బిజెపి అవకాశవాద రాజకీయాలు చేయడం మూలంగా బీహార్ ప్రజలు వలసల బాట ఎంచుకున్నారు. దాదాపు 77 లక్షల మంది ప్రజలు వలసలబాట పట్టారు.

\- భారత అవినాష్, జనగామ

## వికలాంగులకు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు కబ్జాలుచేస్తున్నారు. అందులో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌లో రెవిన్యూ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినాకూడా పట్టించుకోవడం లేదు. వికలాంగులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. 2016వికలాంగుల చట్టం ప్రకారం వికలాంగుల ఇళ్లస్థలాలు అక్రమించినవారిపై కఠినచర్యలు తీసుకోవాలి.

\-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

సెప్టెంబర్ 26న ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం జరుపుకున్నసందర్భంగా ఒక నిజం మనకుస్పష్టమవుతోంది. పర్యావరణం అంటే మనందరి ప్రాణాధారం. అది కేవలం ప్రకృతితో సంబంధం ఉన్న విషయంకాదు, మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మనసమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్నాయి. అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. మార్గరెట్ మీడ్ చెప్పినట్లుగా పర్యావరణం నాశనం అయితే, సమాజం నిలబడదు అనే మాటలు నేటి పరిస్థితులకు పూర్తిగా సరిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ వంతుబాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వాలు విధానాలు తీసుకువస్తాయి, కానీ నిజమైన మార్పు ప్రజల సహకారంతోనే సాధ్యం.

\- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పెరుగుతున్న పబ్లిక్ న్యూసెన్స్‌లు

మన పురాణకాలంలో చెడుపై మంచి సాధించిన విజయంగా ప్రజలంతా భావించి దీపాలను వెలిగించి ఆనందంగా దీపావళి పండుగ చేసుకోవటం, అప్పటి నుండి ప్రతిసంవత్సరం పిల్లలు పెద్దలు దీపావళి రోజు టపాసులు కాలుస్తూ పండుగ జరుపుకోవటం ఆనవాయితీగా మారిందని పెద్దలు చెబుతారు. ఐతే ఈ రోజుల్లోఆ దీపావళి టపాసుల వినియోగం నానాటికి పెరిగిపోతూ ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ముప్పుగా తయారైంది. ఊరేగింపులకూ, శుభకార్యాలకు, అశుభ కార్యాలకు సైతం సాంప్రదాయక వాయిద్యాల స్థానంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో భారీశబ్దాలతో టపాసులు, బాంబులు పేలుస్తుంటే వాటి వలన వ్యాధిగ్రస్తులు, ముఖ్యంగా గుండె జబ్బులున్న వారికి ప్రమాదకరంగా మారుతున్నాయి.

\- టి. సాంబశివరావు, గుంటూరు

## సీట్ల కొరత


భారత దేశంలో డిమాండ్ ఉన్న కోర్సులు చదువుకునేందుకు సీట్లకొరత అలాగే చదివిన చదువులకు ఉద్యోగాల కొరత ఉంది. ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఎంబీఏ, తదితర ఉన్నత చదువులు విదేశాల్లో చదవలసిన పరిస్థితి ఉంది. డిమాండ్ ఉన్న కోర్సుల సీట్లను భారత్‌లో పెంచితే విదేశాలకు వెళ్లే అవకాశం ఉండదు. అలాగే ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పించాలి. దానిని వెంటనే అమలులో పెట్టాలి.

\-డి చాంద్ బాషా, కర్నూలు

# యాచకులకు ఏవీ ప్రత్యామ్నాయ పథకాలు?

మేకిరి దామోదర్

భాగ్యవంతులకు నిత్యం పండుగలే. దేశం రాష్ట్రంఎంతో అభివృద్ధి చెందిందని పాలకులు చెప్పుకుంటున్న ఈ సమాజంలో పండుగలకు నోచుకోక, పూట గడవడమే దినగండంగా, భిక్షాటన చేస్తూ పేదరికంలో జీవితం గడుపుతున్న వారి స్థితిగతులను పరిశీలిద్దాం. దారిద్రంలో మగ్గుతు జీవితపు చరమాంకంలో కన్నవారి ఆదరణ లేని వృద్ధులు, విధి వంచితులైన చిన్నారులు, ఉపాధి లేక కడుపు నింపుకోవడానికి మరికొంతమంది భిక్షాటనను ఎంచుకుంటున్నారు. పట్టెడన్నం కోసం యాచకులు హైదరాబాద్ మహానగరంతో పాటు పెద్దపెద్ద పట్టణాల్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ చలికివణుకుతున్నారు. బస్సు షెల్టర్లు, ప్రధాన కూడళ్లు, మెట్రోస్టేషన్లు, ఫ్లై ఓవర్ బేస్ మెట్లు, పార్కులు, ఫుట్‌పాతులే ఆవాసాలుగా వారు దుర్భర జీవనం సాగిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తూ దినదిన గండంగా బతుకు వెల్లదీస్తున్నారు. వారిని ఆదుకోవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని విమర్శలున్నాయి. వీరుపడరాని పాట్లు పడుతున్నారు. లక్ష జనాభా దాటిన పట్టణాల్లో నిరాశ్రయ కేంద్రాలు ఏర్పాటుచేసి వసతిసౌకర్యం కల్పించాలని 2007లో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా చోట్ల నిరాశ్రయులను గుర్తించి వారి సంఖ్యకు అనుగుణంగా షెల్టర్ జోన్లు ఏర్పాటు చేయాలి. గతంలో 60 నిరాశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతానికి 11 కేంద్రాలున్నాయి. మరికొన్ని చోట్ల స్వచ్ఛంద సంస్థలు నిర్వహణ బాధ్యతలు అప్పగించిన లక్ష్యం నెరవేరలేదు. ఓ స్వచ్ఛంద సంస్థ అంచనా ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 5వేల మందికి పైగా ఎలాంటి ఆధారాలు లేనివారు, గూడు లేకుండా నివసిస్తున్నారు. రాజధాని ప్రస్తుతానికి పురుషులకు 8, స్త్రీలకు 3 షెల్టర్ జోన్లు ఉన్నాయి. వీటిలో 380 మంది వరకు నివాసం ఉంటున్నారు. మిగతావారు ఉండేందుకు నీడ లేకపోయిందని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వందకుపైగా నిరాశ్రయ కేంద్రం అవసరమని స్వచ్ఛంద సంస్థలఅంచనా!. అలాగే 5000 మందికి పైగా భిక్షాటనే వృత్తిగా జీవిస్తున్నారు. దీనితో నగరంలోని కూడల్లు, ప్రధాన వీధుల్లో రద్దీ సమయాల్లో యాచకులతో నిండిపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని గత ప్రభుత్వం అనాథాశ్రయాలను ఏర్పాటు చేసి పునరావాసం కల్పించింది. కొన్నాళ్లకు ఆ కార్యాచరణ అటుకెక్కింది. 2023 అధికారం



చేపట్టిన ప్రభుత్వం తిరిగి వీరందరికీ పునరావాసం కల్పించి, నగరాన్ని బెగ్గర్స్ ఫ్రీ సిటీగా మార్చాలని జిహెచ్‌ఎంసిలోని అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యుసిడి)విభాగానికి బాధ్యతలు అప్పగించింది. రెండు నెలల క్రితం హడావుడి చేసిన యుసిడి నగరంలో 102 మంది బిచ్చగాళ్లను వివిధ షెల్టర్ హోమ్లకు తరలించింది. ఆ తర్వాత దీనిపై పెద్దగా దృష్టి సారించడంలేదు. దానితో వారంతా తిరిగి రోడ్లపై కనిపిస్తున్నారు. ఇండియాను బెగ్గర్స్ ఫ్రీగా చేయాలనే లక్ష్యంతో కేంద్రం 'స్మైల్' అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ఉద్దేశం బిచ్చగాళ్లను గుర్తించి వారికి వైద్యరక్షణ, కౌన్సిలింగ్, విద్య, నైపుణ్యం అభివృద్ధి, ఉపాధి కల్పించాల్సి ఉంది. ఇలా చేసి బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేబాధ్యతలు (జిహెచ్‌ఎంసి) తీసుకుంది. ఇదిలా ఉంటే బెగ్గింగ్ మైగ్రేషన్ అనే పదం కొత్తగా వినిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరం ఈ తాకిడి గురవుతుంది. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీతోపాటు ఉత్తరాది నుంచి హైదరాబాద్ నగరానికి ఇటీవల బిచ్చగాళ్ల వలసలు భారీగా పెరిగిపోతున్నాయి. సామాజికవేత్తలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా బెగ్గింగ్ వలసలకు భయపడుతుంది. పేదరికం, వృద్ధాప్యం, ఉపాధి లభించకపోవడం భిక్షాటనకు ప్రధాన కారణం అయినప్పటికీ సామాజిక శాస్త్ర అధ్యయనాల ప్రకారం బద్ధకం, శ్రమ పట్ల విరక్తివంటి మానసిక కారణాలతో పాటు తేలిగ్గా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో కూడా కొంతమంది వ్యక్తులు దీన్నివృత్తిగా ఎంచుకుంటున్నారు. మరి కొంతమంది అమానవీయంగా ముఠాగా ఏర్పడి చిన్నారులను, వృద్ధులను, అనాథలతో బలవంతభిక్షాటన చేయిస్తున్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రతి నగరం, పట్టణంలో ఎంతమంది బిచ్చగాళ్లు, నిరాశ్రయులున్నారని గుర్తించడం, వారికి గుర్తింపు కార్డు, ఆధార్‌వంటి సౌకర్యాలు కల్పించడం. వారికి ఎవరూ లేకపోతే షెల్టర్‌జోన్ల ఏర్పాటుకు ఆశ్రయం, ఉపాధి కల్పించడం. కుటుంబ సభ్యులు, బంధువులు ఉంటే వారికి అప్పగించడం వంటి చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న నిరాశ్రయ కేంద్రాలకు షెల్టర్ మేనేజ్మెంట్ కమిటీ, కార్యనిర్వహకకమిటీ ఉండాలి. షెల్టర్ మేనేజ్మెంట్ కమిటీలో స్థానిక కౌన్సిలర్ లేదా కార్పొరేటర్, షెల్టర్ మేనేజర్, నిరాశ్రయుల నుంచి ముగ్గురికి చోటుకల్పించాలి. కావలసిన భోజన వసతి షెల్టర్లో ఫ్యాన్లు, టీవీ, మంచినీటి సదుపాయం, మరుగు దొడ్లు వంటి వాటిపై దృష్టిపెట్టాలి. కార్యనిర్వాహక కమిటీలో పురపాలికమిషనర్, స్థానిక పోలీస్, ట్రాఫిక్, మెప్మా అధికారులు ఉండాలి. వీరంతా ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఆ ప్రాంతాల్లోని నిరాశ్రయుల పరిస్థితులు, భిక్షాటన చేసేవారి అనాథలను పరిస్థితులువారికి సౌకర్యాలు అందుతున్న తీరును చర్చించాలి. అయితే ఈ నిబంధనలు ఎక్కడ అమలు కావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవీయ కోణంలో పాలన అందించాలి. ●

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

5_5.qxd 10/6/2025 12:06 AM Page 1



# నేడు బాపట్లలో వైకాపా సమీక్ష సమావేశం



**అద్దంకి సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**
జిల్లా కేంద్రమైన బాపట్లలో నేడు జరిగే జిల్లా సమీక్ష సమావేశానికి అద్దంకి నియోజకవర్గ వైకాపా నేతలు కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నేతలు విధిగా హాజరుకావాలని, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ కార్యాలయం ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు నాగార్జున, జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు హాజరుకానున్నారు.

# చుండూరికి పలువురు అభినందనలు




**అద్దంకి సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**
సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన అద్దంకి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు చుండూరి మురళి సుధాకర్ రావుకు అభినందనలపర్వం కొనసాగుతుంది. ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యక్తిగత సహాయకులు కుక్కపల్లి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య ప్రముఖులు, భాస్కర్ సప్లయర్స్ అధినేత గార్లపాటి భాస్కర్, తెదేపా సీనియర్ నేత చిన్న రాముడు తదితరులు ఆయనను అభినందించారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల







**ఒంగోలు, ప్రభాతవార్త**
ఆదివారం ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని 50వ డివిజన్ నందు నుసుం బాల చెన్నయ్య గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని కావేరి గ్రాండ్ నందు తంగా సాంబశివరావు మనుమరాలు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. జరుగుమల్లి మండలం కే.బిట్రగుంట గ్రామం నందు స్వర్ణ శివాజీ కుమార్తె ఓణీల వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపైకి రావొద్దు.. ప్రజలను వేధించొద్దు

## - ఒంగోలులో హిజ్రాలకు కౌన్సెలింగ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు



**ఒంగోలు, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ ఆదేశాల మేరకు మహిళా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఒంగోలు టౌన్‌లోని ఇందిరమ్మ కాలనీ, ఇస్లాంపేట ప్రాంతాల్లోని హిజ్రాలకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. డబ్బు కోసం ముఖ్యంగా జాతీయ రహదారులు లేదా ప్రధాన రోడ్లపైకి వచ్చి వాహనాలను ఆపడం, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం చట్ట విరుద్ధమని పోలీసులు తెలిపారు. రోడ్లపై అకస్మాత్తుగా వాహనాలను ఆపడం వల్ల వెనుక వస్తున్న ఇతర వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ చర్యలు నివారించాలని కౌన్సెలింగ్‌లో పదే పదే సూచించారు. డబ్బు కోసం ప్రజలను వేధించడం, భయపెట్టడం లేదా బెదిరించడం వంటి చర్యలకు పాల్పడవద్దని, అటువంటి చర్యలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గౌరవప్రదమైన జీవితం గడపడానికి స్వయం ఉపాధి పొందడానికి ప్రభుత్వపరంగా ఉన్న పథకాలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హిజ్రాలను ప్రోత్సహించారు. సమాజంలో మంచి మార్పు తీసుకువచ్చేందుకు పోలీసు శాఖ ముందుంటుందని అన్నారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# చంద్రన్న పచ్చదనం కార్యక్రమం



**ముండ్లమూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
మండలంలోని వేముల, కమ్మవారిపాలెం గ్రామాల్లో గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ ఆదేశాలతో అచ్చెన్నాయుడు ఆశీస్సులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులకు సురేష్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు లేకపోతే ప్రమాదం పొంచి ఉందని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో లాభం





**మార్కాపురం అక్టోబర్ 5 ప్రభాతవార్త**
ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టి తగ్గింపు ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరాలని ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. జీఎస్టీ తగ్గింపుపై పట్టణంలోని 15వ వార్డులో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుద్వారా లభించేప్రయోజనాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును పేద మధ్యతరగతి వర్గాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యే కందులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులుఉన్నప్పటికీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఇప్పటికే అమలు చేశామన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ప్రయాయ ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా మన్నారు. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రంలో 8 వేల కోట్ల పనులు రాష్ట్ర ప్రజలకు ఆదా చేస్తున్నామని ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేద మధ్యతరగతి వర్గాలు అధికంగా లాభంపొందుతాయన్నారు. నిత్యవసర వస్తువులు, వ్యవసాయ రంగంలో వ్యవసాయ పనిముట్లు, వ్యాపార వర్గాలు అధికంగా ప్రయోజనం పొందుతాయనన్నారు.త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా మన ప్రభుత్వం ప్రకటించ బోతుందని తద్వారా ఈ ప్రాంత చుట్టుపక్కల ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటిక కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వెలుగొండ ప్రాజెక్టు కూడా కూటమి ప్రభుత్వ హయాంలోనే పూర్తికానుందన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజలకు వెలుగొండ ద్వారా నీరిచ్చి సస్యశ్యామలం చేయడం జరుగుతుంద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంకల్పించడం ద్వారా ఉపాధి కోల్పోతు న్నామన్నా ఆటో ఆట కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా 15000 రూపాయలు పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఆటో కార్మికులకు రూ 15,000లు శనివారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులందరికీ ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి,పట్టణ కూటమి నాయకులు, 15వ వార్డు ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవుడి నెత్తిన గ్రానైట్ వ్యర్థాలు





**బల్లికురవ, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
మానవాళి మనుగడ కోసం ప్రకృతి ప్రసాదించిన వరాలను విధ్వంసం చేస్తున్న కారణంగా మనిషి, మనుగడకు పెను ప్రమాదాలు పొంచి ఉన్నాయి. వ్యాపారకాంక్ష తో, ధనమదంతో ప్రకృతిని సృష్టించిన దేవాలయాల నెత్తిన గ్రానైట్ వ్యర్థాలు డంపింగ్ వేస్తున్నారంటే డబ్బు మదం మనిషిని ఎంతగా దిగజారుస్తుందో ప్రత్యక్షంగా చూస్తుంటేనే తెలుస్తుంది. ఇదంతా దిగజారుస్తుందో ప్రత్యక్షంగా చూస్తుంటేనే తెలుస్తుంది. ఇదంతా ప్రకృతి ప్రకోపం చూపనంతవరకే. ఒకటేమిటి ఇలా చెప్పుకుంటూ పోతే మనిషి కబ్జాలకు కాదేది అనార్హం. మరో వైపు జల వనరులు కబ్జాల కోరల్లో చిక్కి కుచించుకు పోతుంటే, అందరికి అమ్మ ప్రకృతి అందించిన అలాంటి అద్భుత వనరులు కనుమరుగవుతుంటే, ప్రజా జీవనం ఎలా ప్రశాంతంగా ఉంటుంది. రోజు రోజుకి కట్టు తప్పుతున్న భూతాపం, వాతావరణ మార్పుల కారణంగా వర్షిస్తున్న కుండ పోత వర్షాలకు మానవాళి ఏ విధంగా వరదల విలయాల్లో చిక్కుకుని మృత్యువాత పడుతున్నారో చూస్తూనే ఉన్నారు. అభివృద్ధి పనుల పేరుతో ఒక వైపు కొండలను కరిగించేస్తున్నారు. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా వాగులు, వంకలు, చెరువులు ఆక్రమించేసి మహా దర్జా వలకబోస్తున్నారు. వర్షం కురిసినప్పుడు ఆ నీరు ఎటు పోవాలో తెలియని విధంగా గ్రామాలను ముంచేస్తున్నారు. రహదారుల పైకి వరద నీరు చేరుతూ కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ నిలిచిపోయి వరదల సమయంలో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రకృతి వనరుల విధ్వంసంలో నానాటికి పెరిగిపోతున్న స్వార్థ్యం, కట్టు తప్పుతున్న అవినీతి, రాజకీయ జోక్యం, మితిమీరుతుండటంతో, కళ్ళుండీ చూడలేని కబోదిలా వ్యవస్థలు అచేతన స్థితిలో నిలిచిపోతున్నాయి. అందరి ఆలోచన ఏ వైపు నుంచి ఎలా డబ్బు దండుకోవాలన్న కాంక్ష తప్ప, నిజమైన ప్రజాసంక్షేమం పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అక్రమ సంపాదన కోసం, అర్రులు చాపుతున్న అధికార యంత్రాంగం, వారికి వంత పాడుతున్న రాజకీయ నేతలు ఉన్నంతకాలం ఈ విధ్వంసాలు కనుచూపు మేరలో కనుమరుగయ్యే పరిస్థితి కానరావటం లేదు. కేంద్ర జలశక్తి గణాంకాలు వేల సంఖ్యలో జల వనరులు ఆక్రమణలకు గురయ్యాయని తెలియజేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలలో స్పందన లేదు. జన జీవితాలను, పర్యావరణాన్ని, సర్వ నాశనం చేస్తున్న ఆసుర గణాల ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే ఏదో ఒక రోజు అందరూ మూల్యం చెల్లించుకోవాల్సి న పరిస్థితి ఖచ్చితంగా ప్రకృతి కల్పిస్తుంది. తస్మాత్ జాగ్రత్త.

# జీఎస్టీపై ప్రచారం ఎవరి కోసం..?

**ఒంగోలు, ప్రభాతవార్త**
తగ్గించినా జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికార యంత్రాంగం విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఎమ్మెల్యేలు, అధికార పార్టీలకు చెందిన నాయకులు ఇందులో భాగస్వామ్యం అవుతున్నారు. దీనిపై మేధావి వర్గంలోనూ క్రయవిక్రయాలపై కాస్త అవగాహన ఉన్న వారు ఆర్థిక నిపుణులు వినియోగదారుల తరుపున పని చేసే సంఘాల నాయకులు నుంచి భిన్నమైన స్పందన వినిపిస్తుంది. ఇంతటి ముమ్మర ప్రచారం ఎవరి కోసం, నిజంగా ప్రజల ప్రయోజనాల కోసమేనా, ఈ ఆలోచన కనుక ప్రభుత్వానికి, పాలక పార్టీలకు ఉంటే దీని అమలుపై వర్తకులు, వాణిజ్య సంస్థలతో సమావేశాలు నిర్వహించేవి. క్రయ విక్రయాలపై దృష్టి పెట్టి అమలు చేయని వారిపై చర్యలు తీసుకునేది. అలా కాకుండా ధరలు తగ్గాయంటూ జనంలోకి వెళ్ళడం వల్ల వారికి అదనంగా వనకూరేది ఏముంది అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. జీఎస్టీ రూపంలో ప్రజలపై మోపిన భారంలో ఆవగింజంత తగ్గించి తాటికాయ అంత రాజకీయ ప్రయోజనాలు పొందాలనిప్రయత్నిస్తున్నారు. ఇందులో బాగం గానే ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జీఎస్టీ తగ్గింపుపై పండుగలా ప్రచారం చేస్తున్నారు. కాదు.. కాదు.. ఈ విధమైన ఒత్తిడి ప్రభుత్వం చేస్తుంది. నిజంగా జీఎస్టీ తగ్గిందా.. వేసిన పన్నులు తగ్గించినందుకు ప్రచారం ఎందుకు జీఎస్టీ భారం దేశం పుట్టికతో వచ్చింది కాదు కదా.. ఒక దేశం ఒకే పన్ను అంటే బీజేపీ అధికారంలోకి వచ్చాక మోపిన భారం ఇది. అప్పట్లో మన జిల్లాలోనూ వ్యాపారులు, వినియోగదారులు, వాణిజ్య సంస్థలు కూడా పెద్ద ఎత్తునవ్యతిరేకించాయి.జిల్లా కేంద్రంలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలతో దద్దరిల్లిన సందర్భాలు, సన్నివేశాలు ఇంకా కళ్ళకదిలాడుతూనే ఉన్నాయి. ఈ సంగతి అటుంచితే ధరలు పెరిగినప్పుడైనా పాలకులు , అధికారులు విచారం వ్యక్తం చేశారా, దేశం, రాష్ట్రం, జిల్లా ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కాబట్టి ధరలు పెంచుతున్నాం, పెంచక తప్పడం లేదు.అంటూ ఊరూరు ప్రచారం చేస్తున్నారా, ధరలను పెంచినప్పుడు లేని హడావుడి తగ్గించినప్పుడు ఎందుకు కూటమి ప్రభుత్వంలో పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. జీఎస్టీ ధరలు తగ్గించామంటూ ఊరూరా ప్రచారం చేస్తున్నారు. ధరలు రోజు రోజుకు మారుతున్నాయి. వంటనూనె, ఇతర నిత్యవసర సరుకుల ధరలు కూడా అంతే. వీటిని బట్టి స్వల్పంగా తగ్గించిన జీఎస్టీ వల్ల పేదలకు ఏదో ఒరిగిపోయినట్లు భ్రమలు కల్పించేందుకు పాలక పార్టీలు అంటున్న నాటకం ఇది అని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విమర్శలే కాదు,బ్రతుకే భారంగా ఉన్న మెజార్టీ ప్రజానీకం ఇటువంటి ప్రచారాన్ని ఎలా స్వీకరిస్తున్నారు. ఎలా జీర్ణించుకుంటారు అనేదే సర్వత్రా చర్చ.

# పాకలలో పేకాట, కోడి పందెం శిబిరాలుపై పోలీసుల దాడి

## - కోడి పందెంలో ముగ్గురు, పేకాటలో ఆరుగురు అరెస్ట్ - 1,28,450 రూపాయలు నగదు స్వాధీనం



**సింగరాయకొండ, అక్టోబర్ 5,ప్రభాత వార్త**
మండలంలోని పాకల గ్రామంలోని ఎస్సీ కాలనీలో పేకాట శిబిరం పై ఆదివారం సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర తన సిబ్బంది తో ధాడి నిర్వహించారు. ఈ దాడి లో ఆరుగురును పేకాట రాయుళ్ళు ను అదుపులోనికి తీసుకోని వారి వద్ద నుంచి రూ.3,450 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ తెలిపారు.అదే గ్రామ పరిధిలోని పోతయ్యగారి పట్టపుపాలెంలో కోడిపందాలు శిబిరం పై ఎస్.ఐ బి. మహేంద్ర దాడి చేశారు. ఈ దాడి లో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రెండు పందెం కోళ్లు, రూ.1,27,800 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.వారిలో స్థానిక అధికార ఇది చెందిన ఒక నాయకుడు పాత్ర కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అరికట్టేందుకు ఇలాంటి దాడులు మరింత వేగవంతం చేయనున్నట్లు ఎస్.ఐ బి. మహేంద్ర హెచ్చరించారు.ఈ దాడులలో ఏఎస్.ఐ బేగ్, శేషారెడ్డి హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ లింగం, తిరుపతి స్వామి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెప్పండి.. వినకుంటే వారిష్టం.. చంద్రబాబు సీరియస్..?

**ఒంగోలు, ప్రభాతవార్త**
ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వాస్తవ పరిస్థితిని గుర్తించారు. దిద్దుబాటు చర్యలకు దిగారు. ముఖ్యంగా కొంత మంది ఎమ్మెల్యేల వైఖరిపై సీఎం చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారు. వారి పనితీరు విషయంలో ఇప్పటికే పలు మార్లు హెచ్చరించారు. ఇంకొక వైపు కొందరు సీనియర్లు సైతం ప్రభుత్వానికి ఇరుకున పెట్టేలా అసెంబ్లీలో, బయట మాట్లాడుతున్నారు. అటువంటి వారి విషయంలో చర్యలకు దిగకుంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని భావిస్తున్నారు. అందుకే వారితో మాట్లాడే బాధ్యతలను ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించారు. ఇటీవల మంత్రి వర్గ సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. అయితే అసెంబ్లీలో కొంత మంది ఎమ్మెల్యేలు ఎక్కువగా వ్యవహరించారని స్వేచ్ఛకు మించి మాట్లాడారని ప్రస్తావించారు. చంద్రబాబు బయట కూడా కొంత మంది ఎమ్మెల్యేల ప్రవర్తన భాగాలేదని, అటువంటి వారికి ఒక సారి చెప్పి చూడాలని వినకుంటే తనకు చెప్పాలని చంద్రబాబు ఇన్‌చార్జ్ మంత్రులకు సూచించినట్లు సమాచారం. ఇటీవల శాసనసభ సమావేశాలు జరిగిన సంగతి తెలిసిందే. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గైర్హాజరు కావడంతో కొంత మంది కూటమి ఎమ్మెల్యేలు విపక్ష పాత్రలు పోషించారు. ప్రజాసమస్యలు ప్రశ్నించే క్రమంలో మంత్రులను నిలదీసినంత పని చేశారు. ముఖ్యంగా మంత్రి పదవులు ఆశించి భంగపడ్డ సీనియర్ ఎమ్మెల్యేలు తమ అవకాశాలను అందిపుచ్చుకున్నారని కొంత మంది మంత్రులపై ఆగ్రహం పెంచుకున్నారు. అటువంటి వారంతా శాఖల పనితీరు, అభివృద్ధి సమస్యలపై ప్రస్తావించారు. అంతటితో ఆగకుండా మంత్రులను నిలదీసినంత పని చేశారు. ఎమ్మెల్యే బోండాం ఉమామహేశ్వరరావు, బొజ్జల సుధీర్‌రెడ్డి, కూన రవికుమార్ వంటి ఎమ్మెల్యేలు సభలో మాట్లాడిన తీరు మాత్రం కొంచెం అభ్యంతరకరంగా ఉంది. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలాఉంది. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ విషయంపై సీరియస్ అయినట్లు సమాచారం. మీరు చెప్పండి, వినకుంటే తాముచూసుకుంటానని చెప్పుకొచ్చినట్లు తెలిసింది. చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలు ఉద్దేశ పూర్వకంగా మాట్లాడుతున్నారు అన్నది ఒక అభిప్రాయం. తమకంటే జూనియర్లు మంత్రి అయ్యారు అన్న బాధ వారిలో కనిపిస్తుంది. ముఖ్యంగా జిల్లాలో వివిధ సమీకరణలో భాగంగా చాలా మంది మంత్రి పదవి దక్కించుకున్నారు. వాటిపై ఆశలు పెట్టుకున్న సీనియర్ ఎమ్మెల్యేలు వారిపై శాసనసభతో పాటు జిల్లాల్లో జరిగే సమీక్షల్లో టార్గెట్ చేస్తున్నారు. మంత్రులు అన్న గౌరవం లేకుండా ప్రశ్నలతో పాటు నిలదీతలకు దిగుతున్నారు.ఇటీవల శాసనసభలో ఈ పరిణామాలన్నింటిని గమనించారు సీఎం చంద్రబాబునాయుడు.అందుకే ఇన్‌చార్జ్ మంత్రుల కు ఈ పని పుర్మాయించారు. ఎందుకంటే ఇన్‌చార్జ్ మంత్రులకు జిల్లాలోని ఎమ్మెల్యేలతో సంబంధం ఉండదు కాబట్టి. వారు హెచ్చరించిన తరువాత అప్పటికివినకుంటే చంద్రబాబు పిలిచి మాట్లాడ నున్నారు.అయితే ఎమ్మెల్యేలు కొంత మంది వ్యవహరిస్తున్న తీరు వారు జిల్లాలో నడుచు కుంటూ వ్యవహారాలన్ని చంద్రబాబుకు తెలుసు. అందుకే ఆయన సీరియస్ యాక్షన్‌లోకి దిగే అవకాశం కనిపిస్తున్నాయి.మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# అద్దంకి నియోజకవర్గంలో నూతన ఇన్‌చార్జి రాకతో

## - వైసిపి పార్టీ కేడర్‌లో నూతనోత్సహం









**అద్దంకి, అక్టోబరు 5, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గంలో ఎన్నికల అనంతరం వైసిపి పార్టీ కేడర్‌లో కొంత నిరుత్సహం, అసంతృప్తి నెలకొని వున్నాయి. అదే విధంగా అనైకృత, గ్రూపులు, తదితర సమస్యలతో ఏ ఒక్కరినీ సమన్వయపరిచే పరిస్థితి లేకపోవడం,ఎవరికి వారే యమునా తీరులా వ్యవహరిస్తున్నారు. కొందరైతే తమకు పరిచయాలున్నా అగ్రనేతల వద్దకు వెళ్ళిరావడం వరకే జరుగుతుంది. మండల స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీ సమన్వయకర్తలు కూడ కొందరు పట్టిపట్టని స్థితి నెలకొనివున్నది. అయితే కొందరు మాత్రం పార్టీ పదవులు వేయుంచుకోవడంలోను, వారికి పదవుల లభించిన పదవుల ద్వారా గ్రామ స్థాయిలో పార్టీ పదవుల నియామకాలను అరకొరగా చేసిన పరిస్థితి వుంది. ఇక గతఎన్నికలలో పోటీచేసిన హనిమిరెడ్డి నియోజకవర్గం లోకి ఎన్నికల అనంతరం రావడం మొక్కుబడిగా మారింది.ఆయా కార్యక్రమాలకు ఆయన సోదరులు హజరు అవ్వడం, లాంటి పరిస్థితులలో పార్టీ కేడర్‌లో కొన్ని అనుమానాలు, చోటు చేసుకున్నాయి. ఈ స్థితిలో పార్టీలోని కేడర్ అంతా స్థబ్దుగా వుండి పోయింది. ఎన్నికల జరిగి 15 నెలలు కావస్తుంది. ఈ పరిస్థితులలో అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త విషయంలో పార్టీ అగ్రనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల నాడు చేసిన ప్రయోగాన్ని పక్కన పెట్టి ఏ జిల్లానుండి అయితే ఎన్నికల అభ్యర్థిని తెచ్చారో అదే ఉమ్మడి జిల్లా నుండి నూతనంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను ఇన్‌చార్జిగా నియమించారు.ఈ నియామక ఉత్తర్వులు వెలువడిన నాటి నుండి నియోజకవర్గంలోని పార్టీ కేడర్, తీవ్రంగా చర్చించుకుంది. డాక్టర్ చింతలపూడిని పిడుగురాళ్ళకు వెళ్ళి 5మండలాలతోపాటు అద్దంకి పట్టణం నుండి కూడ పార్టీ నేతలు, కార్య కర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వెళ్ళి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియ జేవారు. ఆయన కూడ తన పుట్టినరోజున పురస్కరించుకొని 4వ తేదిన పార్టీ నియోజకవర్గబాధ్యతల ను స్వీకరించారు. అంతకు ముందే నియామక ఉత్తర్వులు వెలువడిన అనంతరం పార్టీ అగ్రనేతలను డాక్టర్ చింతలపూడి కలిసారు.ఈ నేపద్యంలో అద్దంకి బాధ్యతలు చింతలపూడి చేపట్టిన పరిస్థితులు, నియోజకవర్గం నుండి ఆ కార్యక్రమానికి తరలివచ్చిన పార్టీ కేడర్‌ను గమనిస్తే పార్టీలో ఒక నూతనోత్సహం నెలకొన్నట్లు కనిపిస్తుంది. 4వ తేదినాటి పరిస్థితులను పరిశీలిస్తే అద్దంకిలో నిర్వహించిన సమావేశానికి తరలివచ్చిన పార్టీ కేడర్ ఎక్కువగా ఎవరికి వారు తరలివచ్చినట్లే కనిపించింది. నూతన ఇన్‌చార్జి ఈ సమావేశం కొరకు ప్రత్యేకంగా చేసిన ఏర్పాట్లు అంటూ పెద్దగా పైకి కనిపించక పోయినా, సమావేశానికి తరలివచ్చిన కేడర్‌కు భోజనాలను ఏర్పాటు చేయించారు. భోజన ఏర్పాట్లు నిర్వాహకుల సమాచారం మేరకు సుమారు 8 నుండి 9వేలమంది దాక వచ్చినట్లు వారి అంచనా. కూకట్ల కళ్యాణమండపం ప్రాంగణం పార్టీ కేడర్‌తో క్రిక్కిరిసి పోయింది. ఏది ఏమైనా నూతన ఇన్‌చార్జి నియామకం, బాద్యతల స్వీకరణ, నేపద్యంలో అద్దంకి నియోజకవర్గంలోని వైసిపి కేడర్‌లో నూతనోత్సహం నెలకొన్నది అని పార్టీ కేడర్ చర్చించుకుంటున్నారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**సంతమాగులూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



సంతమాగులూరు శాఖా గ్రంధాలయంలో పాఠశాల శలవురోజుల్లో నిర్వహించే చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని గ్రందాలయ పాలకుడు బాధం విజయభాస్కరరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 17 మంది చిన్నారులు హాజరైనట్లు విజయభాస్కరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రా పెద్దలు పర్యవేక్షించారు.

## మండలంలో పులి సంచారం.. భయాందోళనలో ప్రజలు

**వెలిగండ్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



మండలంలో పులి సంచరిస్తుందంటూ గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలతో మండలంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొద్ది రోజుల క్రితం మండలంలోని మరపగుంట్ల గ్రామంలో పొలం వద్ద కాపులా ఉన్న వ్యక్తికి రాత్రి సమయంలో పులి గర్జనలు వినిపించడంతో గ్రామస్తులతో పాటు అటవీ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. అటవీ శాఖ సిబ్బంది పులి పాదముద్రలు సేకరించడంతో పాటు గ్రామస్తులు పొలాల్లోకి వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్లవద్దని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. శనివారం రాత్రి 10గంటల సమయంలో వెలిగండ్ల నుంచి గుడిపాటిపల్లి వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడికి ఇమ్మడిచెరువు రాళ్లపల్లి మధ్యలో పులిరోడ్డు దాటుతూ కనిపించింది. సదరు విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అటుగా ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని తెలియపరచడం జరిగింది. కాగా మండలంలో పులి సంచరిస్తుందన్న సమాచారంతో రాత్రి సమయాల్లో పైరుకు కాపులాగా వెళ్లేవారు రాత్రిపూట కాపలాగా వెళ్లేందుకు భయపడిపోతున్నారు.

## అంబేద్కర్ విగ్రహం దగ్ధంపై అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**సంతనూతలపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

అంబేద్కర్ విగ్రహం దగ్ధంపై సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలోని అరుంధతి నగర్‌లో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ప్రాంగణం నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. చిత్తూరు జిల్లా ఎదురు కుప్పం మండలం దేవళంపేట గ్రామంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పెట్రోల్ పోసి తగలబెట్టడం భారతదేశ ప్రజా స్వామ్యానికే అవమానకరమని బహుజన రచయితల వేదిక మాజీ జిల్లా అధ్యక్షులు అట్లూరి రామారావు వాపోయారు. ఇలాంటి సంఘటనలు భారతదేశంలో కోకొలల్లుగా జరగడం మరింత దారుణం అన్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అట్లూరి రాఘవులు మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గల ఆరాధ్య దైవం అయినటువంటి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ శిలలను పెట్రోల్ పోసి చెప్పులు దండలు వేసి నిప్పు పెట్టడం ఎంతో దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహాసేన నాయకులు అట్లూరి రామయ్య, సుబ్బారావు, జక్కయ్య, సుష్మానంద్, అట్లూరి సింగయ్య తదితరులు పాల్గొని నశించాలి దుర్మార్గుల దుశ్చర్యలను ఈ పాలన పరిపాలకులు అంతం చేయాలని మూకుమ్మడిగా కోరారు.

## అంబేద్కర్ విగ్రహం దగ్ధం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సంతనూతలపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

చిత్తూరు జిల్లా ఎదురు కుప్పం మండలంలోని దవళంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని తగలపెట్టిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతనూతలపాడు మండల మాల మహానాడు నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని దగ్ధం చేయడం మరింత దారుణమని మున్ముందు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సంతనూతలపాడు మండల మాల మహానాడు నాయకులు ఇస్తర్ల శ్రీనివాసరావు, సంకె సుబ్బారావు, కారుమంచి నాగరాజు, మార్పుడి రమేష్, మార్పుడి రమణయ్య, చావబత్తినరాంబాబు, కోతి కోటేశ్వరరావు, దాసరిప్రకాశం, సాదుకొండలరావు, అన్నవరపు పూర్ణచంద్రరరావు, గొర్రెముచ్చు చేజర్లయ్య, బొంతా శ్రీనివాసరావు తదితరులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ విగ్రహం దహనం హేయమైన చర్యలు

### - మాజీ మంత్రి నాగార్జున

**సంతనూతలపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలందేవళంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టిన వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి సర్కారులో దళితులపై నిత్యం దాష్టికాలేనని, దీనిలో భాగంగానే చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని ఆరోపించారు. ఈ ఘటనకు కారణమైన టీడీపీ నేత సతీష్ నాయుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితుల గ్రామ బహిష్కరణలు, అంబేద్కర్ విగ్రహాలకు అపచారం నిత్యకృత్యమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని అంబేద్కర్ భావజాలాలపై టీడీపీ ఆది నుంచి విషం చిమ్ముతోందని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవం నిలబెట్టడానికి అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున విలువైన స్థలంలో రూ.450 కోట్లతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్మించారని గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత విగ్రహాన్ని చూసి తట్టుకోలేక స్మృతి వనంలో లైటింగ్ తీసివేయించారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా కూటమి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని, దళితుల ఆత్మగౌరవం దెబ్బతినకుండా చూడాలని ఆయన కోరారు.

## వ్యక్తిని రాడ్‌తో కొట్టిన దుండగులు

**దొనకొండ,అక్టోబర్ 5,ప్రభాతవార్త**



దొనకొండ మండలం వలపునేని పల్లె గ్రామం మందాల నాగయ్యలనే వ్యక్తి పొలాన్ని ఆక్రమించుకోవటానికి వల్లా బాబాయి కొడుకులు వాళ్ళని కొట్టి వల్లా ఊర్లోనించి వెళ్ళ కొట్టేరు. ప్రస్తుతం మార్కాపూర్‌లో నివాసం ఉంటున్నారు ఈరోజు అనగా ఆదివారం మధ్యాహ్నం నాగయ్య రుద్రసముద్రం గ్రామం వద్ద పొలంలో ట్రాక్టర్ దున్నడానికి వెళ్ళే వస్తూ ఉండే దారి మధ్యలో కాపు కాసి చంపటానికి వచ్చి రాడ్‌తో కొట్టి తీవ్రంగా కొట్టి వెళ్ళారు. వల్లా పేర్లు( మందాల కోటయ్య) కొడుకులు మందాల నాగయ్య ( పాలోడు).మందాల బాలరాజు .మందాల పెద్దనాగయ్య.మందాల నడిపి నాగయ్య

## సింగరాయకొండలో విస్తృత పోలీసుల తనిఖీలు

**సింగరాయకొండ,అక్టోబర్ 5,ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు సింగరాయకొండ పోలీసులు ఆదివారం మండల కేంద్రం పరిసరాల్లో, ముందస్తు భద్రతా చర్యల భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో సీఐ సి.హెచ్. హజరత్తయ్య, ఎస్ఐ బి. మహేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో పాటు డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు కూడా పాల్గొన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ వంటి ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో లగేజీలు, పార్కింగ్ ప్రదేశాలు, అనుమానాస్పద వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అలాగే పాత సింగరాయకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన పరిసరాల్లో భక్తుల భద్రత దృష్ట్యా లగేజీ కౌంటర్లు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను కూడా పరిశీలించారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతర కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



# బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో

## ఆలయ డైరెక్టర్లకు సత్కారం

**అద్దంకి, అక్టోబరు 5 ,ప్రభాతవార్త**





సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ డైరెక్టర్‌గా, గొర్రెపాటి పద్మజ,లక్ష్మీ నరసింహస్వామి డైరెక్టర్‌గా కస్తూరి లక్ష్మీ ప్రసూన్నలు నియమితులై బాధ్యతలు చేపట్టారు. వీరిరువురు బ్రహ్మణ సామాజిక వర్గనికి చెందిన వారు. ఈ నేపద్యంలో సింగరకొండలోని బ్రహ్మణ నిత్య అన్నదాన సత్ర అవరణలో డైరెక్టర్లగా నియమితులై బాధ్యతలు చేపట్టిన పద్మజ, ప్రసూన్నలను బ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు రంగనాధ చార్యులు, జమ్మలమడక హనుమంతరావు, మాజీ ట్రస్టీలు జమ్మలమడక రమాదేవి, పమిడిఘంట చంద్రశేఖర్, అన్నదాన సత్ర బాధ్యులు ఆదిపూడి మోహనరావు, వామరాజు వెంకటేశ్వరరావు,కెవి రమణారావు, విశ్వమోహన్ , దుర్గా కోటేశ్వరి, యశోద రమాదేవి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల బహిరంగ సభను జయప్రదం చేయాలి

**అద్దంకి, అక్టోబరు 5 ప్రభాతవార్త**



జిల్లా కేంద్రమైన బాపట్లలో ఈనెల 22న పద్మశ్రీ మందా కృష్ణమాదిగ అధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అద్దంకి నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ఎం.ఎస్‌పి ఆనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం అద్దంకిలోని అంబేద్కర్ అవరణలో నిర్వహించి, తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పూనూరి రమేష్, మందా పెంచలయ్య, వంగవరపు రమేష్, మున్నంగా పౌలు, తేళ్ళ శ్రీను, పాలేపోగు సుబ్బారావు, రాము, సురేష్, పిసిహెచ్ కోటయ్య, దావీదు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు

**అద్దంకి , అక్టోబరు 5, ప్రభాతవార్త**



అద్దంకి పట్టణంలో ఘనంగా ఆర్ఎస్ శతజయంతి ఉత్సవాలుఆదివారం జరిగాయి. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి ఉత్సవాలు అద్దంకి పట్టణంలో స్థానిక గీతామందిరం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ సభ్యులు గౌతమ్‌జీ పాల్గొన్నారు. గౌతమ్ జి మాట్లాడుతూ దేశభక్తి, సేవా భావమే ఆర్ఎస్ఎస్ ఆత్మ దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలకు ప్రతీక. ప్రతి యువకుడు ఆర్ఎస్ఎస్ విలువలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో భాగం కావాలి" దేశ ఏకత్వం, సమాజ సౌభ్రాతృత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూటుకూరి కృష్ణసుభాన్ , ఆర్ఎస్ఎస్ జిల్లా సహప్రచార ప్రముఖ్ చంద్రశేఖర్, జిల్లా సేవా ప్రముఖ్ లక్షణ్, గరికపాటి సుబ్బారావు, చామర్తి సత్యన్నారాయణ, కొణిజేటి సాయి,విశ్వహిందూ పరిషత్ బాపట్ల జిల్లా సహకార్యదర్శి వాసుగురుస్వామి, భాజపా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, అద్దంకి రూరల్ అధ్యక్షులు ఈదా చిన శ్రీనివాసరెడ్డి, జువ్విరాముయాదవ్, శింగరకొండ లక్ష్మీ దేవాస్థాన డైరక్టర్ మంగమూరి సురేష్, గుర్నాధం వెంకటేశ్వర్లు, బొగ్గవరపు వెంకటేశ్వర్లు, శివసుబ్రహ్మణ్యం, తమ్మన శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఉత్సవం ముగింపు సందర్భంగా స్వయంసేవకులు సంఘ ప్రార్థనతో కార్యక్రమాన్ని ముగించారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**అద్దంకి , అక్టోబరు 5, ప్రభాతవార్త**



పట్టణంలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో సాహితీ కౌముది ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల త్యాగ స్ఫూర్తి, సమాజ నిర్మాణంలో వారి పాత్రపై పలువురు వక్తలు మాట్లాడి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యా పురస్కారాలను శ్రీమోపర్తి వెంకటరావు, తేళ్ళప్రోలు కృష్ణయ్య,మారం కోటేశ్వరరావు,తదితరులను సత్కరించి, మోమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, కుందా సుబ్బారావు, చప్పిడి వీరయ్య, టి.వెంకటరావు, కమలేశ్వరరావు, సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, పోలిరెడ్డి, దేవపాలన, రఘురామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ నరసింహ మరణం రెవెన్యూకు తీరని లోటు

### - తహశీల్దార్ ఎన్.వి.బి. రాజేష్ ఘన నివాళి

**సింగరాయకొండ, అక్టోబర్ 5,ప్రభాతవార్త**



మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలో రెవెన్యూ సహాయకుడిగా (వీఆర్ఏ) విధులు నిర్వహిస్తున్న బొడ్డు నరసింహ అకస్మిక మరణం మండల రెవెన్యూ శాఖకు తీరని లోటు అని తహసీల్దార్ ఎన్.వి.బి. రాజేష్ అన్నారు.శనివారం మండలం లోని పాతసింగరాయకొండ గ్రామం ఏస్సీ కాలనీ లోని నరసింహ నివాసానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంలోనూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ పథకాల అమలులోనూ నరసింహ అందించిన సేవలు విశేషమైనవని గుర్తు చేశారు.తహసీల్దార్‌తో రెవిన్యూ సిబ్బంది కలిసి మృతదేహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నరసింహ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, వి ఆర్ఓ సింహాద్రి,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా పాత సింగరాయకొండ గ్రామ రెవెన్యూ సహాయకుడుగా విశేష సేవలు అందించిన బొడ్డు నరసింహరావు మరణం తీరనిలోటని సీనియర్ జర్నలిస్ట్, వైఎస్ఆర్సిపి సింగరాయకొండ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సాయి కోటి పేర్కొన్నారు. మృదు స్వభావి, మంచి స్నేహితుడు,నరసింహ రావు మరణం బాధాకరం అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**బల్లికురవ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మద్యం మత్తులో వాహనాలను నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఎస్సై నాగరాజువాహనదారులను హెచ్చరించారు. ఆదివారం రాత్రి మండల కేంద్రమైన బల్లికురవ కూడలిలోను, బల్లికురవ గుంటుపల్లి రహదారులను వాహనదారు లకు బ్రీత్‌అనలైజర్ పరీక్షలు నిర్వహించారు . ద్విచక్ర వాహనదారుల వీధిగా శిరస్త్రాణం ధరించాలని, తమ కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులను కలుసుకోవాలంటే క్షేమంగా ఇల్లు చేరాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన, శిరస్త్రాణము లేకుండా మరోమారు రహదారిపైకి వచ్చిన కేసులు నమోదు చేయటం జరుగుతుందని హెచ్చరించారు.

# ఘనంగా అమ్మవారి నగరోత్సవం

### - 12 గంటల పాటు సాగిన ఉత్సవ ఊరేగింపు


**అద్దంకి, అక్టోబరు 5, ప్రభాతవార్త**



అద్దంకి పట్టణంలోని శ్రీచక్ర సహిత వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి నగరోత్సవం కార్యక్రమం అత్యంతవైభవోపేతంగా అద్దంకి పట్టణంలోని పలు వీధులలో 12గంటల పాటు సాగింది. దసరా నవరాత్రుల సందర్భంగా గత నెల 22వ తేదిన అమ్మవారి ఆలయంలో ప్రారంభమైన పూజలు దసరా పండుగ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి రోజు అమ్మవారు, ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పండుగ అనంతరం 4వ తేది శనివారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారిని ఆధిరోహింపచేసి, ఆలయం వద్ద నుండి పట్టణంలోని ప్రధాన వీధులుగుండా 9గంటలకు ప్రారంభమైన ఊరేగింపు ఉత్సవం ఆదివారం ఉదయం 9గంటలకు అమ్మవారు ఆలయానికి చేరుకోవడంతో ఉత్సవం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాట్ల చేసిన లైటింగ్, ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. నగరోత్సవ ముందుగా అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు. ఇక కేరళ వాయిద్యాలు, కర్ణాటక సాయి దప్పుల బృందం, కోలాటం, డిజె, సన్నాయమేళాలతో విశేష బాణసంచా వెలుగుల మధ్య వాసవీ శరభల బృందం శరభలు పలుకుతుండగా,అమ్మవారి నగరోత్సవం అంగరంగ వైభవోపేతంగా సాగింది. ఈ నగరోత్సవం అద్దంకిలో ఓ ప్రత్యేకతను చాటుకుంది.

## ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు నిలిపివేత

**దొనకొండ,అక్టోబర్ 5,ప్రభాతవార్త**



దొనకొండ పట్టణంలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు నిలిపివేస్తున్నట్లుగా దొనకొండ మండల విద్యుత్‌శాఖ ఏ ఈ ఎస్.కె నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొనే విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన దొనకొండ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .

## టీడీపీ నేత కొండారెడ్డికి నివాళి

**తాళ్లూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త**



మండలం లోని వెలుగువారి పాలెం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి శాగం కొండారెడ్డి గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు, టీటీడీ బోర్డు మాజీ డైరెక్టర్ శిద్దా సుదీర్ కుమార్ కొండారెడ్డి భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో వెలుగు సుబ్బారావు, బడే, మండాది సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

# పలు కార్యక్రమాలలో చింతలపూడి





**అద్దంకి , అక్టోబరు 5, ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పట్టణంలోని కలవకూరు రోడ్డులో అవిశన ప్రభాకర్‌రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా ఉప్పులూరి కిరణ్ తనయుడు రియాంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. వెంకటాపురం వైసిపి నాయకులు అంజిరెడ్డి మోకాళ్ళ ఆపరేషన్ చేయుంచుకోగ, వారి నివాసానికి వెళ్ళి ఆయనను అశోక్‌కుమార్ పరామర్శించారు.

## చింతలపూడికి చల్లా రామయ్య శుభాకాంక్షలు

**అద్దంకి , అక్టోబరు 5 ,ప్రభాతవార్త**




అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అశోక్‌కుమార్‌ను బాపట్ల జిల్లా వైఎస్ఆర్‌సిపి దివ్యాంగుల విభాగ అధ్యక్షులు, సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీడీపీ కీలక నేత కొండారెడ్డి మృతి

### - కొండారెడ్డి లేని లోటు తీర్చలేనిది

**తాళ్లూరు, అక్టోబర్ 5 ,ప్రభాతవార్త**



టీడీపీ మాజీ మండల అధ్యక్షులు, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి శాగం కొండారెడ్డి (53) మృతి పార్టీకి తీరనిలోటు అని దర్శి నియోజక వర్గం టీడీపీ ఇన్ చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు పేర్కొన్నారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ



గుంటూరు హాస్పిటల్ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కొండారెడ్డి మృతి చెందగా సమాచారం తెలుసుకున్న కడియాల లలిత్ సాగర్,నారపు శెట్టి పాపారావుగ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కొండారెడ్డి మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండారెడ్డి మరణం టీడీపీ కి తీరనిలోటని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.కొండారెడ్డి కి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.నివాళులర్పించిన వారిలో టీడీపీ నాయకులు గోరంట్ల రవి కుమార్,ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి,రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబులు రెడ్డి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య,సొసైటీ అధ్యక్షులు గొంది రమణా రెడ్డి (సమర), వల్లభనేని సుబ్బయ్య, నాయకులు గొల్ల పూడి వేణు బాబు, నవులూరి విద్యా సాగర్, ఐ. శ్రీనివాస రెడ్డి, బడే,రాచకొండ వెంకట్రావు, వెలుగు సుబ్బారావు, పుట్ట నరసింహారావు, పిన్నిక రమేష్,గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (చందన),యాతం శ్రీనివాస్ రెడ్డి,కైపు రామకోటిరెడ్డి, రావి నూతల పరిశుద్ధ రావు,చాట్ల దాని, పోలం రెడ్డి రమణారెడ్డి, డాక్టర్ బాలాజీ, డాక్టర్ సయ్యద్ మోలాలి,నుసం ఆదినారాయణ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

## 7న ఎస్‌జీఎఫ్ అండర్ -19 హాకీ జట్ల ఎంపికలు

**సంతనూతలపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 7న అండర్-19 ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి బాల, బాలికల హాకీ జట్లను ఎంపిక చేయనున్నట్లు అండర్-19 జిల్లా కార్యదర్శి చింపారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, తీసుకొని 7వ తేదీ మంగళవారం ఉదయం 9గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు. ఈ ఎంపికలకు 1-1-2007 తర్వాత జన్మించిన వారై ఉండాలని, ఇంటర్మీడియట్ సెకండియర్ లోపు చదువుతున్న వారై ఉండాలని తెలిపారు. వివరాలకు పీఈటీ తిరుమలశెట్టి రవికుమార్ సెల్ నంబరు 9951578357ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాచర్ల, అక్టోబర్ 5 ,ప్రభాతవార్త**

మండలంలోని ఆకవీడు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ పనులు జరుగుతున్న దృష్ట్యా ఆకవీడు సబ్ స్టేషన్‌లోని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో నేడు సోమవారం అంతరాయం కలుగుతుందని గిద్దలూరు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బివై శేషగిరిరావు తెలిపారు. 33/11కెవి ఆకవీడు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యే ముత్తుములను కలిసిన ఆటో డ్రైవర్లు




**రాచర్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని రాచర్ల మండల ఆటో డ్రైవర్లు గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం కలిశారు. మండల టిడిపి నాయకులు అంబవరం శ్రీనివాస రెడ్డి చప్పిడి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఆయనను కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా తమ ఆటోలకు బాడుగలు లేక ప్రయాణికులు ఆటోలలో ప్రయాణించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని అలాంటి పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఒక్కొక్క ఆటోకు ఏడాదికి 15వేల రూపాయల వంతున అందించి ప్రభుత్వం తమను ఆదుకుందని అన్నారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు

# డిజిటల్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**దర్శి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



దర్శి మండలం తిమ్మాయిపాలెం గ్రామంలో శనివారం డిజిటల్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు దళిత బహుజన రిసోర్సు సెంటర్ దర్శి నియోజకవర్గ కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం హోమ్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ మానస పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డిజిటల్ అక్షరాస్యత అంటే వ్యక్తులు రోజు వారి జీవితంలో డిజిటల్ టెక్నాలజీని అర్థం చేసుకొని అర్థవంతంగా ఉపయోగించగల నైపుణ్యాలు కలిగిఉండటం, కంప్యూటర్, మొబైల్, ఇంటర్నెట్ వంటి డిజిటల్ పరికరాలు వినియోగాన్ని ఆన్‌లైన్ సేవలను వినియోగించడాన్ని సమాజంలో పౌరులు సాంకేతికంగా శక్తివంతంగా మారేందుకు, ఉద్యోగ అవకాశాలు, ఆన్‌లైన్ లావాదేవీలు, భద్రత గల సమాచార వినియోగాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్సు సెంటర్ దర్శి కన్వీనర్ గుంటూరు నాగమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు కే.విజయమ్మ, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ నెంబర్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి




**హనుమంతునిపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ నెంబర్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కనిగిరి పట్టణంలోని సీతీన ఆఫీస్ నందు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పాల్గొని కేక్ కట్ చేసి చింతలచెరువు సత్యనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం కనిగిరి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు, బ్రెడ్స్, యాపిల్స్, పండ్లు పంపిణీచేశారు.

# పెద్దబొమ్మలాపురం అటవీ సమీప పొలాల్లో పెద్దపులి సంచారం

## - భయాందోళనలో ప్రజలు

**పెద్దదోర్నాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**





పెద్దదోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం కొండల సమీప గండి చెరువు పరిసర పొలాలలో ఆదివారం ఉదయం పెద్దపులి సంచరించడం (ట్రాక్టర్)పై వెళ్తున్న రైతులు గమనించారు. పెద్దపులిని చూసిన వారు వీడియోలు తీసి వైరల్ చేయడంతో పెద్దపులి సంచారం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది కూడా పెద్దపులి కదలికలను పరిశీలించారు. అటవీ ప్రాంతంలో ప్రయత్నం చేస్తున్నారు. పెద్దపులికి అలికిడి కలిగించకుండా ఉండటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని, దాని పాటికది అడవిలోకి వెళ్తుందని, తమ అటవీ సిబ్బంది ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రక్షణ చర్యలు తీసుకుంటున్నామని అటవీ అధికారులు తెలిపారు. ఏదీ ఏమైనప్పటికి అటవీ ప్రాంతంలో జంతువులు తిరగడం సహజమని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అటవీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అటవీకొండ ప్రాంత గండి చెరువు సమీపంలో పొలాలు ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# అధునాతనంగా అన్ని హంగులతో అపార్టుమెంట్ నిర్మాణానికి శ్రీకారం

## - బ్రోచర్లను ఆవిష్కరించిన హరిహర ప్రాజెక్టు లక్స్ అధినేతలు

**కొనకనమిట్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



హైదరాబాద్ మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 4 ఏ దగ్గర విశాలమైన ప్రదేశంలో అన్ని హంగులతో 2 ఎకరాల 67 సెంట్ల విస్తీర్ణంలో 336 అపార్ట్మెంట్ల అధునాతనంగా నిర్మాణాలు చేపట్టేందుకు హరిహర ప్రాజెక్టు లక్స్ అధినేతలు భూమి పూజ చేసి బ్రోచర్ను ఆవిష్కరించారు. పొదిలికిచెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ప్రముఖ బిల్డర్ ఉడుముల పిచ్చిరెడ్డి ఏకైక కుమారుడు ఉడుముల గౌతమ్‌రెడ్డితో పాటు దామోదర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అట్టహాసంగా భూమి పూజ నిర్వహించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ దారా సింగ్ నాయక్, రీజనల్ మేనేజర్ డీకే బనర్జీ, ఏపీ ఆర్ గ్రూప్స్ అధినేతలు అవుల కృష్ణారెడ్డి, అవుల సంజీవరెడ్డి, రైజినియా బిల్డర్స్ అల్లు రమణారెడ్డి, సన్ రైజర్స్ డెవలపర్స్ ఉడుముల పిచ్చిరెడ్డి, ఉండేల అవులరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, అన్నపురెడ్డి మునలారెడ్డి, ప్రముఖ బిల్డర్స్ వాకా సంజీవరెడ్డి, సురేష్‌రెడ్డి, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, సాంబిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శివ సాయి ఇన్ ఫ్రా బిల్డర్స్ ఉడుముల వెంకటేశ్వర్‌రెడ్డి, వాసి గుండాల శంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేంద్ర, సతీష్ ల్యాండ్ ఓనర్ ముప్పా వెంకటేశ్వర్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ




**మార్టూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మార్టూరులోని టీచర్స్ కాలనీ నాగరాజుపల్లి రోడ్డులో లేడీ టీచర్స్‌కు, ఇతరులకు 70 మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, తాళ్లూరి సాంబశివరావు, రొటీరియన్స్ కోయలమూడి హనుమంతరావు, చెరుకూరి అంజిబాబు, మురకొండ ఈశ్వర ప్రసాద్, గరిమెడి శ్రీనివాసరావు, పుచ్చకాయల సుబ్బరామయ్య, వెంకటరామయ్య, నాతోని అశోక్, నాతోని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత, భగవద్గీత గ్రంధాలపై ప్రచారం



**కొనకనమిట్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

త్రైత సిద్ధాంతం, భగవద్గీత పలు ఆధ్యాత్మిక గ్రంధాలపై ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామాలలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఆచార్య ప్రబోధానంత యోగిశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాలపై మండలంలోని ఎదురాళ్లపాడు, అంబాపురం, రేగడిపల్లి, వాగుమడుగు గ్రామాలలో పరిచయ, ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దశ అంటే పది అని, ర అంటే నశింప చేయడం అని అర్థం ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింప చేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దసరా పండుగ యొక్క అర్థం అని గురువు గ్రంధాలలో వ్రాశారు అని ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ అధ్యక్షులు, టి.ఏడుకొండలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, రాములు, బాల రంగయ్య, నవీన్, కాశీ లక్ష్మీ, సుబ్బులు, వైష్ణవి, సరస్వతి, ఆదిలక్ష్మీ, భార్గవి, సీతమ్మలు పాల్గొన్నారు.

# రామచంద్రకోట వద్ద తీగలేరు వాగులో విద్యార్థినీ మృతదేహం

## - మృతురాలు చింతల ఆగ్రహారం గ్రామానికి చెందిన యువతిగా గుర్తించిన పోలీసులు

**పెద్దదోర్నాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**







పెద్దదోర్నాల మండలం రామచంద్ర కోట సమీప తీగలేరు వాగులో 17 సంవత్సరాల బాలిక మృతదేహం ఆదివారం వెలుగు చూడడం కలకలం రేపింది. మృతురాలు చింతలఅగ్రహారం గ్రామానికి చెందిన కోలా శేఖర్ కుమార్తె సునీత(17)గా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్సై వి.మహేష్ యుద్ద ప్రాతిపదికన సంఘటనా స్థలానికి చేరుకొని వాగులో చెట్ల మధ్య ఇరుక్కుపోయి వాగులో తేలియాడుతున్న యువతి మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. పెద్దదోర్నాల మండలం చింతల అగ్రహారం గ్రామానికి చెందిన కోలా శేఖర్ కుమార్తె సునీతగా గుర్తించారు. ఆమె దూపాడు బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్య.. లేదా ఇతర కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సునీత మరణం పై పోలీసులు కుటుంబ సభ్యులను, గ్రామస్తులను ప్రశ్నిస్తున్నారు. గ్రామ ప్రజలు యువతి మరణంపై దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేస్తున్నారు. పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు.

# పొదిలిలో ఘనంగా ఆర్‌ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు

## - దేశభక్తి, సేవా భావమే ఆర్‌ఎస్ఎస్ ఆత్మ - ప్రసంగించిన ప్రముఖులు

**కొనకనమిట్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**





రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలు పొదిలిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పొదిలి మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆర్‌ఎస్ఎస్ సభ్యులు, భారతీయ భావజాలం కలిగిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్ఎస్ విభాగ కార్యకారిణి సభ్యులు కొండ మల్లిఖార్జునరెడ్డి, నాగ రాజారావు(నాగశ్రీ), మాజీ ఫారెస్ట్ ఆఫీసర్, వెంకట రామిరెడ్డి, రమణ కిషోర్, కన్నెదారి శేషయ్య, ముప్వల పార్దు, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మీ, నాయకులు వెన్నెల చేతన కృష్ణ, పవన్, బాల శ్రీను, సమీ శ్రీను, వెన్నెల శ్రీనివాసులు, యక్కలి శేషగిరి, సూరెడ్డి శ్రీనివాసులు, యుద్దం మహేష్, మాగులూరి రామయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలకు ప్రతీక అని, ప్రతి యువకుడు ఆర్‌ఎస్ఎస్ విలువలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్ఎస్ శతజయంతి వేడుకలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచే సందర్భాలు, దేశ ఏకత్వం, సమాజ సౌభ్రాతృత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. ఉత్సవం ముగింపు సందర్భంగా స్వయం సేవకులు సంఘ ప్రార్థనతో కార్యక్రమాన్ని ముగించారు.


# పీసీపల్లిలో చింతలచెరువు జన్మదిన వేడుకలు

**పీసీపల్లి(కనిగిరి), అక్టోబర్ 5, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పీసీపల్లి లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో ఘనంగా వేడుక జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తిరుపతిరెడ్డి, గోపవరపు గోపాల్‌రెడ్డి, గోపవరపు చిన్న చెన్నారెడ్డి, మూలే బాలిరెడ్డి, నువ్వులే మాలకొండారెడ్డి, నడికట్టు తిరుపతిరెడ్డి, అమర్నాథ్, వీరంరెడ్డి శివకొండరెడ్డి, వెన్నపూస మాలకొండారెడ్డి, జాన్సన్ తదితరులు పాల్గొని సత్యనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 'మా మంచి మాస్టారు' అవార్డుల ప్రధానోత్సవం




**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో డాక్టర్ గురుబ్రహ్మం యోగా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'మా మంచి మాస్టారు' పేరుతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జన విజ్ఞాన వేదిక జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజాన్ని మంచి వైపు నడిపించగల శక్తి కేవలం ఉపాధ్యాయులదే. విద్యార్థులకు చదువుతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదల బోధించడం ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో వేదిక చేపడుతున్న సేవలు సమాజ హితం దృష్ట్యా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.విశ్వనాథ్ మాట్లాడుతూ సైన్స్ రంగంలో అక్షరాస్యత ఉద్యమం, మూఢనమ్మకాల నిర్మూలనలో ఉపాధ్యాయులు కీలకపాత్రను ప్రస్తావించారు. ప్రకాశం జిల్లా జనవిజ్ఞాన వేదిక విద్యా కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు చిన్నాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేటీసీ పాపారాయుడు తదితర ఉపాధ్యాయులు వేదిక సభ్యులుగా చేరి సమాజ హితం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, విలయ గీతిక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. మాజీ గౌరవ అధ్యక్షులు దివంగత డాక్టర్ గురుబ్రహ్మం కుమారుడు వాసు, కనిగిరి మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ ఘనంగా సత్కరించారు. కనిగిరి నియోజకవర్గంలో 6 మండలాలకు చెందిన 40 మంది ఉపాధ్యాయులకు 'మా మంచి మాస్టారు' అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు మాచర్ల పాడిన అభ్యుదయ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# న్యాయవాది చొప్పరపు వాసును సన్మానించిన జనవిజ్ఞాన వేదిక

**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**




కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, విశ్వదయ నర్సింగ్ హోం అధినేత చొప్పరపు వాసును జన విజ్ఞాన వేదిక నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కనిగిరి టీచర్స్ అకాడమీలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి న్యాయవాది చొప్పరపు వాసు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు ఆయనకు శాలువా కప్పి స్మారక గుర్తు అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సేవా భావం, సమాజ నిర్మాణంలో వారి పాత్రపై న్యాయవాది వాసు తన ప్రసంగంలో విశదీకరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు కే.నాగేశ్వరరావు, షేక్ గయాజ్, శ్రీనివాసరావు, కెటీసీ పాపారాయుడు, చిన్నాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# చింతలచెరువు ఇంట జన్మదిన వేడుకలు





**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సతీమణి పద్మజ, కుమారుడు సందీప్‌రెడ్డి, కోడలు అనూష, మనవడు సూక్ష్మిత్‌రెడ్డి, మనవరాలు త్రినేనిరెడ్డి కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువత సభ్యులు కూడా ఈ వేడుకలో పాల్గొని సత్యనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుక కుటుంబ సభ్యుల సన్నిధిలో స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

## చింతలచెరువు సత్యనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెలుగోటి నరేంద్రరెడ్డి



**హనుమంతునిపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ నెంబర్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో చింతలచెరువు సత్యనారాయణరెడ్డిని వెలుగోటి నరేంద్రరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెలుగోటి నరేంద్రరెడ్డిని అభినందించారు.

# అణగారిన కులాల ఐక్యవేదిక (JAC)

**చీమకుర్తి ,అక్టోబర్ 5,ప్రభాతవార్త**

మరియు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో.. రితిది అధ్యక్షులు బండ్ల కొండలరావు అధ్యక్షతన ఈరోజు సాయంత్రం ఇటీవల ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవళంపేట గ్రామంలో.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి దుండగులు దహనం చేసిన ఘటనకు నిరసనగా.. చీమకుర్తి పట్టణంలో లీళివీ ఆఫీస్ దగ్గర ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ప్రజా సంఘాలు నల్ల రెబ్బలతో నిరసన వ్యక్తం చేశారు. దుండగులు వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రితిది నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజాకళ మండలి జంగాల కోటేశ్వరరావు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు టీ.ఆనంద్, రితిది వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు,రీవిశిలీ రాంబాబు, ప్రజా కవి పిన్నిక శ్రీనివాసరావు, సిపిఎం కార్యదర్శి ఆంజనేయులు , కెపిఎస్ రామారావు,చింతలపాలెం యలమందు బాబు, సోమా శేషాద్రి,బక్క రాజు, బుట్టి సాల్మన్,దేవరకొండ దుర్గారావు,పాలపర్తి శ్రీకాంత్,శిదీనీ శంకర్,బుట్టి ప్రసాద్ మరియు ఏకలవ్య యూత్ తదితరులు పాల్గొన్నారు .



## చింతలచెరువు సత్యనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి 16వ జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పలువురు పార్టీ నాయకులు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల భాస్కర్‌రెడ్డి ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## తమ్ముడు గృహప్రవేశంలో ఆశీర్వాదాలందించిన దద్దాల నారాయణ




**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
ఒంగోలు విరాట్‌నగర్‌లో తన తమ్ముడు నిర్మించుకున్న నూతన గృహప్రవేశ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన తమ్ముడు దద్దాల మల్లిఖార్జున – సుజాత దంపతులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలుపుతూ, వారిని ఆశీర్వదించారు. ఈ కొత్త ఇంటిలో ఎల్లవేళలా సుఖసంతోషాలు వెల్లి విరియాలని, ఐశ్వర్యం, ఆనందం, ప్రేమ, ఆప్యాయతలు ఎల్లప్పుడూ వెన్నంటి ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో దద్దాల రాములు, దద్దాలకుటుంబసభ్యులు, సైకం ఏడుకొండలురెడ్డి, నాలి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

## శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఎన్నికైన దేవకిని సన్మానించిన ఆర్యవైశ్య సంఘం



**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఎంపికైన ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లుని ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో జలదంకి వెంకటకృష్ణారావు, చీఫ్ ఆర్గనైజర్ జెమిని నాగేశ్వరరావు(మల్లి), యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఒగ్గు ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షుడు అచ్యుత సత్యం, అచ్యుత ప్రకాష్, చల్లా లక్ష్మీనారాయణ, చాటకొండ సురేష్, ఆరవేటి రమణయ్య తదితరులు పాల్గొని అభినందనలు భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు.

## కనిగిరి మండలం ఎడవల్లిలో పేకాట దందాపై పోలీసుల దాడి - 14 మంది అరెస్టు



**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
కనిగిరి మండలం ఎడవల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న 14 మందిని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో ఎస్సై టి.శ్రీరామ్ సిబ్బందితో కలిసి ఈ దాడి నిర్వహించారు. దాడిలో 11,470 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని, అరెస్టైన వారిని కనిగిరి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పలు కార్యక్రమాలలో వైసిపి ఇన్‌చార్జి




**కొరిశపాడు , అక్టోబరు 5, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ ఆదివారం మండలంలో పర్యటించారు. ముందుగా దైవాలరావూరులో ఇటీవల వివాహం జరుపుకున్న నూతన దంపతులను నరేష్,మహాలక్ష్మిలను ఆశీర్వదించి, అశోక్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మేదరమెట్లలోని కళ్యాణమండపంలో ఆర్టీసి ఉద్యోగి అల్లడి సుబ్బారావు ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమానికి డాక్టర్ అశోక్ కుమార్ హాజరై సుబ్బారావు సేవలను కొనియాడి వారి దంపతులను సత్కరించి, అభినందించారు. ఆయన వెంట మండలంలోని వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు వున్నారు.

# పుట్టిన రోజు వేడుకలలో వైసిపి ఇన్‌చార్జి



**అద్దంకి,(జె.పంగులూరు) అక్టోబరు 5, ప్రభాతవార్త**
జె.పంగులూరు మండలం రేణింగవరం గ్రామంలో వైసిపి ఎస్‌సిసెల్ మండల అధ్యక్షులు మట్టకొయ మహేష్ కుమార్ సోదరి గ్రేస్ పుట్టిన రోజు వేడుకలకు అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యాసరచన, డిబేట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేత




**దర్శి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
జనవిజ్ఞాన వేదిక అభ్యుదయ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలం శంకరాపురం ప్రాథమిక పాఠశాల నందు ఆదివారం వివిధ పాఠశాలలు, వివిధ తరగతుల ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థిని, విద్యార్థులకు గురజాడ అప్పారావు, గుర్రం జాషువా మహాత్మగాంధీ వారి మీద వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం పోటీలు పెట్టి విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేయడమైంది. జనవిజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయులు తంగ శ్రీనివాసరావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఏర్పాటు చేసే స్టడీ సర్కిల్స్‌లో విద్యార్థిని, విద్యార్థులు విద్యలో సామాజికపరమైన క్రిటికల్ థింకింగ్ చైతన్యవంతమయి గొప్ప వ్యక్తులుగా ఎదగాలని శ్రీనివాసరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా ఎన్విరాన్మెంటల్ కన్వీనర్ మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ బాల బాలికలు బాల్యం నుండే మంచి అలవాట్లు నేర్చుకోవాలని ప్రశ్నించే తత్వం, ధైర్యం కలిగి పట్టుదలతో చదువుకొని ప్రతి ఒక్కరూ వారి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. గంగినేని అనుదీప్ ఈ రోజు బాలికలకు బహుమతులకు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ స్టడీ సర్కిల్ బాధ్యులు గాలి వెంకటేశ్వర్లు(ఎల్లయ్య), ప్రజా నాట్యమండలి సభ్యులు బొమ్ముతోటి రాజా రమేష్, ఉపాధ్యాయులు అద్దంకి లేవి ప్రసాద్, గంగినేని అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో దంచికొట్టిన వాన

**ఒంగోలు, ప్రభాతవార్త**
ఒంగోలులో ఆదివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. గత రెండు రోజులుగా తీవ్ర వేడి గాలులు వీస్తున్న నేపధ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై చినుకులు నేలరాలడంతో వేడిగాలుల నుండి నగర వాసులకు ఉపశమనం లభించింది. అయితే ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నందున ప్రజలు జాగ్రత్త వహించాలని అధికారులు సూచించారు.

## శ్రీ అభయాంజనేయస్వామి సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యారవ శ్రీనివాసులు

### - బొల్లా నరసింహారావు



**పామూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
పామూరు మండలం తూర్పు కట్టకిందపల్లి గ్రామంలోఆదివారం జరిగిన శ్రీ అభయాంజనేయస్వామి సంప్రోక్షణ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు దుశ్శాలువాతో సన్మానించి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, టౌన్ అధ్యక్షులు అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**పామూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌కు అత్యంత సన్నిహితులు బొడ్డు వెంకటేశ్వరరావు మేనల్లుడు, పందిళ్ళ తిరుపతయ్య వెంకట సుబ్బమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి వెంకుసా, ఇస్కపల్లి గ్రామస్తులు పెన్నా సుబ్బారావు, సుబ్బలక్ష్మీ దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి నవ్యల వివాహ వేడుకలు గండిపాలెం గ్రామంలో ఆదివారం ఉదయం 4గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్, దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు సుధాకర్, బొడ్డు పెద్దదానమయ్య, బొడ్డు చిన్నదానమయ్య, బొడ్డు రవి, చెనికల మాధవరావు, బొడ్డు రవి(బెంగుళూరు), నాగం నాగరాజు, బొడ్డు తిరుపతిరావు, పసల రమణయ్య, మంచాల బాలు, అంజిబాబు, పందిళ్ళ వారి కుటుంబ సభ్యులు, పెన్నా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులతో ఆశీర్వదించారు.

# పోలీసుల తీవ్ర, ప్రతిఘటనల మధ్య

## అద్దంకికి చేరుకున్న వైసిపి కేడర్





**అద్దంకి , అక్టోబరు 5 ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి అటు నూతన ఇన్‌చార్జి, ఇటు పార్టీ కేడర్ అద్దంకికి తరలి వచ్చే విషయంలో ఎన్ని ప్రతి ఘటనలు, నిర్బంధాలు, ఎదురైనా అటు పార్టీ సీనియర్ నేతలుగాని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అశోక్‌కుమార్ గాని, నియోజకవర్గంలోని పార్టీ కేడర్ గాని, మొక్కవోని ధైర్యంతో అద్దంకి సమావేశానికి చేరుకున్నారు. ర్యాలీకి, ఊరేగింపులకు, అనుమతులు లేవనే సాకుతో పోలీసులు పిడుగురాళ్ళ నుండి బయలు దేరిన డాక్టర్ అశోక్‌కుమార్‌కు సంతమాగులూరు మండలం, పుట్టావారిపాలెం జంక్షన్ నుండి అద్దంకి చేరుకునే వరకు, అడుగడుగన ఆటంకాలు, అడ్డంకులు సృష్టించిన ధైర్యంగా ముందుకు సాగారు. ఉదయం 11.30గంటలకు అద్దరోడ్డు జంక్షన్‌కు చేరుకున్న అశోక్‌కు అద్దంకికి చేరుకోవడానికి మధ్యాహ్నం 3.30గంటలయింది. అంటే సుమారు 38కిలోమీటర్ల నార్కెట్‌పల్లి, మేదరమెట్ల రాష్ట్ర రహదారిపై ప్రయానించడానికి నాలుగు గంటల సమయం పట్టింది. ర్యాలీకి అనుమతి లేదనే, సాకుతో రాష్ట్ర రహదారిపై బ్యారికెట్లు, ఏకకంగా, మట్టి ట్రాక్టర్లు అడ్డుపెట్టి అడ్డుకున్నారని, స్వయంగా నరసరావుపేట మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సభావేదిక నుండి పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఇక అద్దంకి పట్టణంలోని జాతీయ నేతల విగ్రహాలకు పూలమాలలు వేసేందుకు కూడ పట్టణంలోకి ప్రవేశించకుండా, నూతన ఇన్‌చార్జి చింతలపూడి అశోక్‌కుమార్‌ను బ్యారికెట్లు అడ్డుపెట్టి పోలీసు వలయాన్ని ఏర్పాటు చేసి, పట్టణంలోకి ప్రవేశించనీయలేదు. వారు సింగరకొండ నుండి అద్దంకికి బయలు దేరిన చింతలపూడి ఎన్‌టిఆర్ నగర్ సమీపంలో వెనుదిరిగి సమావేశం జరిగే కళ్యాణమండపానికి చేరుకున్నారు. రాష్ట్ర రహదారిపై అడుగడుగున అడ్డంకులు సృష్టించినా, ఎట్టకేలకు వైసిపి నాయకులు, కేడర్ నిర్భందం మధ్య రెట్టించిన ఉత్సహంతో సమావేశానికి హాజరు అయ్యారు. అయితే అనుమతులు లేవని సాకుతో వైసిపి వారి వాహనాలను అడ్డుకోవడంపై పోలీసుల తీరుపట్ల ఆపార్టీ నేతలు, కేడర్ మాటలలోవిమర్శలు చోటు చేసుకున్నాయి. అయితే ఇంతకు ముందు ఎన్నడూ అద్దంకి నియోజకవర్గంలో పరిస్థితులు ఎన్నడూ తలెత్తలేదని వైసిపి కేడర్ చర్చించుకుంటున్నారు.

## శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల ప్రెసిడెంట్ దేవకి వెంకటేశ్వర్లుని సన్మానించిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు



**దర్శి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు వాసవి సత్ర సముదాయాల ప్రెసిడెంట్ దేవకి వెంకటేశ్వర్లుని శ్రీశైలంలో సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించడం జరిగింది. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో జలదంకి వెంకటకృష్ణారావు, చీఫ్ ఆర్గనైజర్ జెమిని నాగేశ్వరరావు, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ శింగంశెట్టి మల్లిఖార్జునరావు(మల్లి), యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఒగ్గు ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షుడు అచ్యుత సత్యం, అచ్యుత ప్రకాష్, చల్లా లక్ష్మీ నారాయణ, చాటకొండ సురేష్, ఆరవేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గవరపు నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
చిలకలూరిపేట పట్టణంలోని పత్తిపాటి గార్డెన్స్ నందు ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త బొగ్గవరపు అంకమ్మరావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావుని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.


## మాజీ మంత్రి ఆదిమూలపుని పరామర్శించిన దర్శి ఎమ్మెల్యే,

### జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



**దర్శి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
ఇటీవల స్వల్ప అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని తన నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని ఆదివారం పరామర్శించిన దర్శి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా అనారోగ్యానికి గల కారణాలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు,అక్టోబర్ 5, ప్రభాతవార్త**
అక్టోబర్ 5మండలం లోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామం లో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయలక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వరశర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలుజిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఈవో .వాసబాబు, ఆర్‌ఏ కాటూరి ప్రసాదు, సిబ్బంది పర్యవేక్షించారు.

# మానవతా విలువల ప్రతిబింబంగా

## చింతలచెరువు జన్మదిన వేడుకలు






**కనిగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్‌బోర్డు సభ్యులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి 61వ జన్మదిన వేడుకలు ఆదివారం కనిగిరిలో వైభవంగా జరిగాయి. ఆయన ఆఫీసు ప్రాంగణంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే సత్యనారాయణరెడ్డిని పలువురు స్థానిక నాయకులు ఈ సందర్భంగా అభినందించారు. ఈ వేడుకలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు పెరుగు మురళీకృష్ణ యాదవ్, తురకపల్లి సర్పంచ్ మారంరెడ్డి రవీంద్రరెడ్డి, యేరువారిపల్లి మాజీఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, మాజీ అంజుమాన్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్, కేతు రమేష్‌రెడ్డి, పుట్లూరి రవీంద్రరెడ్డి, వెంకటరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, కే.సుబ్బారెడ్డి, రంధీర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, లుకాని మురళి యాదవ్, బద్దల వేణుగోపాల్, కరిముల్లా, ఖాశీం, అచ్చాల శ్రీనివాసరెడ్డి, ఫణీంద్ర, అంజి, అమర్నాథ్‌రెడ్డి(నాని), నిరీక్షన్, అనిల్, సునీల్, దేవిడ్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**సేవా దినంగా పుట్టినరోజు :**
సత్యనారాయణరెడ్డి తన జన్మదినాన్ని సేవా దినంగా మార్చుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీలకు, బాలింతలకు, అనాధలకు పండ్లు, ఆహారం పంపిణీ చేశారు. గార్లపేట రోడ్డులోని వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, ఆహారం అందజేస్తూ మానవతా విలువలను చాటారు. సామాజిక సేవతో పాటు పార్టీ బలోపేతంలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చింతలచెరువు సత్యనారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పీసీఆర్, పీఓఏ యాక్ట్ డివిఎంసీ సభ్యునిగా వేము భగవాన్ దాస్






**చీరాల టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉండే(పీసీఆర్) పౌర హక్కుల సంరక్షణ చట్టం,(పీవోఏ), ఎస్సీ, ఎస్టీ అత్యాచార నివారణ చట్టం కమిటీకి బాపట్ల జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యునిగా దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్ దాస్, దాసరి ఇమ్మానియేల్, రాజాసల్మాన్, లూథర్ శాస్త్రి ఎంపిక అయినట్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిటీ సభ్యులుగా ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారని, అదే విధంగా మొదటి సమావేశాన్ని కూడా నిర్వహించారని తెలిపారు. కమిటీ సభ్యులుగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ జిల్లా కలెక్టర్, ఎస్పీల సమక్షంలో జిల్లా అధికారులతో మూడు నెలలకు ఒక సారి సమావేశమై దళిత గిరిజనుల అట్రాసిటీ కేసుల గురించి పౌర హక్కుల సంరక్షణ గురించి చర్చిస్తుందని తెలిపారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు ఉంటుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇప్పటికే జిల్లాలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కొరకు పని చేయడం జరుగుతుందని, ఈ కమిటీ సభ్యునిగా ఉండడం ద్వారా మరింత మెరుగైన సేవలు అంకితభావంతో చేయడానికి అవకాశం లభించిందని వారు మీడియాకు తెలిపారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి - మేరుగ




**నాగులుప్పలపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామ పంచాయతీలో ఆదివారం బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మేరుగ నాగార్జున హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తెలియపరిచే క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేరుగ మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడు మండల పార్టీ అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ, నాగులుప్పలపాడు ఎంపీపీ నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కందుల దానియేలు, జిల్లా వైఎస్సార్‌సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపిరెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన

### కొమరిగిరి వెంకట ప్రసాద్‌ని సన్మానించిన యానాది సంఘ నాయకులు



**చీరాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
ఈ నెల 4న జిల్లా కలెక్టర్ బాపట్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులుగా వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ, రావూరిపేటకి చెందిన కొమరగిరి వెంకటప్రసాద్‌కి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఆదివారం యానాది(గిరిజన) యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏందేటి వెంకట సుబ్బయ్య, గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు, బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్, ప్రధాన కార్యదర్శి గంధళ్ళ నరేష్, వేటపాలెం మండల సభ్యులు కొమరగిరి వెంకట ప్రసాద్ ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యానాదుల సమస్యలు పరిష్కారం కొరకు తగిన సహకారం అందించాలని కోరటం జరిగింది.

# శ్రీవారి భక్తులపై జిఎస్‌టి భారం తగ్గింపు!

## మారనున్న గదుల అద్దె సుంకం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కేంద్రప్రభుత్వం తీసుకున్న జిఎస్‌టి స్లాబ్స్ తగ్గింపు అమలులోకి రావడంతో దాని ప్రభావం ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం వసతి కల్పన విభాగంలో కూడా భక్తులపై అద్దెలు సుంకం భారం తగ్గనుంది. ఇప్పటికే అద్దె గదుల విషయంలో తడిసిమోపెడవుతున్న భారం భక్తులపై పడకుండా తగ్గించాలని టిటిడి నిర్ణయం తీసుకుంది. దీనివల్ల భక్తులకు కేటాయిస్తున్న గదుల అద్దె సుంకం తగ్గనుంది. ఈ విషయాన్ని ఇప్పటికే టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ గత శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ వెల్లడించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంకోసం దేశవిదేశాల నుండి తిరుమలకు రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. కొండపై ఉన్న పరిస్థితుల్లో 30వేలమందినుండి 40వేలమంది వరకు భక్తులకు మాత్రమే వసతి సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. ఇంకా చాలావరకు కాటేజీలు, విశ్రాంతి గృహాలు ఆధు నీకరణ, పునఃనిర్మాణం పనులు సాగుతున్నాయి. ఇప్పటి పరిస్థితుల్లో తిరుమలలో 7,300 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పద్మా వతి విచారణ కార్యాలయం పరిధిలో ప్రము ఖులు, ముఖ్యులు బసచేసే విధంగా 750గ దులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో ఆరువేల వరకు గదులు ఉన్నాయి. సిఆర్ఓ, ఎంబిసి విచారణ కార్యాలయాల పరిధిలో 50 రూపాయల అద్దె గదుల నుండి వెయ్యిరూపాయలు, 1,800రూపాయల వరకు అద్దె గదులు కేటాయింపు జరుగుతుంది. వీటన్నిటిపై గత మూడేళ్ళుగా భక్తులకు ఐదుశాతం జిఎస్‌టి భారం చెల్లించాల్సి వచ్చింది. తాజాగా కేంద్రం జిఎస్‌టి కొన్ని రకాల వస్తువులు, ప్రజలు వినియోగించుకునే పలు రకాల వాటిపై తగ్గించడంతో ఆ ప్రభావం తిరుమల, తిరుపతిలో టిటిడి వసతి గృహాల గదుల అద్దెలపై చూపుతుంది.

గదుల కోసం వసూలు చేస్తున్న అద్దెలపైన జిఎస్‌టిని తగ్గిస్తున్నట్లు ఇఒ సింఘాల్ కీలక ప్రకటన చేయడంతో సామా న్యభక్తుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అద్దెగ దులపై పన్నులను తగ్గిస్తున్నట్లు టిటిడి తెలి పింది. దీనివల్ల భక్తులు చెల్లించే గదుల అద్దెలు తగ్గాయి. ఇదే సమయంలో భక్తుల నుండి ఎక్కు వగా వస్తున్న విజ్ఞప్తుల మేరకు సాధ్యమైనంత వరకు నిరీక్షణ లేకుండా కేటా యించేలా చూడనున్నారు. వసతి కల్పనవిభాగం ఇప్పటికే రెండువందల శాతం గదుల ఆక్యుపెన్సీ రేటును కూడా సాధించింది. ఇదేగాక టిటిడి తిరుమలలో మూడునాలుగు విశ్రాంతి గృహాలు, కాటేజీలు ఆధునీకరించే పనులు మొద లుపెట్టింది. సామా న్యభక్తులకు వసతి కల్పిం చేందుకు వీలుగా కేంద్రీయ విచారణ కార్యాల యం(సిఆర్ఓ)ను ఆధునీకరించే పనులు కూడా చేపట్టనుంది. 50రూపాయలు, 100 రూపాయలు అద్దెగదులు పూర్తిగా సామాన్యభక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పిహెచ్‌సి వైద్యుల డిమాండ్లు పరిష్కరిస్తాం

## స్వస్థ్ నారీ శిబిరాల్లో 57.11 లక్షల మందికి ఉచిత వైద్య పరీక్షలు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పిహెచ్‌సీ వైద్యుల డిమాండ్లు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని గురించి సిఎం చంద్రబాబుతో చర్చిస్తామని వైద్యారోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. వెంటనే విధుల్లో చేరాలని వారిని కోరారు. ఈ మేరకు మంగళగిరి లోని తన క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్,ప్రజారోగ్య శాఖ సంచాలకురాలు డాక్టర్ పద్మావతి,వైద్యవిద్య డైరెక్టర్ డాక్టర్ రఘునందన్‌లతో శనివారం రాత్రి అత్యవసరంగా సమావేశ మయ్యారు. 'ఇన్ సర్వీస్ కోటా డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది. టైంబౌండ్ పదోన్నతులు,ట్రైబల్ ఎలవెన్స్,నోషనల్ ఇంక్రిమెంట్ల గురించి చర్చించి,ప్రభుత్వానికి సిఫార్సు చేసేందుకు ఇప్పటికే కమిటీ వేశామని సత్యకుమార్ యాదవ్ తెలిపారు.తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పిహెచ్‌సి వైద్యులు గత నెల 28 నుంచి ఆందోళన చేస్తున్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 17 నుంచి ఈ నెల 2 వరకు నిర్వహించిన స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' వైద్య శిబిరాల్లో 57.11 లక్షల మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 26 జిల్లాల్లో నిర్వహించిన 25,192 వైద్య శిబిరాల్లో మహిళలు, పిల్లలు, వైద్య సేవలు పొందారని మంత్రి పేర్కొన్నారు. 'ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం' నినా దంతో ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ వ్యాప్తంగా ఏక కాలంలో నిర్వహించిన శిబిరాలతో ప్రజలకు మేలు జరిగిం దన్నారు.రాష్ట్రంలోని 12.01 లక్షల మందికి బీపీ నిర్ధారణ పరీక్షలు, 11.42 లక్షల మందికి మధుమేహ, 9.70 లక్షల మందికి హిమోగ్లోబిన్, 2.69 లక్షల మందికి టీబీ, 37,561 మందికి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. 83,541 మంది పిల్లలకు టీకాలు వేశారని, 10,225 మంది రక్తదానం చేశారని చెప్పారు. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' (పీఎంజేఏవై),ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ఏబీడీఎం) కార్డులు 1.73 లక్షల మందికి పంపిణీ చేశారని వెల్లడించారు. అత్యధికంగా 3,603 శిబిరాలతో అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ స్థానంలో, 3,237 శిబిరాలతో పశ్చిమ గోదావరి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచాయని వివరించారు.

# శిశు గృహంలో పసికందు మృతి

## విచారణకు ఆదేశించిన మంత్రి సంధ్యారాణి

**విజయవాడ, అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం ఐసీడీఎస్ శిశుగృహంలో పసికందు మృతిపై మంత్రి సంధ్యారాణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆమె విచారణకు ఆదేశించారు. సిబ్బంది మధ్య వివాదాలతో బిడ్డకు పాలు పట్టకపోవడమే మృతికి కారణమని ఆరోపణలున్నాయి. మరో వైపు సంబంధిత అధికారులు పసిబిడ్డ మృతికి అనారోగ్యమే కారణమని చెబుతున్నారు. ఘటనపై ఐసీడీఎస్ ఉన్నతాధికారులు విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని మంత్రి సంధ్యారాణి ఆదేశించారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# గిరిజన విద్యార్థినుల మరణాలపై సమగ్ర దర్యాప్తు చేయండి: ఎస్‌ఎఫ్‌ఐ

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినుల మరణాలను అరికట్టాలని, విద్యార్థినుల అనారోగ్యానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్నకుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పువ్వల అంజలి, తోయక కల్పన అనారోగ్యంతో మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యానికి గురైన 120 మంది విద్యార్థినులకు విశాఖపట్నంలో వైద్యం అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా వసతిగృహం లేకపోవడం, ఆరోగ్యంపై దృష్టి సారించేందుకు ఎఎన్‌ఎంలు లేకపోవడం ప్రధాన కారణమని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచక పోవడం వల్ల సరైన పౌష్టిక ఆహారం అందక పోవడమే విద్యార్థుల అనారోగ్యానికి కారణమని తెలిపారు. ఇది ప్రభుత్వ అసమర్థతేనని విమర్శించారు. ప్రతియేటా గిరిజన విద్యార్థులు మరణిస్తుంటే ప్రభుత్వానికి పట్టదా? అని ప్రశ్నించారు. ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే అదనపు వసతిగృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్‌ఎం లను నియమిస్తామని ఎన్నికలకు ముందు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి హామీ ఇచ్చారని, తక్షణమే ఈ హామీని అమలు చేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# మన సంస్కృతిని పరిరక్షించేది మాతృభాషే..

## 'సదాస్మరామి' పుస్తకావిష్కరణ సభలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్



'సదాస్మరామి' పుస్తకావిష్కరిస్తున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్,మండలి బుద్ధప్రసాద్,

**విజయవాడ, అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** మన సంస్కృతిని కాపాడేది మన మాతృభాష మాత్రమే, అమ్మ భాషను గౌరవించేవారే నిజమైన సాహితీ మిత్రులు అని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. గుంటూరులోని భారతీయ విద్యాభవన్ బొమ్మిడాల కృష్ణమూర్తి ఆడిటోరియంలో జరిగిన 'సదాస్మరామి' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ సదాస్మరామి పుస్తకంలో రచయిత మండలి బుద్ధప్రసాద్ 39 మంది సాహితీ ఉద్దండుల వివరాలను ప్రస్తావించారన్నారు. అడవి బాపిరాజు నుంచి సుసర్ల దక్షిణామూర్తి వరకు, రాపాక ఏకాంబరాచార్యుల వైశిష్ట్యం నుంచి యద్దనపూడి సులోచనారాణి నవలా ప్రస్థానం వరకు సవివరంగా తెలిపారన్నారు. 'తెలుగు భాష చాలా గొప్పది.మనం తెలుగువారిలా పుట్టినందుకు గర్వించాలి. అలాంటి భాష నశిస్తే జాతి నశిస్తుందని గుర్తెరగాలన్నారు. కులమతాలు,ప్రాంతీయ విభేదాలు,పక్కన పెట్టి జాతి వైభవానికి కృషి చేయాలని పుస్తక రచయిత,అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మద్రాసులో ఏ ఉద్యమం జరిగినా తెలుగు నాయకుల పాత్ర స్పష్టంగా ఉందని,వారి గురించి జాతీయ స్థాయిలో చెప్పుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిల్చిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఛైర్మన్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, వీవీఐటీ విశ్వవిద్యాలయం పబ్లికేషన్ డివిజన్ సమన్వయకర్త మోదుగుల రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాతపద్ధతిలోనే అంగప్రదక్షిణ టోకెన్లు

## విడుదల దిశగా టిటిడి పునరాలోచన



**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** వందలసంఖ్యలో భక్తుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తిరుమలతిరుపతిదేవస్థానం అధికారులు అంగప్రదక్షిణ టోకెన్లు విడుదల విషయంపై మళ్ళీ పునరాలోచనలో పడింది. ఇప్పటికే అంగప్రదక్షిణ టోకెన్లు జారీని ఆఫ్‌లైన్‌లో తిరుమలలోని కౌంటర్లకు స్వస్తిపలికి పూర్తిగా ఆన్‌లైన్ చేసిన విషయం విదితమే. ఆన్‌లైన్‌లో రోజువారీగా 750 అంగప్రదక్షిణ టోకెన్లు ఉచితంగా భక్తులకు మూడునెలల ముందుగానే విడుదల చేస్తోంది. ఒక్క శుక్రవారం రోజు మినహాయించి వారంలో అన్ని రోజులు వేకువజామున 1.30గంటలకు అంగప్రదక్షిణ భక్తులకు అవకాశం కల్పించారు. అయితే ఇటీవల కొందరు టిటిడి అధికారులు తీసుకున్న నిర్ణయంతో అంగప్రదక్షిణ టోకెన్లు కూడా ఆన్‌లైన్‌లో ముందువచ్చిన వారికి ముందు అన్నట్లుగాక లక్కీడిప్ విధానం అమలులోకి తీసుకువచ్చారు. ఈ విధానం వల్ల టోకెన్లు మూడునెలల ముందుగానే ఆన్‌లైన్‌లో లక్కీడిప్ విధానం ద్వారా గతనెల 18వతేదీ నుండి విడుదలవుతున్నాయి. భక్తులు తిరిగి ఈ సేవ పొందేందుకు 90రోజులు గడువు ఉండేది. కొత్తవిధానంతో 180రోజులకు పొడిగించారు. అయితే ఈ విధానం వల్ల సామాన్యభక్తులు చాలావరకు ఇబ్బందులు పడుతున్నారని, టోకెన్లు అందుకోలేకపోతున్నామనే అసంతృప్తిని ఫిర్యాదుల రూపంలో టిటిడి డయల్ యువర్ ఇఒకు తెలియజేశారు. లక్కీడిప్‌ద్వారా అంగప్రదక్షిణ టోకెన్లు కేటాయింపు విధానాన్ని పునఃపరిశీలించాలని భక్తులు కోరారు. పాతపద్ధతిని అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. అందిన సూచనలు, అభ్యర్థనలను పరిగణనలోనికి తీసుకుని పాతవిధానంలోనే తిరిగి అంగప్రదక్షిణ టోకెన్లు జారీచేస్తామని హామీ ఇచ్చారు. భక్తుల నుండి అందుతున్న సూచనలు, అభిప్రాయాల ఆధారంగానే వారికి సౌకర్యవంతంగా నిర్ణయాలు తీసుకుంటామని ఇఒ స్పష్టం చేయడంతో అంగప్రదక్షిణ టోకెన్లు జారీని ఈనెలలో పాతవిధానంలోనే కేటాయించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గతంలో ఒక్కశనివారం రోజుకు మాత్రం స్థానిక భక్తులకు 300 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసే విధానంపై కూడా ఇఒ పున:సమీక్షించే అవకాశం లేకపోలేదు. ఆపదమొక్కుల వాడు తిరుమల ఏడుకొండలస్వామికి ఎంతో భక్తితో భక్తులు చెల్లించుకునే మొక్కుల్లో వేకువజామున చేపట్టే అంగప్రదక్షిణ కూడా ఎంతో పవిత్రమైంది. కాగా రానున్న 2026 జనవరినెలకు సంబంధించి అంగప్రదక్షిణ టోకెన్లకోసం పాత విధానంలోనే విడుదల చేయనున్నారనేది స్పష్టమైంది. శుక్రవారం మినహా మిగిలిన అన్ని రోజులు 750 టోకెన్లు ,శనివారం మాత్రం ఆన్‌లైన్‌లో 500 టోకెన్లు జారీచేయడం జరుగుతోంది.



# రేపు దత్తమందిరంలో ఆశ్వయుజపౌర్ణమి చండీహోమం

**తిరుపతి,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** దసరా ముగిసిన తరువాత ఆశ్వయుజ పౌర్ణమి ఘడియల్లో మొగిలిచెర్ల దత్తాత్రేయమందిరంలో ఛండీహోమం జరిపిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ హోమంకు ఎంతో విశిష్టత వుందని, దత్తాత్రేయ మందిరానికి వచ్చి ఈ ఛండీ హోమంలో ప్రత్యక్షంగా పాల్గొనేవారు 7వతేదీ మంగళవారం ఉదయం నెల్లూరుజిల్లా కందుకూరు మీదుగా లింగసముద్రం మండలం మొగిలిచెర్ల గ్రామంలోని మందిరంకు 8గంటలకు ఆలయంకు రావాలని, పరోక్షంగా పాల్గొనదల చిన భక్తులు 9908973699, 9440266380 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# తల్లిని చంపిన కసాయి

## అతి ప్రేమే కొంప ముంచిందా.. సరిలేని మానసిక స్థితి..



లక్ష్మీదేవి(ఫైల్)

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లో తల్లిని కన్న కొడుకే దారుణంగా హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మీదేవి (దివ్యాంగురాలు) దంపతులకు ఒక్క గానొక్క కుమారుడు ఉన్నాడు. లక్ష్మీదేవి స్థానిక ఈశ్వర్‌రెడ్డినగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. కుమారుడు యశ్వంత్‌రెడ్డిని గారాబంగా పెంచుకున్నారు. ఉద్యోగ వేటలో హైదరాబాదులో 4సంవత్సరాలు పాటు ఉన్నాడు. తల్లి పంపించే డబ్బులతో అక్కడే ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే అక్కడ స్నేహితుల సలహాలతో సినీ హీరోగా మారాలనే ఉద్దేశంతో ఆ ప్రయత్నాలు కూడా చేయడం జరిగింది. పండగలు, పెళ్లిళ్ల ఇతర కార్యక్రమాలకు ఇంటికి రావాలని తల్లిదండ్రులు కోరినా వచ్చేవాడు కాదని తెలుస్తోంది. దసరాకు ఇంటికి రావాలని తల్లిదండ్రులు కోరారు. అయితే కుమారుడు అందుకు నిరాకరించి రాలేదు. అయితే ఈనెల ఇవ్వాల్సిన డబ్బులు తల్లిదండ్రులు పంపించకపోవడంతో ఆదివారం తెల్లవారుజామునే ఇంటికి చేరుకుని డబ్బులు పంపించలేదని తల్లిదండ్రులతో గొడవ పెట్టుకున్నాడు. తల్లి మందలించడంతో అది మనసులో ఉంచుకొని తండ్రి బాత్‌రూంలో ఉండడంతో గడియపెట్టి కూరగాయలు కోసుకునే కత్తితో ఆమె గొంతుకోసి దారుణంగా హత్య చేసి బాత్‌రూంలో ఉన్న తండ్రికి అమ్మను హత్య చేశాను చూసుకో వెళ్లి నింపాదిగా చెప్పడం విశేషం. భార్య మృతదేహాన్ని చూసి భర్త బోరున విలపించాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం తెలపడంతో వన్ టౌన్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని యశ్వంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఏదిఏమైనా యశ్వంత్‌రెడ్డిమానసికస్థితి సరిగాలేదని ఉద్యోగం రాకపోవడంతో మనోవేదకు గురైనట్లు తండ్రి తెలిపి కన్నీరు మున్నీరుగా విలపించాడు.

# తిరుమల సమాచారం

## సాయంత్రమే తిరుమలలో వయోవృద్ధుల దర్శనాలు


### పుకార్లునమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి





**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వయోవృద్ధులు, దివ్యాంగులు ,పలురకాల అనారోగ్యాలబారితో ఉన్న భక్తులకు ప్రతిరోజూ సాయంత్రం 3గంటలకు టిటిడి స్వామివారి దర్శనం కల్పిస్తున్న విషయం విదితమే. ఈ దర్శనాలపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పుకార్లను నమ్మొద్దని, రోజుకు వెయ్యిమందికి ముందుగానే జారీచేసిన టోకెన్లప్రకారం ఆలయం వెలుపల దక్షిణమాఢవీధిలో ఉన్న షెడ్డులో కూర్చోబెడుతారు. వీరందరికీ సకల సేవలు అందుతాయి. ఆలయంలోపల ఎక్కడా ఎలాంటి తోపులాట లేకుండా ఈ భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. వీరికి 50రూపాయలు లడ్డూ ఒకటి ఉచితంగా జారీ చేస్తున్నారు. అయితే కొందరు ఈ దర్శనాలపై పుకార్లు ప్రచారం చేస్తుండటంతో ఆదివారం టిటిడి తాజాగా ప్రకటన చేసింది. సామాజిక మాధ్యమాల్లో ప్రసా రమవుతున్న తప్పుడు పుకార్లను నమ్మ వద్దని, భక్తులు సరైన సమాచారానికి "డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.తిరుమల. ఒఆర్‌జి,టిటిదేవ స్థానమ్స్. ఎపి.ఇన్"ను సంప్రదించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.







## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసంలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం ఆనందదాయకమని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో కర్నూలు, హిందూపురం ఎంపిలు బి.నాగరాజు, బికె పార్థసారథి, సినీనటుడు అశోక్ గల్లా, నటి గౌరీప్రియ, దర్శకుడు రఘులు వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకున్నారు.టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం: మంత్రి సవిత



**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** కూటమిప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలుచేస్తున్న సంక్షేమపథకాలు ప్రజలు చూస్తున్నారని, తెలుసుకున్నారని రాష్ట్రమంత్రి సవిత అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇదీ మంచిప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతున్నామని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తమవుతోందని మంత్రి తెలిపారు. అభివృద్ధి ఎజెండాగా సిఎం చంద్రబాబు పాలనసాగుతోందన్నారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన మంత్రి సవిత ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుపతిలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 16నెలల కాలంలో అభివృద్ధిని చూసి వైసిపి నేతలు ఓర్వలేకపోతున్నారని, మూడేళ్ళు కాదు కదా 30 ఏళ్ళ తరువాత కూడా జగన్ అధికారంలోకి రాలేడని సవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కపిలతీర్థంజలాశయం నీటిని సంరక్షిస్తాం

## తిరుపతిని మరింత సుందరంగా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ



**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్ సిటీ, యాత్రాస్థలం తిరుపతినగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది, అవసరమైన చోట్ల నూతనంగా అధునాతన రోడ్లు, డ్రైన్‌లు నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్రమంత్రి పి.నారాయణ తెలిపారు. కపిలతీర్థం జలాశయం నీరు వృధాగా రోడ్లపై.నగరంలోకి రాకుండా సంరక్షించే చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు అమలవుతున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎటువంటి అనుమానాలు వద్దన్నారు. అమరావతి నిర్మాణం పనులు కూడా వేగంగా సాగుతున్నాయన్నారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా స్వామివారు తోడుగా ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఆదివారం ఉదయం అనుచరులతో కలసి మంత్రి నారాయణ తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నేడు సిఎం చంద్రబాబుచే స్వచ్ఛతా అవార్డులు ప్రదానం

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచినసంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు ఈఅవార్డులను ప్రదానం చేయనున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రేపు సాయంత్రం 5 గంటలకునిర్వహించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా వీటిని అందించనున్నారు. మొత్తం 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానంచేయనున్నారు. జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించనున్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు,ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లిజిల్లాచౌడువాడ, ప్రకాశంజిల్లాఆర్‌ఎల్ పురం, కోనసీమలోని లోల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడపజిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె అవార్డులు అందుకోనున్నాయి.

# ఆటో డ్రైవర్లను మోసగించిన ప్రభుత్వం

## 13 లక్షల మందికి హామీ ఇచ్చి, 2.90 లక్షల మందికే పరిమితం: షర్మిల ఆరోపణ

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆటో డ్రైవర్ల సేవలో పథకంపేరిట చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఘరానా మోసం చేసిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుత అమలుకు పొంతన లేదని, ఇది డ్రైవర్లను ఘోరంగా మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. ఖాకీ చొక్కాలు వేసుకుని,ఆటోల్లో తిరిగినట్లు ఫొటోలకు పోజులిచ్చి, వారి కుటుంబాలను ఉద్ధరించినట్లు కాకమ్మ కబుర్లు చెప్పి, డ్రైవర్ అన్నలకు మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ఆటో డ్రైవర్లను మోసగించడంలో గత వైసీపీ ప్రభుత్వానికి, నేడు కూటమి ప్రభుత్వానికి తేడాలేదన్నారు. రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన ప్రతి డ్రైవర్ కి ఏటా 15 వేలు ఇస్తాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఓనర్ కం డ్రైవర్ కింద 2.60 లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర ఇచ్చిందని నాడు మీరు ఎద్దేవా చేశారు. 13లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే 10శాతం మందికి కూడా పథకం దక్కలేదని మండిపడ్డారు. అర్హతలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరిని ఆదుకుంటామని హామీలు ఇచ్చారు. అన్ని మాటలు చెప్పి 15 వేల పథకాన్ని కేవలం 2.90 లక్షల మందికే ఎలా ఇచ్చారు చంద్రబాబు గారూ? అని షర్మిల తన ప్రకటనలో పేర్కొన్నారు.



# దుర్గమ్మ ఆలయంలో కొనసాగుతున్న భవానీల రద్దీ

## జై భవానీ నామస్మరణతో మార్మోగిన బెజవాడ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 5, ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసి మూడవ రోజు కూడా భవానీ మాలధారుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం కూడా పెద్ద ఎత్తున భవానీ మాలదారులు రావడంతో వారికి విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ లు ఆలయ ప్రాంగణమంతా పర్యటిస్తూ ఏర్పాట్లపై పరిశీలన చేస్తూ అధికారులకు సూచనలు చేస్తూ సులభంగా, త్వరితంగా రద్దీ తగ్గే ఏర్పాట్లు చేశారు.

**దుర్గమ్మ వారికి కంప్యూటర్ విరాళం:** దుర్గమ్మవారిని ఆదివారం తెలంగాణ టిడిపి అధికార ప్రతినిథి డా ఎఎస్ రావు తమ కుటుంబసభ్యులతో కలిసి 1 కంప్యూటర్, 2 ప్రింటర్లను (రు.1లక్ష విలువైన) విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరంవారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



కంప్యూటర్ అందించిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

### విజయవాడ ఊర్మిళనగర్‌లో దారుణం..

# పిన్నిని నరికి చంపిన అక్క కుమారుడు

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఊర్మిళనగర్‌లో దారుణం చోటు చేసుకుంది. లేనిపోనివి చెప్పి తన భార్య పుట్టింటికి వెళ్లిపోవడానికి పిన్నే కారణమన్న పగతో ఓ వ్యక్తి ఆమెను అత్యంత పాశవికంగా హత్య చేసాడు. పిన్నిని ఇంటికి తీసుకెళ్లి కాళ్లు, చేతులు, తల నరికేసిన నిందితుడు ఆమె శరీర భాగాలను గోనె సంచుల్లో కట్టి వేర్వేరు ప్రాంతాల్లోని మురికి కాల్వల్లో పడేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడు తనకు తాను పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించలేదు.

# మేఘా కృష్ణారెడ్డికి మాతృవియోగం

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** మేఘా సంస్థ అధినేత కృష్ణారెడ్డికి మాతృవియోగం కలిగింది.ఆయన తల్లి తల్లి విజయలక్ష్మి(76) కన్నుమూసారు.మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా ఎండీగా సుపరిచితులైన పీవీ కృష్ణారెడ్డి తల్లి విజయలక్ష్మి తన కుమారుని ఎదుగుదలలో కీలకంగా వ్యవహరించారు. కృష్ణాజిల్లా పామర్రు పరిధిలోని డోకిపర్రుకు చెందిన విజయలక్ష్మి ఆధ్యాత్మిక,సామాజిక. విద్యా,వైద్య సేవా కార్యక్రమాల్లో కీలకంగా పాల్గొనే వారు.మేఘా ఆధ్వర్యంలో డోకిపర్రులో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించే విషయంలో ఆమె కృష్ణారెడ్డికి ప్రేరణగా నిలిచారు.ఈ ఆలయంలో ప్రతి ఏటా జరిగే కల్యాణోత్సవాలకు సీఎం చంద్రబాబు,మాజీ కేంద్ర మంత్రి చిరంజీవితో సహా ఎందరో ప్రముఖులు హాజరయ్యారు.విజయలక్ష్మి కొంత కాలం నుంచి అనారోగ్యంగా ఉంటున్నట్లు సమాచారం. విజయలక్ష్మి మరణ వార్త తెలియడంతో డోకిపర్రులో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.ఆమె భౌతిక కాయాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శించి నివాళులర్పించారు. విజయలక్ష్మి అంత్యక్రియలు డోకిపర్రులోనే నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విజయలక్ష్మి మృతి పట్ల సీఎం చంద్రబాబుతో సహా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.



విజయలక్ష్మి (ఫైల్)

# సంస్కరణలతోనే ఐటిఐలో తెలుగు విద్యార్థుల ప్రతిభ: మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ విదేశీ కంపెనీ భాగస్వామ్యంతో రాష్ట్రం లోని విద్యార్థుల నైపుణ్యాల్ని పెంచుతామని విద్య,ఐటీ శాఖల మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విద్యారంగంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగానే ఐటీఐ పరీక్షలో (వివిధ ట్రేడ్‌లు)రాష్ట్రానికి చెందిన 17 మంది విద్యార్థులు 'ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు' సాధించారని తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో వారిని అభినందించారు. ఢిల్లీలో నిర్వహించిన 'కౌశల్ దీక్షాంత్ సమారోహ్' వేడుకల్లో ప్రధాని మోడీచేతుల మీదుగా టాపర్ సర్టిఫికెట్లు అందుకున్న పి.మధులత (ఆర్‌అండ్ ఏసీ టెక్నీషియన్),డి.వందన(పెయింటర్ జనరల్), ఎస్.యామినీ వరలక్ష్మి(వుడ్ వర్క్ టెక్నాలజీ)లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**శ్రీశైలం ఆలయానికి సూర్య కన్‌స్ట్రక్షన్స్ మినీ బస్సు విరాళం:** విజయవాడకు చెందిన సూర్య కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ రూ.23 లక్షల విలువైన మినీ బస్సును శ్రీశైలం దేవస్థానానికి విరాళంగా అందచేసింది. ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ చేతుల మీదుగా బస్సు తాళం చెవిని దేవస్థానం అధికారులకు అందచేశారు. భక్తుల సౌకర్యార్థంఈబస్సును వినియోగించ నున్నారు. కార్యక్రమంలో సూర్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ఎం.శ్రీనివాసరావు,20 సూత్రాల అమలు కమిటీ మాజీ చైర్మన్ వై.సాయిబాబు,శ్రీశైలం దేవస్థానం ఏఈఓ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# డీ అడిక్షన్ కేంద్రాల బలోపేతానికి రూ.33.80 కోట్లు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో డీ అడిక్షన్(మత్తు ప్రభావ విమోచన) కేంద్రాల బలోపేతానికి రూ.33.80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. జిల్లా, బోధనాసుపత్రుల్లో గల 21 కేంద్రాల్లో వైద్యపరికరాలు, మందులు, మౌళిక సదుపాయాల కల్పన, సాంకేతిక వ్యవస్థను మెరుగుపరచడం, సిబ్బందికి ప్రోత్సాహకాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ నుంచి ఎక్సైజ్ శాఖకు ప్రతిపా దనలు వెళ్లాయి. 21 కేంద్రాల ద్వారా వ్యసనాల బారిన పడినవారిని ఆ మాదక ద్రవ్యాలు తీసుకోవడంతో పాటు ఇతర వ్యసనాల నుంచి బయటకు తెచ్చి సన్మార్గంలో నడిచే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఇటీవల తెలిపారు. యువత వ్యసనాలకుదూరంగా ఉండాలని, చెడు సహవాసాలు చేయవద్దని, ఆరోగ్య సంరక్షణ, విలువలు ముఖ్యమని పేర్కొన్నారు. ఈ విమోచన కేంద్రాల ద్వారా వ్యసనాలకు గురైనవారికి నిపుణుల ద్వారా చికిత్స, ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశం వ్యసనాలకు గురైనవారికి కొత్త జీవితం ప్రసాదించడమేనని తెలిపారు. 2023-24లో 18147మందిఇన్‌పేషెంట్లు ఉండగా 2024 నుంచి సెప్టెంబర్ 2025నాటికి 22909 మంది ఇన్‌పేషెంట్లుగా సేవలు పొందారని గుర్తు చేశారు.

# పిజి మెడికల్ ఇన్‌సర్వీస్ కోటాలో 20సీట్లు

## రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల డిమాండ్ మేరకు పీజీ ఇన్‌సర్వీస్ కోటాలో 20శాతం సీట్లను ఈ ఏడాదికి క్లినికల్లోని అన్ని విభాగాల్లో కలిపి కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. వైద్యుల టైంబౌండ్ పదోన్నతులు, ట్రైబల్ అలవెన్స్, ఇతర సర్వీస్ వ్యవహారాల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రధాన కార్యాలయంలో ఆందోళనలో ఉన్న పీహెచ్సీ వైద్యుల సంఘం ముఖ్య నేతలతో ఆదివారం వీరపాండియన్ చర్చించారు. "15 సీట్లను క్లినికల్ కేటగిరిలోని అన్ని విభాగాల్లో కలిపి కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మీరు పునఃపరిశీలన చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు 15 కు బదులు 20 సీట్లను పీజీ ఇన్ సర్వీస్ కోటాలో కేటాయించేందుకు అంగీకారం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు వెలువడుతాయి. వెంటనే విధుల్లో చేరాలని కోరుతున్నా అని వీరపాండియన్ సంఘం నేతలకు తెలిపారు. అయితే 20 సీట్లను కేటాయించడాన్ని 2030 వరకు కొనసాగించాలని వైద్యులు పదేపదే డిమాండ్ చేయగా ప్రభుత్వం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని వీరపాండియన్ స్పష్టంచేశారు. సంఘం నేతలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని తాము ఆమోదించడంలేదని, యథావిధిగా ఆందోళనలు కొనసాగిస్తామని చెప్పి, అక్కడి నుంచి నిష్క్రమించారు. వైద్యుల తీరుపట్ల కమిషనర్ వీరపాండియన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. అన్ని కోణాల నుంచి పరిశీలించిన అనంతరమే ప్రభుత్వం 20 సీట్ల కేటాయింపుపై నిర్ణయాన్ని తీసుకుంది. తదుపరి సంవత్సరాల్లో ఈ కోటాను ఎలా అమలుచేయాలన్న దానిపై సమగ్రంగా అధ్యయనం చేసి, విధానపరమైన నిర్ణయాన్ని వచ్చేనెలలోగా తీసుకుంటుందని తెలియచేసినా వైద్యులు పట్టించుకోవడంలేదు. ఈ ఏడాది నవంబరు నుంచి 2027 నవంబరు మధ్య కలిపి 1,089 మంది పీజీలు తిరిగి విధుల్లోనికి వస్తారు. వీరు జిల్లా, ప్రాంతీయ, సామాజిక, బోధనాసుపత్రుల్లో నియామకాలు చేపట్టినప్పుడు స్పెషాల్టీ వైద్యులుగా చేరతారు. అందుకు తగ్గ ఖాళీలు ఉండని పరిస్తితి ఈ పరిస్థితుల్లో ఇన్సర్వీస్ కోటా ఎలా ఉండాలన్న దానిపై చర్చించేందుకు తగిన వ్యవధి అవసరం వైద్యులు అర్థంచేసుకోవాలి.

**103 పోస్టు కంటే ఎక్కువగా..** పీజీ ఇన్ సర్వీస్ కోటా అమలు ఎలా ఉండాలన్నదానిపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ 2025-26 సంవత్సరానికి సంబంధించి బోధానాసుపత్రుల్లో 100 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 3 మాత్రమే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. దీని ప్రకారం 103 పోస్టులకు సంబంధించి మాత్రమే ఇన్ సర్వీస్ కోటా ఈ ఏడాదికి అమలు చేయాలి. కానీ, వైద్యుల సంఘం విజ్ఞప్తి మేరకు ఉదారంగా వ్యవహరించినందున 15శాతం ప్రకారం 196 మందికి ఇన్ సర్వీస్ కోటాలో సీట్లు లభించేవి ఇప్పుడు 20శాతం కు పెంచినందున 258 మంది ప్రయోజనం పొందుతారు. మరోవైపు 2028 నాటికి 330 పోస్టు సర్ప్లస్ అవుతాయి. రోగులకు వైద్య సేవలు అందించడం ముఖ్యమైనందున పోస్టుల భర్తీని జీరో వెకెన్సీ కింద ఎప్పటికప్పుడు చేబడుతున్నాం భవిష్యత్తులో ఖాళీ అయ్యే వైద్యుల పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ఇన్‌సర్వీస్ కోటా ఉండాలని కొద్దికాలం కిందట నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ మేరకు 7 క్లినికల్ స్పెషాల్టీల్లో 15 కోటా కింద సీట్లు భర్తీ చేయాలని తొలుత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే చర్చల సందర్భంగా పీహెచ్సీ వైద్యుల సంఘం విజ్ఞప్తి మేరకు అన్ని స్పెషాల్టీ కోర్సుల్లో 15 సీట్ల భర్తీ చేస్తామని చెప్పాం వారి కోర్కె మేరకు మళ్లీ 15 ను 20 చేస్తామని హామీ ఇచ్చినా వైద్యుల తీరు మారడంలేదు. ఇన్‌సర్వీస్ కోటా అమలుతో ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు సేవలు చేయాలనుకునే డైరెక్ట్ పీజీ వైద్యులకు అవకాశాలు తగ్గుతున్నాయి. వైద్యుల నియామక నోటిఫికేషన్లో ఎక్కడా కూడా ఇన్సర్వీసు కోటా పీజీ సీట్ల గురించి పేర్కొనడంలేదు.

టైం బౌండ్ పదోన్న తులు, ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇంక్రిమెంట్లు గురించి చర్చించి, ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీ వేశామని వీరపాండియన్ వివరించారు.

# మరో రెండు రోజులు వర్షాలు

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని మోస్తరు నుంచి భారీ వర్షాలు వెన్నంటుతున్నాయి.మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది..పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఉత్తరాంధ్ర మొదలుకుని రాయలసీమ వరకూ భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ప్రత్యేకించి ఉత్తరాంధ్రలో వర్షాల తీవ్రత అధికంగా ఉంటోంది. కుంభవృష్టిగా వర్షాలు పడుతున్నాయి. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీకాకుళం, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. మిగతా జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిస్తాయని పేర్కొంది.

భారీ వర్షాల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ అయింది. జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్రలో కుంభవృష్టిగా వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే నాగావళి, వంశధార నదులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పంట పొలాలు నీట మునిగాయి. ఈ భారీ వర్షాల వల్ల వంశధార, నాగావళి నదులకు వరద ప్రవాహం పెరిగింది. అటు ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు వంశధార నదికి వరద ఉధృతితో పోటెత్తుతోంది. గొట్టా బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయింది. నాగావళి కూడా వరద పెరిగే అవకాశం ఉన్నందున ఆయా నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# ఎసిబి కస్టడీకి విద్యుత్ శాఖ మాజీ ఎడిఇ అంబేద్కర్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** వందల కోట్ల రూపాయల అక్రమా స్తుల కేసులో అరెస్టయిన విద్యుత్ శాఖ మాజీ ఏడీఈ అంబేద్కర్‌ను ఎసిబి అధికారులు సోమవారం కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు.

# పాక్ బ్యాటర్లను వణికించిన భారత్ బౌలర్లు

### 88 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఓటమి

### వన్డే వరల్డ్‌కప్‌లో దాయాదిపై భారత్ మహిళా జట్టు విజయం

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా క్రాంతిగౌడ్



**కొలంబో, అక్టోబరు 5:** మహిళల క్రికెట్‌ప్రపంచకప్‌లో ఆరోమ్యాచ్‌లో భారత్ మహిళలజట్టు పాక్ జట్టును చిత్తుగా ఓడించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన భారత్ మహిళలు నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులుచేసారు.తదనంతరం బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు 159 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో 88 పరుగుల తేడాతో భారత్ మహిళాజట్టు విజయం సాధించినట్లయింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా భారత్‌జట్టులో క్రాంతిగౌడ్ ఎంపికయింది. 20 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన గౌడ్‌ను ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికచేసారు. దీనితో మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ జట్టు రెండో విజయం సాధించింది. తొలిపోరులో శ్రీలంకకు షాకిచ్చిన టీమిండియా ఈసారి పాకిస్తాన్‌ను కూడా మట్టికరిపించింది. బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో పోరాడగలిగే స్కోరుచేసిన మహిళాకెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సేన ఆ తర్వాత బ్యాటింగ్‌లో పాక్‌ను చిత్తుచేసింది. క్రాంతి గౌడ్ 20 పరుగులకు మూడు వికెట్లుతస్తే స్నేహ్‌రాణా 38 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసింది. దీప్తిశర్మ 45 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. చివరి వికెట్‌కూడా దీప్తిచేతిలోనే టౌన్ కావడంతో 88 పరుగులతో భారత్‌విజయభేరి మోగించింది. ఈ ఫార్మాట్‌లో చిరకాలప్రత్యర్థిపై 12 విజయాలతో భారత్ జట్టు పైచేయి సాధించింది. తొలి వరల్డ్‌కప్ వేటలో హర్లీన్ డియోల్ 46, రీచాఘోష్ 35 పరుగులు నాటౌట్‌గా నిలిచారు. ఛేదనలో తొలినుంచి తడబడిన పాక్‌జట్టు ఏదశలోను కూడా భారత్‌ను అధిగమించలేకపోయింది. మ్యాచ్‌పై పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనామాట్లాడుతూ 200 పరుగులవద్ద కట్టడిచేయాలనుకున్నామని టాప్ ఐదు స్థానాల్లో స్పెషలిస్టు బ్యాటర్లతో వెళ్లాలని నిర్ణయించుకున్నా కొంత వెనకబడ్డామని ప్రకటించింది. మొత్తంగా చూస్తే 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. సిద్రా అమీన్ 81 పరుగులతో చివరివరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. మిగిలిన బ్యాటర్లుకూడా తక్కువ స్కోరుకే పరిమితం అయ్యారు.

# అడ్డూ అదుపులేని విద్యుత్ చౌర్యం

### తెలంగాణ కరెంటు అధికారుల ఉదాశీనత

### ఎనిమిది నెలల్లోనే 46 వేల కేసులు!

### హైదరాబాద్ సర్కిల్‌లో సంఖ్య 4,194

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల ఉదాశీనత, నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ చౌర్యం పీక్ స్టేజికి చేరుతోంది. దీనిపై అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యుత్ చౌర్యం మరింత పెరుగుతోంది. కొందరు విద్యుత్ ఉద్యోగులతో కుమ్మక్కవుతూ కరెంటును దొంగచాటుగా విని యోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ చౌర్యానికి సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల ఎనిమిది నెలల్లో 46,480 కేసులు నమోదుకావడం విశేషం. రాష్ట్రంలోని యాదాద్రి, సూర్యాపేట, మెదక్, నల్గొండ, మేడ్చల్, సంగారెడ్డి లో విద్యుత్ దొంగతనం ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ మేరకు అధికారులు ప్రతి సర్కిల్‌లో 2,500 కి పైగా కేసులు నమోదు చేస్తు వచ్చారు. అత్యధికంగా నల్గొండలో 3,505 కేసులు ఉన్నారు. ఇలా ఒక్క మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలలోనే 46,480 కేసులను నమోదయ్యాయి. ఇలా గత 2022 నుంచి తెలంగాణలో విద్యుత్ దొంగతనం పై కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 2022 ఏడాదిలో దొంగ కరెంటు వినియోగం 64,245 కేసులు నమోదు కాగా, అది 2023లో 69,064 కేసులు నమోదయ్యాయి. 2024 లో నవంబర్ వరకు 28,536 కేసులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కరెంటు దొంగతనాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఉన్నతాధికారుల వ్యూహాత్మకంగా ముదుకు వెళుతున్నారు. గృహ, గృహేతర, వాణిజ్య, మతపరమైన ప్రదేశాలతో పాటు, పౌల్ట్రీ ఫారాలు, పరిశ్రమలు, కుటీర పరిశ్రమలతో సహా అన్ని రకాల విద్యుత్ వినియోగదారులపై ఉన్నతాధికారులు దృష్టిసారిస్తున్నా, వాటికి కొందరు అధికారులు అడ్డుతగులుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్‌ఎస్పీడీసీఎల్) యాంటీ పవర్ పిల్‌ఫరేజ్ టీముల ద్వారా ఎనిమిది నెలల్లో ట్రాక్ చేయడంతో విద్యుత్ చౌర్యం బయటపడింది. ఈ కేసుల్లో అత్యధికంగా 4,194 కేసులు హైదరాబాద్ సర్కిల్‌లోనే నమోదయ్యాయి. 2024 లో నవంబర్ వరకు 28,536 కేసులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోని పాతబస్తీ, బంజారాహిల్స్, సైబర్ సిటీ, సికింద్రాబాద్ తదితర చోట్ల కూడా ప్రధానంగా మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్ చౌర్యం సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. నివాస ప్రాంగణాల్లో కూడా కరెంటు దొంగతనంగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. సగటున మీటర్ ట్యాపరింగ్ తర్వాత నెల వారీ విద్యుత్ బిల్లుల ద్వారా వచ్చే ఆదాయంలోన సుమారు 150 నుండి 250 శాతం వరకూ తగ్గుదల చోటు చేసుకుంటున్నట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు.

# జమైకాలో పశువుల మేత కొరత నివారణ

### ఇక్రిశాట్‌తో ఒప్పందం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** జమైకాలో పశువుల మేతకు తీవ్ర కొరత ఏర్పడిన దృష్ట్యా ఆదేశంలో దాణాను పెంచేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించనున్నారు. ఇందుకు హైదరాబాద్‌లోని ప్రపంచంలోనే అగ్రగామి డ్రై ల్యాండ్ వ్యవ సాయ సంస్థ ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది సెమీ-అరిడ్ ట్రాపిక్స్ (ఇక్రీశాట్)తో అక్కడి ప్రైవేటు కంపెనీలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. కారికామ్ ప్రైవేట్ సెక్టార్ ఆర్గనైజేషన్ (సిపిఎస్ఒ), సెప్రోడ్ భాగస్వామ్యం ద్వారా జమైకాలో పశువుల మేత కొరతను అధికమిం చేందుకు అవసరమైన ప్రాజెక్టు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకు నేందుకు ఇక్రిశాట్ కు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు పోరాడి సాధిస్తాం

### పోరాటాలకు బిసిలు సిద్ధం కావాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య పిలుపు

### బిసి బిల్లు ఆమోదించడంలో కేంద్రం వెనుకంజ: తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్‌లు దక్కించుకు నేందుకు ఎంత వరకైనా తెగించి పోరాడి సాధిస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్య క్షుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయ పోరాటం, ప్రజా పోరాటం చేస్తామని, ఇందుకు యావత్ బిసి ప్రజానీకం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కోలా జనార్ధన్ అధ్యక్షతన ఆదివారం బిసి సంఘాల-బిసి అఖిల పక్ష ప్రజా ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశం లక్డికాపూల్‌లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్‌లు ఇచ్చినప్పుడు 50 శాతం సీలింగ్ గుర్తుకు రాలేదా ? అని ప్రశ్నించారు. అగ్రకులాల జనభా 6 శాతం ఉంటే పది శాతం రిజర్వేషన్‌లు కల్పించారని, 56 శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తుంటే అగ్రవర్ణాల వారు కోర్టుకు వెళ్ళడం దారుణమన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్‌లు సాధించాలనే కోరికి ప్రతి ఒక్కరి నరనరాల్లో కసి ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టి అమోదం కోసం కేంద్రానికి పంపిందని చెప్పారు. గతంలో తమిళ నాడులో జయలలిత బిసి బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం లో ఉందని గుర్తు చేశారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, వాకిటి శ్రీహరి, గుజ్జ కృష్ణ, బండారు దత్తాత్రేయ, వి.హెచ్, మధుసూదనాచారి, రవిచంద్ర.

ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టి 5 నెలలు గడుస్తున్న కేంద్రం నుంచి ఏలాంటి స్పందన రాలేదన్నారు. ఈ రోజుల్లో బిసిలు ఆనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటే తప్ప ఎమ్మెల్యేలు కూడా కాలేక పోతున్నారని, భవిష్యత్తు తరాలకు ఇలాంటి పరిస్థి తులు రాకుడదని చెప్పారు. ఈ వేదిక భవిష్యత్ తరాలకు బాటలు వేసే వేదికగా కావాలని, ఆ విధంగా కార్యాచరణను రూపొందించాలని మంత్రి కోరారు.

ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజ్యసభసభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మల్కా కొమరయ్య, రాజ్యసభ మాజీసభ్యుడు వి.హను మంతరావు, రాపోలు ఆనంద్‌భాస్కర్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం యాదయ్య యాదవ్, పుట్టా మధు, పలు బిసి సంఘాల నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

6-10Pg9 11_6-10Pg9.qxd 10/5/2025 11:52 PM Page 1



# విజయ్ టివికెతో బిజెపి అవగాహన!

## సంయమనం పాటించాలంటూ సలహా



**చెన్నై, అక్టోబరు 4:** కరూర్ తొక్కిసలాట తర్వాత చిక్కుల్లో పడిన సినీ నటుడు, టివికె అధినేత విజయ్‌ను మచ్చిక చేసుకుని వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు పెట్టుకుని లబ్ధి పొందాలని బిజెపి తహతహలాడుతోంది. ఇందులో భాగంగా కరూర్ ఘటనపై డిఎంకె ప్రభుత్వం టివికేని ఇబ్బంది పెట్టాలని చూస్తే తాము అండగా ఉంటామని బిజెపి సీనియర్ నాయకుడు ఒకరు విజయ్‌కి కబురు పంపించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కరూర్ ఘటనలో డిఎంకెని కూడా బాధ్యురాలిని చేయాలని తాము భావిస్తున్నామని, విజయ్ సంయమనం పాటించాలని ఆ నాయకుడు సూచించినట్లు వారు చెప్పారు. తన భవిష్యత్తు రాజకీయ ర్యాలీలపై సందిగ్ధంలో పడిన విజయ్‌ని తమ దారిలోకి తెచ్చుకుని ప్రజలలో ఆయనకు ఉన్న మాస్ ఇమేజ్ ద్వారా ఎన్నికల లబ్ధి పొందాలన్నది బిజెపి ఆలోచనగా కనిపిస్తోంది. కరూర్‌లో ఇటీవల జరిగిన ఘోర దుర్ఘటనపై శనివారం తీవ్ర విచారం వ్యక్తం చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఈ ఘటనకు ఎవరు బాధ్యులో నిగ్గుతేల్చి, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కరూర్ తొక్కిసలాట ఘటనపై మద్రాసు హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను, చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని ఎక్స్ పోస్టులో స్టాలిన్ తెలిపారు. ఇదిలాఉంటే కరూర్‌లో విజయ్ ర్యాలీ దుర్ఘటనపై బిజెపి నేతలు కొంతమేర తటస్థవైఖరితో ఉండటాన్ని పరిశీలకులు గమనించారు. ఈ సంఘటనను అస్త్రంగా మలుచుకుని తమిళనాడులో టివికెతో అవగాహనకు వచ్చి డిఎంకెను ఓడించాలన్న లక్ష్యంతో బిజెపి అగ్రనేతలున్నట్లు తెలుస్తోంది. ఇందుకు తగినట్లుగానే బిజెపి మాజీ చీఫ్ అన్నామలై వ్యాఖ్యలు కూడా ఇటీవల అదే తరహాలో ఉన్నాయని నాయకులు చెపుతున్నారు. అయితే టివికెనుంచి ఇదే విషయమై ఎలాంటి స్పష్టత రాలేదు. ముందు విచారణ పూర్తి అయి నిర్దోషులుగా వచ్చిన తర్వాతనే ఎలాంటి వ్యాఖ్యలయినా చేయాలని పార్టీ సీనియర్ కేడర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తమిళనాడు బిజెపి ఇంఛార్జ్‌గా నియమితులైన జయ్ పాండా ఈనెల 6న రాష్ట్ర పర్యటనకు రానున్నారు.

ఈ సందర్భంగా తమిళనాడులోని బిజెపి సీనియర్ నేతలు, పదాధికారులతో సమావేశం కానున్నారు. అటు, ఢిల్లీలో ఉన్న తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై.. కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన వివరాలు, దాని రాజకీయ ప్రభావంపై పార్టీ నాయకులకు నివేదిక ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేపై వ్యతిరేకత స్పష్టంగా ఉంటుందని భావిస్తోన్న బీజేపీ విపక్ష ఓట్ల చీలిపోకూడదనే వ్యూహంతో టివికెపై దృష్టి సారిస్తున్నారు.




## దగ్గుమందు తాగి 11 మంది చిన్నారుల మృతి

### చీటీ రాసిన డాక్టరు అరెస్టు

**భోపాల్, అక్టోబరు 5:** మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో 11 మంది చిన్నారుల మృతికి కారణమైన దగ్గుమందు రాసిన డాక్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ తాగిన పక్షంరోజుల్లోనే చిన్నారులు కిడ్నీ ఫెయిల్ అయి మృతిచెందారు. ఈనేపథ్యంలో కాఫ్ సిరప్‌సూచించిన డాక్టర్ ప్రవీణ్‌సోనీని పరాసియా ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ డాక్టర్ అయిన ప్రవీణ్ చింద్వారాలో ప్రైవేట్ క్లినిక్ నడుపుతున్నారు. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి చికిత్స కోసం తన వద్దకు వచ్చిన చిన్నారులకు ఆయన కోల్డ్రిఫ్ సిరప్‌ను సూచించారు. దీంతో 11మంది చిన్నారులు అస్వస్థతకు గురై మరణించారు. ఈ నేపథ్యంలో కోల్డ్రిఫ్‌సిరప్‌అమ్మకాలను మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిషేధించింది. డాక్టర్‌పై కేసునమోదుచేసిన పోలీసులు అదుపులోకి తీసుకుంది. ఆసిరప్‌ను ఉత్పత్తి చేస్తున్న శ్రీసన్ ఫార్మా స్యూటికల్స్‌పై ప్రభుత్వం కేసు నమోదుచేసింది. ఈ డ్రగ్ కిడ్నీలకు హాని కలిగించే విషపూరిత పదార్థాలతో కలుషితమైనట్లుగా అనుమానిస్తున్నారు.

## పాక్‌తో భారత్‌కు ఇబ్బందికలిగే ఒప్పందమేమీ రష్యాకులేదు!

### క్రెమ్లిన్ ప్రతినిధి వెల్లడి



**మాస్కో, అక్టోబరు 5:** ఫైటర్ జెట్ ఇంజిన్ల సరఫరా, తయారీకోసం పాకిస్తాన్‌తో రష్యా ఒప్పందం జరిగిందన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని నిజానికి పాకిస్థాన్‌తో అలాంటి ఒప్పందమేదీ చేసుకోలేదని భారత్‌కు ఇబ్బందికరంగా అనిపించేంత పెద్ద ఒప్పందాలను తాము ఆదేశంతో చేసుకోలేదని రష్యా స్పష్టం చేసింది. భారత్‌కు ఇబ్బందికరంగా మారే చర్యలు తాము చేపట్టబోమని స్పష్టం చేసింది.

పాకిస్థాన్‌తో అలాంటి ఒప్పందం జరిగినట్లు ఎలాంటి ఆధారం లేదు. రానున్న కొద్ది రోజుల్లో రష్యా, భారత్ మధ్య పెద్ద ఒప్పందాలు జరుగుతాయని విశ్లేషించే పరిశీలకులకు ఈ వార్తల్లో లాజిక్ కనిపించదు. భారత్ ఇబ్బందిగా ఫీల్ అయ్యేంత పెద్ద ఒప్పందం పాకిస్తాన్‌తో రష్యా చేసుకోలేదు. పాక్‌తో ఆ స్థాయి సహకారం లేదు. భారత్, రష్యాల మధ్య చాలా ఉన్నత స్థాయిలో పరిచయాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంలో ఇరు దేశాల సహకారాన్ని చెడగొట్టేలా ఎవరో ప్రయత్నాలు చేస్తున్నారని క్రెమ్లిన్ వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ యుద్ధ విమానాల కోసం రష్యా ఇంజిన్లను సరఫరా చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. పాక్‌లో ఉన్న చైనా తయారీ ఫైటర్ జెట్లలో వాడే ఇంజిన్లను రష్యా సరఫరా చేస్తోందని పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ వార్తలు దేశంలో పొలిటికల్ హీట్‌ను పెంచాయి. ప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాయి.

బిజెపిపై కాంగ్రెస్ తీవ్రవిమర్శలుచేసింది. ప్రధాని నరేంద్ర మోడీ రష్యాను అత్యంత సన్నిహితమైన వ్యాపార భాగస్వామిగా చెబుతారని కానీ ఆ దేశం మన శత్రువుకు మద్దతునిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపణలు గుప్పించారు. మోడీది వ్యక్తిగతమైన దౌత్యం అని ఎద్దేవాచేశారు. రష్యా, పాక్‌మధ్య ఒప్పందం ఇతర దేశాలతో సంబంధాల విషయంలో ప్రధాని వైఫల్యాన్ని సూచిస్తుందని మండిపడ్డారు. ఆయన జాతీయ ప్రయోజనాలకంటే తనకు పేరు వచ్చే విషయాలకే ప్రాధాన్యతనిస్తారని ఘాటుగా వ్యాఖ్యానించారు. రష్యా ఎందుకు పాక్‌కు సహకారాన్ని అందిస్తుందో ప్రభుత్వం చెప్పి తీరాలన్నారు.

## భారీ వర్షాలకు విరిగిపడిన కొండచరియలు

### 17 మంది మృతి, మరికొందరికి గాయాలు




**డార్జిలింగ్, అక్టోబరు 5:** పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో మృతుల సంఖ్య 17కు చేరింది. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. మరికొందరికి తీవ్ర గాయాలయినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు బాలసోన్ నదిపై దూదియా వద్ద సిలుగుడిమరిక్ ప్రాంతాలను కలిపే ఇనుప వంతెన కుప్పకూలింది. దాంతో రాకపోకలు నిలిచిపోయాయి. కలింపాంగ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా పరిస్థితి దారుణంగా మారింది. 717 జాతీయ రహదారిపై కొండచరియలు విరిగి పడడంతో సిక్కిం-సిలిగురి మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. తీస్తా, మాల్ పర్వత ప్రాంత నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. భూటాన్‌లో భారీ వర్షాలతో బెంగాల్‌కు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు డార్జిలింగ్‌లోని పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు తూర్పు నేపాల్‌లోని కోషి ప్రావిన్స్‌లో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. 14 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. ఇలామ్ జిల్లాలో ఐదుగురు మరణించగా పటేగాన్, మన్సేబుంగ్, ద్యూమా, ధుసుని, రత్మాటే, ఘోసాంగ్ ప్రాంతాలలో మరో తొమ్మిది మంది మరణించారని అధికారులు తెలిపారు. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుండటంతో హెలికాప్టర్లను రంగంలోకి దింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు

## మణిపూర్‌లో ప్రభుత్వ పునరుద్ధరణకు బీరేన్‌సింగ్ కసరత్తు

**ఇంఫాల్,అక్టోబరు 5:** మణిపూర్ మాజీ సిఎం బీరేన్ సింగ్ నేతృత్వంలో బిజెపి ఎమ్మెల్యేలు ఢిల్లీలో మకాంవేశారు. ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆరాష్ట్రంలో ప్రభుత్వం పునరుద్ధరణ కోసం ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తెచ్చేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. బిజెపి ఎమ్మెల్యేలు హెచ్ డింగో, రాబిన్‌ద్రో, ఎస్ రంజన్, మాజీ మంత్రి గోవిందాస్ కొంథోజామ్, హిల్ ఏరియాస్ కమిటీ ఛైర్మన్ డింగాంగ్లంగ్ గంగ్మేయ్ ఈబృందంలో ఉన్నారు. హోంమంత్రి అమిత్ షా, జెపినడ్డా, ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ప్రధాని బిజీ షెడ్యూల్ దృష్ట్యా ఆయనను వారు కలుస్తారా లేదా అన్నది సందేహంగా ఉన్నది. కాగా, బిజెపి కేంద్ర నాయకత్వాన్ని కలవడం, మణిపూర్‌లో కొత్తప్రభుత్వాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని ఒత్తిడి చేయడం లక్ష్యంగా తాము ఢిల్లీకి చేరినట్లు బీరేన్‌సింగ్ తెలిపారు. రెండేళ్లుగా జాతి హింసతో ఆ రాష్ట్రం రగిలిన నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో సీఎం పదవికి ఆయన రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 13 నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మరోవైపు ఆగస్ట్‌లో పార్లమెంటు ఆమోదంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలల పాటు కేంద్రం పొడిగించింది. అయితే ఆ రాష్ట్రం కేంద్ర పాలనలో ఉన్నప్పటికీ అసెంబ్లీని రద్దు చేయలేదు. అసెంబ్లీని సస్పెన్షన్‌లో ఉంచారు.

## హమాస్ నిరాయుధీకరణలో వెనక్కితగ్గేదిలేదు

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు



**జెరూసలెం, అక్టోబరు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు హమాస్ పాక్షికంగా అంగీకరించిన మరుసటి రోజే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. హమాస్‌ను నిరాయుధీకరణ చేసే విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ఈ లక్ష్యాన్ని మంచి మాటలతో అయినా లేదా సైనిక చర్యతో అయినా సాధించి తీరతామని ఆదివారం స్పష్టం చేశారు. ఈ పరిణామం గాజా శాంతి చర్చల భవిష్యత్తుపై కొత్త సందేహాలను రేకెత్తిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో తెరపైకి వచ్చిన శాంతి ప్రణాళికలో భాగంగా యుద్ధాన్ని ముగించడం, బందీల విడుదల, గాజా పునర్నిర్మాణం వంటి కొన్ని అంశాలకు హమాస్ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో నెతన్యాహు విడుదల చేసిన ఒక వీడియో సందేశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ ప్రణాళిక ప్రకారం దౌత్యపరంగా లేదా మా సైనిక మార్గంలో హమాస్‌ను నిరాయుధీకరణ చేస్తాం. గాజాను నిస్సైనికీకరణ చేసి తీరతాం. ఇది సులభంగా జరగవచ్చు లేదా కఠినంగానైనా మేం చేసి చూపిస్తామని నెతన్యాహు హెచ్చరించారు. గాజాలో ఇజ్రాయెల్ సైన్యం నియంత్రణలో ఉన్న ప్రాంతాల నుంచి పూర్తిగా వైదొలగే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. మరోవైపు, బందీల విడుదల విషయంలో నెతన్యాహు ఆశాభావం వ్యక్తం చేశారు. మనం ఒక గొప్ప విజయం అంచున ఉన్నాం. రాబోయే కొద్ది రోజుల్లో, సుక్కోత్ పండుగ సమయంలోపే మన బందీలందరూ (మరణించిన వారితో సహా) తిరిగి వస్తారనే శుభవార్తను మీకు అందించగలనని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ అంశంపై సోమవారం ఈజిప్టులో ఇజ్రాయెల్, హమాస్ ప్రతినిధుల మధ్య కీలక చర్చలు జరగనున్నాయి. శాంతి చర్చలు ఒకవైపు జరుగుతున్నప్పటికీ గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా ఇజ్రాయెల్ జరిపిన తాజా వైమానిక దాడుల్లో ఆరుగురు మరణించినట్లు గాజా అధికారులువెల్లడించారు. ఇదిలా ఉండగా, ప్రాథమికంగా వెనక్కి వెళ్లేందుకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, హమాస్ ధ్రువీకరించిన వెంటనే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

## కేరళ అదృశ్య వ్యక్తికి రూ.25 కోట్ల బంపర్ లాటరీ



**తిరువనంతపురం, అక్టోబరు 5:** కేరళకు చెందిన ఓ వ్యక్తి జాక్ పాట్ కొట్టాడు. కేరళ తిరువోణం బంపర్ లాటరీలో గుర్తుతెలియని వ్యక్తి రూ.25 కోట్లు గెలుచుకున్నాడు. అయితే లాటరీ ఫలితాలు ప్రకటించి ఒక రోజైనా లాటరీ మొదటి బహుమతి విజేత ఎవరో ఇంకా మిస్టరీగానే ఉంది. విజేతకు లాటరీ టికెట్ (టిహెచ్ 577825) ఎర్నాకుళంలోని నెట్టూర్‌కు చెందిన లాటరీ ఏజెంట్ లతీఫ్ విక్రయించారని వెల్లడైంది. అయితే లాటరీ ప్రైజ్‌ను అందుకునేందుకు విజేత ఇంకా ముందుకు రాకపోవడం గమనార్హం. మరోవైపు, లాటరీలో రూ.25 కోట్లు గెలుచుకున్న వ్యక్తి నెట్టూర్ ప్రాంత వాసేనని తెలుస్తోంది. అజ్ఞాత వ్యక్తికి లాటరీ టికెట్‌ను డ్రాకు కేవలం ఒక రోజు ముందు అమ్మానని లతీఫ్ చెప్పాడు. అయితే దానిని ఎవరు కొన్నారో తనకు కచ్చితంగా తెలియదన్నాడు. తొలుత కొబ్బరి నూనె వ్యాపారి అయిన లతీశ్, ఇప్పుడు లాటరీ ఏజెన్సీని నడుపుతున్నాడు. రూ.25 కోట్ల విజేతకు టికెట్ అమ్మడం ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ సంవత్సరం తిరువోణం బంపర్ (బీఆర్92) టికెట్లను అమ్మడం పట్ల లతీశ్ చాలా సంతోషంగా ఉన్నాడు. లాటరీలో మొదటి బహుమతి టికెట్‌ను లతీఫ్ అమ్మడం గత మూడు నెలల్లో ఇది రెండో సారి. ఈ క్రమంలో తాను సాధించిన ఘనత గురించి లతీశ్ ఆనందం వ్యక్తం చేశాడు. నేను అమ్మిన టికెట్ బహుమతి గెలుచుకున్నందుకు నేను 100 శాతం సంతోషంగా ఉన్నాను. నేను దేవునికి కృతజ్ఞతలు చెప్పుకోవాలని లతీశ్ అన్నాడు. రూ. 25 కోట్ల బంపర్ బహుమతిని అమ్మే ఏజెంట్‌కు దాదాపు 10 శాతం అంటే రూ. 2.5 కోట్ల కమీషన్ లభిస్తుంది. ట్యాక్స్ రూ. 6.6 కోట్లుపోనూ రూ.15.40 కోట్లు ఉంటుంది. మొత్తం ఆదాయం రూ.15 కోట్లు దాటినందున పన్నుపై 37శాతం సర్ ఛార్జ్ (సుమారు రూ2.5 కోట్లు)ను విధిస్తారు. ఇవన్నీ పోనూ మిగతా డబ్బులు లాటరీ విజేతకు దక్కుతాయి. బంపర్ లాటరీ టికెట్లు రిలీజ్‌మరోవైపు, పూజ బంపర్ లాటరీ టికెట్లను కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ విడుదల చేశారు. తిరువనంతపురంలోని గోర్కీ భవన్‌లో జరిగిన తిరువోణం బంపర్ డ్రా వేడుకకు ముందు ఈ టికెట్లను రిలీజ్ చేశారు. ఈ పూజ బంపర్ లాటరీ డ్రాలో మొదటి బహుమతి విజేతకు రూ.12 కోట్లు అందుతాయి. ఈ బంపర్ లాటరీ టికెట్ ధర రూ.300గా నిర్ణయించారు. 3,32,130 మంది బహుమతులు అందజేయనున్నారు. పూజ బంపర్ లాటరీ డ్రా నవంబర్ 22న మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.



## నలుగురి హత్యలపై న్యాయవిచారణ జరపాలి

### లేదంటే నేను జైలులోనే కొనసాగేందుకు సిద్ధమే!

### పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్

**లేహ్, అక్టోబరు 5:** లడఖ్‌కు రాష్ట్రహోదాకోసం డిమాండ్ చేస్తూ ఇటీవల లేహ్ ప్రాంతంలో జనం నిరసనలకు దిగగా అల్లర్లు చెలరేగాయి. ఆ అల్లర్లలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 90 మందికి పైగా గాయపడ్డారు. దాంతో లఢఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఆయన జైలు నుంచి ఓ సందేశంపంపారు. లఢఖ్ ఘర్షణల్లో నలుగురు ప్రాణాలు కోల్పోవడంపై స్వతంత్ర్య దర్యాప్తు జరిపించాలని, లేదంటే తాను జైల్లోనే ఉండిపోయేందుకు సిద్ధంగా ఉన్నానని వాంగ్‌చుక్ తన సందేశంలో హెచ్చరించారు. కాగా, వాంగ్‌చుక్ ప్రస్తుతం జోధ్‌పూర్ సెంట్రల్ జైలులో ఉన్నారు. సోదరుడు కాత్సే తాన్ డోర్జే లేతో పాటు న్యాయవాది ముస్తఫా హాజీలు ఆయనను కలిసిన సందర్భంగా ఈ సందేశాన్ని పంపారు. తాను శారీరకంగా, మానసికంగా బాగానే ఉన్నానని, తన కోసం ప్రార్థిస్తున్న వారికి ధన్యవాదాలు అని తన సందేశంలో వాంగ్‌చుక్ పేర్కొన్నారు. ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాననిఅన్నారు. నలుగురి హత్యలపై న్యాయ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. లేదంటే తాను జైలులోనేఉండేందుకు సిద్ధంగా ఉన్నాననిచెప్పారు. లఢఖ్‌కు రాష్ట్రహోదా కోసం ప్రజలు, లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌చేస్తున్న డిమాండ్‌లకు మద్దతిస్తున్నానని పేర్కొన్నారు. ఈసందర్భంగా శాంతి, ఐక్యతను కాపాడుకోవాలన్నారు. అహింసా మార్గంలోనే మన పోరాటాన్ని శాంతియుతంగా కొనసాగించాలని ప్రజలకు సూచించారు. కాగా సోనమ్ వాంగ్‌చుక్ పిలుపుతోనే లేహ్‌లో ఆందోళనలు జరిగాయని ఆరోపించిన కేంద్రం జాతీయ భద్రతాచట్టం కింద ఆయనను అరెస్ట్ చేయించింది. ఈ చట్టం కింద అరెస్టయిన వ్యక్తిని విచారణ చేయకుండా 12 నెలలపాటు నిర్బంధించేందుకు చట్టం అనుమతిస్తుంది. ఈ క్రమంలోనే తన భర్తను విడుదల చేయాలంటూ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జే ఆంగ్మో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది.

## కోళ్లు, గొర్రెల వివరాలు అడగవద్దని చెప్పా

### కుల గణనపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్

**బెంగళూరు, అక్టోబరు 5:** కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో.. అధికారులు సర్వేను మరింత వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కులగణనకు వెళ్లే అధికారులకు ముందే తాను పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలను వారికి ఎన్ని కోళ్లు, గొర్రెలు, మేకలున్నాయి? ఎంత బంగారం ఉందనే వ్యక్తిగత ప్రశ్నలు, వివరాలు అడగవద్దని సూచించానన్నారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రజలు పంచుకోలేని వ్యక్తిగత ప్రశ్నలు అడగవద్దని చెప్పినట్లు తెలిపారు. కానీ సర్వే నిర్వహించే అధికారులు స్వతంత్ర కమిషన్‌కు చెందిన వారు కాబట్టి.. ఆ సమయానికి వారు ఏమి చేస్తున్నారో తెలియదన్నారు.

రూ. 420 కోట్ల అంచనా వ్యయంతో నిర్వహిస్తున్న ఈ సర్వేలో 60 ప్రశ్నల ప్రశ్నాపత్రం ఉందని.. అందులో అడిగే అన్ని ప్రశ్నలకు కచ్చితంగా సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం లేదని శివకుమార్ అన్నారు. సమాధానం చెప్పడం ఇష్టం లేకపోతే అధికారులు వారిని బలవంతం చేయకూడదని కోర్టు సైతం పేర్కొన్నట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అభ్యంతరాలను, ఖర్చును ప్రస్తావిస్తూ, ఎవరు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా కులగణనను పూర్తి చేస్తామన్నారు.

2015లో కర్ణాటక వెనకబడిన వర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణలు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్రంలో మరోసారి కులగణనను చేపట్టింది. సెప్టెంబరు 22న ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 7న ముగియనుంది.

## సంక్షిప్తంగా..

### కరూర్ తొక్కిసలాట పక్కా ప్రణాళికతో చేసిందే: ఖుష్బూ

**చెన్నై, అక్టోబరు 5:** టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట ఘటనపై నటి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఖుష్బూసుందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా ప్రణాళికతో, కావాలని చేసినట్లు కన్పిస్తోందని ఆరోపిస్తూ.. తమిళనాడు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తొక్కిసలాట ఘటనలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందని ఖుష్బూ పేర్కొన్నారు. ఇది ఎవరో కావాలని సృష్టించినట్లు ఉందన్నారు. విజయ్ ర్యాలీకి ప్రభుత్వం సరైన స్థలం ఇవ్వలేదని విమర్శించారు. 41 మంది ప్రాణాలు కోల్పోయారని.. మౌనంగా ఉన్న సిఎం స్టాలిన్ దీనిపై మాట్లాడాలన్నారు. ర్యాలీలో పోలీసులు లాఠీచార్జి ఎందుకు చేశారని ఆమె ప్రశ్నించారు. దీనిని సంబంధించిన చాలా విడియోలు బయటకు వచ్చాయన్నారు. కరూర్ విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి టివికెకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు.

### భారత్ నుంచి అంటార్కిటికాకు రవాణా విమానం!



**పనాజీ, అక్టోబరు 5:** భారత్‌నుంచి నేరుగా అంటార్కిటికాకు తొలిసారి రవాణా విమానం వెళ్లింది. దీనిలో భారీ సైన్స్ పరికరాలను పంపించారు. ఇందుకోసం రష్యా తయారీ ఐఎల్-76 అనే భారీ విమానం వినియోగించారు. దీనిని డ్రోనింగ్ మౌడ్ ల్యాండ్ అండ్ ఎయిర్ నెట్‌వర్క్ నిర్వహిస్తోంది. ఈ విమానంలో మొత్తం 18 టన్నుల దుస్తులు, ఔషధాలు, నిత్యావసరాలను పంపించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ విమానం గోవాలోని మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి వెళ్లింది. ఇది దక్షిణాఫ్రికాకు వెళ్లి.. అక్కడి కేప్‌టౌన్ నగరం మీదుగా తన గమ్యాన్ని చేరుకోనుంది. మన దేశం అంటార్కిటికాలో భారతీ, మిత్ర అనే రెండు రీసెర్చి బేస్‌లను నిర్వహి స్తోంది. 1981 నుంచి భారత్ అంటార్కిటికాలో ప్రయోగాలు చేస్తోంది. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ మార్పులు, అనుమతుల కోసం సుదీర్ఘకాలం ఎదురుచూడాల్సి రావడం, సముద్ర మార్గంలో తరలింపు ఆధారపడదగ్గది కాకపోవడం వంటివి నేషనల్ సెంటర్ ఫర్ పోలార్ అండ్ ఓషన్ రీసెర్చికి ఆందోళనకరంగా మారాయి.

### అలనాటి బాలివుడ్‌నటి సంధ్యాశాంతారామ్ కన్నుమూత



**ముంబయి, అక్టోబరు 5:** ప్రముఖ హిందీ సినీ నటి, దిగ్గజ దర్శకుడు వి. శాంతారామ్ సతీమణి సంధ్యా శాంతారామ్ (94) కన్నుమూశారు. వయోభారంతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆమె తన స్వగృహంలోనే తుదిశ్వాస విడిచారని సమాచారం. ఆమె మరణం పట్ల చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. సంధ్యా శాంతారామ్ సినీ రంగంలో సుదీర్ఘకాలం పాటు తనదైన ముద్ర వేశారు. ఆమె హిందీతో పాటు మరాఠీ సినిమాల్లో కూడా విజయవంతంగా నటించారు. అమర్ భూపాలి, ఝనక్ ఝనక్ పాయల్ బాజే, నవరంగ్, పింజారా వంటి చిత్రాలు ఆమెకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. ఈ చిత్రాలలో ఆమె పోషించిన పాత్రలు, ముఖ్యంగా ఆమె నృత్య ప్రదర్శనలు ఆమెను కలల నటిగా నిలిపాయి. నృత్యకళలో ఆమె చూపిన ప్రత్యేక ప్రతిభ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. సంధ్యా శాంతారామ్ మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేశారు.

### ఖలిస్థానీ వేర్పాటువాదసంస్థలకు కెనడానుంచే నిధులు!

**టొరంటో, అక్టోబరు 5 :** ఖలిస్థానీ వేర్పాటువాద సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయన్న వాస్తవాన్ని కెనడా ప్రభుత్వం తొలిసారి అధికారికంగా అంగీకరించింది. దేశంలోని మనీలాండరింగ్, ఉగ్రవాద ఫండింగ్‌పై విడుదల చేసిన ఒక కీలక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపింది. సేవా సంస్థల ముసుగులో జరుగుతున్న ఈనిధుల మళ్లింపుపై కెనడా ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. కెనడా ఆర్థిక శాఖ ఇటీవల విడుదల చేసిన అసెస్‌మెంట్ ఆఫ్ మనీలాండరింగ్, టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్స్ ఇన్ కెనడా 2025నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ సిక్ యూత్ ఫెడరేషన్ వంటి ఖలిస్థానీ వేర్పాటువాద గ్రూపులతో పాటు హమాస్, హెజ్‌బొల్లా వంటి సంస్థలు కూడా కెనడాలోని వ్యక్తులు, సంస్థల నుంచి ఆర్థిక సహాయం పొందుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది.

06-10pg12 ONG_06-10pg10.qxd 10/5/2025 11:14 PM Page 1



## బాక్సింగ్ ఫెడరేషన్ కప్‌లో సెమీస్‌కు భారత్ మహిళా బాక్సర్లు





**న్యూఢిల్లీ:** బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కప్-2025లో భారత్ మహిళా బాక్సర్లు అద్భుత ప్రతిభ కనపరిచి సెమీస్‌కు చేరుకున్నారు. వీరిలో మంజు రాణి, అంకుషిత, అరుంధతి, ప్రియ, పర్వీన్ ఉన్నారు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేత మంజు రాణి (రైల్వేస్) 5:0 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే ప్రపంచ యూత్ ఛాంపియన్ అంకుషిత బోరో (అస్సాం), మాజీ యూత్ వరల్డ్ ఛాంపియన్ అరుంధతి చౌదరి (సర్వీసెస్), అండర్22 రజత పతక విజేత ప్రియా (హర్యానా), ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత పర్వీన్ హుడా (ఎస్ఎఐ) కూడా ఆధిపత్య విజయాలతో సెమీఫైనల్‌ను నిర్ధారించారు. ఇక పురుషుల విభాగంలో, ప్రపంచ కప్ బ్రెజిల్ కాంస్య పతక విజేత మనీష్ రాథోడ్ (ఎఐపి), అండర్ 22 ఆసియా కాంస్య పతక విజేత రాకీ (ఎఐపి), ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత అమిత్ పంఘల్ (సర్వీసెస్) తమ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత మహ్మద్ హుసాముద్దీన్ (సర్వీసెస్) తన ఖ్యాతిని నిలబెట్టుకున్నాడు. బిఎఫ్ఐ కప్ ఎలైట్ పురుషుల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో తన ప్రారంభ బౌట్‌లో సర్వీసెస్‌కు చెందిన హర్ష్‌పై 5:0 తేడాతో ఆధిపత్యం చెలాయించాడు.

## అమెరికా చేతిలో భారత్ చిత్తు

### గుకేష్, అర్జున్, దివ్య, సాగర్ టీం ఓటమి



**న్యూఢిల్లీ:** చెక్‌మేట్ టోర్నమెంట్‌లో అమెరికా చెస్ జట్టు చేతిలో భారత్ చెస్ జట్టు ఓటమి చెందింది. యుఎస్ఎ వర్సెస్ ఇండియా అనే విలక్షణమైన మ్యాచ్‌లో భారత చెస్ జట్టు 0-5 తేడాతో బలమైన యుఎస్ఎ జట్టుచేతిలో చిత్తయింది. డల్లాస్, టెక్సాస్‌లోని ఆర్లింగ్టన్, ఈ స్పోర్ట్స్ స్టేడియంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఈ ఈవెంట్ లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్, ఎరిగైసి అర్జున్, ఇటీవల మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్ దివ్య దేశ్‌ముఖ్, హికారు నకమురా, ఫాబియాన్ కరువానా వంటి అగ్ర ఆటగాళ్లతో కూడిన భారత్, అమెరికా దేశాల టాప్ చెస్ స్టార్లు తలపడ్డారు. ఫాబియానో కరువానాతో తలపడిన అర్జున్ భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ పావులు కదపడంలో వెనుకబడిపోయాడు. ఆ తర్వాత వాజ్ అడెవుమి చేతిలో ఓడిపోయాడు. ఇటీవల పట్టాభిషేకం చేసిన యిప్‌తో జరిగిన మ్యాచ్‌లో దివ్య ఒత్తిడిలో తడబడింది. ఫలితంగా ఈ మ్యాచ్‌లో యిప్ 3-0 ఆధిక్యాన్ని యుఎస్ఎకి అందించాడు. ఆ తర్వాత రోజ్‌మన్‌తో జరిగిన పది నిమిషాల ఆటను షా డ్రాగా ముగించాడు. ఇక గుకేష్ వరుసగా పది, ఐదు నిమిషాల మ్యాచ్‌లలో నకమురాతో డ్రా చేసుకున్నాడు. దీంతో భారత్ 0-5 తేడాతో ఓడిపోయింది.

ఆట



### ఫెనెస్టా ఓపెన్‌లో ఛాంపియన్స్‌గా

## మనీష్, వైష్ణవి

**న్యూఢిల్లీ:** ఫెనెస్టా ఓపెన్ నేషనల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025, పురుషుల, మహిళల సింగిల్స్ విభాగంలో భారత్ ప్లేయర్లు మనీష్ సురేష్ కుమార్, వైష్ణవి అడ్కర్ ఛాంపియన్లుగా నిలిచారు. న్యూఢిల్లీలో జరిగిన తమిళనాడుకు చెందిన మనీష్, మహారాష్ట్రకు చెందిన వైష్ణవి వరుసగా పురుషుల మరియు మహిళల సింగిల్స్ టైటిళ్లను కైవసం చేసుకుని తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో, మనీష్ 6-4, 6-2 తేడాతో కీర్తివాసన్ సురేష్‌ను ఓడించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. మొదటి సెట్‌ను హోరాహోరీగా ఎదుర్కొన్న తర్వాత, మనీష్ తన జోరును కొనసాగించి రెండవ సెట్‌ను ముగించి కిరీటాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక మహిళల సింగిల్స్ ఫైనల్ పోరులో వైష్ణవి అడ్కర్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించి, ఆకాంక్ష నిట్టూర్‌ను 6-1, 6-2 తేడాతో ఓడించింది. వైష్ణవి దూకుడుగా ప్రారంభించి ప్రారంభంలోనే బ్రేక్ చేసి, తన ఖచ్చితమైన షాట్ మేకింగ్ మరియు దృఢమైన సర్వ్‌ను ఉపయోగించి వరుస సెట్లలో టైటిల్‌ను కైవసం చేసుకుంది. కాగా అండర్18 విభాగంలో, హర్షిణి ఎన్ 6-1, 2-6, 6-4 తేడాతో స్నిగ్ధ కాంతపై మూడు గంటల పాటు ఉత్కంఠభరితంగా జరిగిన పోరులో పోరాడి బాలికల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇక హృతిక్ కటకం గాయం కారణంగా రిటైర్ కావడంతో తవిష్ పహ్వా బాలుర సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది, స్కోరు 7-6(2), 1-0తో తవిష్‌కు అనుకూలంగా ఉంది. పురుషుల డబుల్స్ ఫైనల్‌లో నితిన్ కుమార్ సిన్హా-మాన్ కేశర్వాణి, మనీష్ సురేష్‌కుమార్-అభినవ్ సంజీవ్ ఎస్‌లను 6-4, 3-6 (10-5) తేడాతో ఓడించి విజయం సాధించారు. మహిళల డబుల్స్‌లో ఆకాంక్ష నిట్టురే-సోహా సాదిక్ జట్టు, జత పూజా ఇంగలే-యుబ్రాని బెనర్జీలను 6-2, 6-2 తేడాతో ఓడించింది.

# ముగ్గురు ఔట్

### ఛాంపియన్స్ ట్రోఫీ విజేతలకు షాక్

## జడేజా, షమీ, వరుణ్‌లకు ప్లేస్ నిల్

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ విజయానికి కారణమైన టీమిండియాకు నాయకత్వం వహించిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించారు. ఇదే సమయంలో ఈ ట్రోఫీ విజయానికి కీలకమైన మరో ముగ్గురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించారు. వారిలో రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నారు. ఈ







నెల 19 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా పర్యటనలో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీమిండియా సభ్యులను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పురుషుల సెలక్షన్ కమిటీ ప్రకటించింది. ఏడు నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్ రోహిత్ స్థానంలో శుభ్‌మాన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించడం వివాదాస్పదమైంది. అయితే ఆస్ట్రేలియా టెస్ట్‌లో ప్లేయర్‌గా రోహిత్‌కు అవకాశం కల్పించారు. దీంతో రోహిత్ భవిష్యత్తు ఇప్పటికే ప్రశ్నార్థకంగా ఉంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీని ఎంపిక చేయలేదు. ఛాంపియన్స్ ట్రోఫీలో, షమీ సెమీఫైనల్‌లో 3 వికెట్లు పడగొట్టి, జట్టు ఫైనల్‌కు చేరుకోవడానికి సహాయం చేశాడు. అతను టోర్నమెంట్‌లో భారత జట్టు తరపున అత్యంత విజయవంతమైన బౌలర్. తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. కానీ, ఇప్పుడు అతనికి జట్టులో చోటు లేదు. షమీ మాత్రమే కాదు, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ కూడా తొమ్మిది వికెట్లు పడగొట్టి, ఛాంపియన్స్ ట్రోఫీలో షమీ వికెట్‌ను సమం చేశాడు. భారత జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. సెమీఫైనల్, ఫైనల్‌లో వరుణ్ ఆర్థికంగా బౌలింగ్ చేశాడు. చెరో 2 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శన ఉన్నప్పటికీ, ఆస్ట్రేలియా పర్యటనకు అతనిని తప్పించడం ఆశ్చర్యకరం. మరో ముఖ్యమైన నిర్ణయం రవీంద్ర జడేజాను తప్పించడం. జడేజా టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగం. కానీ ఆ టోర్నమెంట్ అతనికి అంతగా ఆకట్టుకోలేదు. కేవలం 5 వికెట్లు మాత్రమే తీసుకుని 50 పరుగులు మాత్రమే చేశాడు. అయినప్పటికీ, ఇటీవల ఇంగ్లాండ్‌తోను, ఇప్పుడు వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్‌లలో తన బ్యాటింగ్‌తో తనను తాను నిరూపించుకున్నాడు. అయితే, ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయకుండా పక్కనపెట్టారు.



## ఇరానీ కప్ విజేత విదర్భ

### రెస్ట్ ఆఫ్ ఇండియాకు షాక్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ ఛాంపియన్ విదర్భ తమ జోరును చూపిస్తూ ఇరానీ కప్ నూ దక్కించుకుంది. బ్యాటర్లతో పాటు స్పిన్నర్ దూబే చెలరేగడంతో రెస్ట్ ఆఫ్ ఇండియాకు షాకిస్తూ మూడోసారి ట్రోఫీని అందుకుంది. 2018, 2019లో ఇరానీ కప్ విజేత అయిన విదర్భ ఈసారి కూడా ఛాంపియన్‌గా నిలిచింది. దూబే నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిని కూల్చడంతో 93 పరుగుల తేడాతో గెలుపొందింది. శతకంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన అథర్వ తైడే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. విదర్భ నిర్దేశించిన 361 పరుగుల ఛేదనలో రెస్ట్ ఆఫ్ ఇండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. 35/2తో ఐదో రోజు ఇన్నింగ్స్ కొనసాగించిన ఆ జట్టు ఐదో ఓవర్లోనే కెప్టెన్ రజత్ పాటిదార్ వికెట్ కోల్పోయింది. రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్‌లు సైతం త్వరగా వెనుదిరగడంతో 80 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది రెస్ట్ ఆఫ్ ఇండియా. అనంతరం యశ్ ధుల్(92), సరాన్ష్ జైన్(29)లు ఆరో వికెట్‌కు 53 పరుగులు జోడించింది ఆదుకున్నారు. కానీ, జైన్ ఎల్బీగా ఔట్ కావడంతో 156/6తో లంచ్‌కు వెళ్లింది రెస్ట్ ఆఫ్ ఆండియా. ఆ తర్వాత మానవ్ సుతార్ (56), ధుల్ ద్వయం 103 పరుగుల భాగస్వామ్యంలో విదర్భను భయపెట్టారు. కానీ సెంచరీకి చేరువైన ధుల్‌ను, అన్షుల్ కంబోజ్‌ను యశ్ ఠాకూర్ ఔట్ చేయడంతో ఆ జట్టు ఆశలు ఆవిరయ్యాయి. టీ బ్రేక్ లోపే రెస్ట్ ఆఫ్ ఇండియాను 267కు ఆలౌట్ చేసిన విదర్భ హ్యాట్రిక్ ట్రోఫీతో చరిత్ర సృష్టించింది. నాగ్‌పూర్‌లోని వీసీఏ స్టేడియంలో విదర్భ బౌలర్ల ధాటికి రెస్ట్ ఆఫ్ ఇండియా కుప్పకూలింది. తొలి వికెట్‌కు 52 పరుగుల శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయింది. కెప్టెన్ రజత్ పాటిదార్(66), అభిమన్యు ఈశ్వరన్(52)లు రాణించగా, యశ్ ఠాకూర్ విజృంభణతో ఆ జట్టు214కే ఆలౌట్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో అథర్వ తైడే(143) మారథాన్ ఆటతో ఆదుకోగా, యశ్ రాథోడ్(91) మెరవగా విదర్భ 312 రన్స్ చేసింది. రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లలో ఆకాశ్ దీప్ (351), సరన్ష్ జైన్(294)లు రాణించారు.

## నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 316 భారీ స్కోర్



### 172 / 3తో క్రీజులో భారత్

### కెప్టెన్ శ్రేయస్, రియాన్

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో ఆసీస్ భారీ స్కోర్ చేసింది. ఆదివారం టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.1 ఓవర్లలో 316 పరుగుల స్కోర్ చేసింది. కూపర్ కన్నోలీ 64, లియామ్ స్కాట్ 73, కెప్టెన్ జాక్ ఎడ్వర్డ్స్ 89తో అర్ధ సెంచరీలు చేసి సత్తా చాటి ఆసిస్ భారీ స్కోర్ చేసేందుకు దోహదపడ్డారు. 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన దశలో కన్నోలీ, లిచ్లన్ షా (32) సాయంతో ఆసీస్ ఇన్నింగ్స్‌కు జీవం పోశాడు. ఆ తర్వాత లియామ్ స్కాట్, ఎడ్వర్డ్స్ సంచలన ఇన్నింగ్స్‌లతో భారీ స్కోకర్ అందించారు. భారత్ బౌలర్లలో అర్షదీప్ షింగ్, హర్షిత్ రాణా చెరో 3 వికెట్లు తీయగా, పార్ట్ టైమ్ బౌలర్ ఆయుష్ బదోని 2, గుర్జప్నీత్ షింగ్, నిషాంత్ సంధు తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 317 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ శతకంతో విరుచుకుపడటంతో 24 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేసింది. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ తన శైలికి విరుద్ధంగా నిదానంగా ఆడి 25 బంతుల్లో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. తిలక్‌వర్మ 3 పరుగులతో నిరాశపరిచాడు. కెప్టెన్ శ్రేయష్ అయ్యర్ (17), రియాన్ పరాగ్ (22) క్రీజ్‌లో ఉన్నారు. భారత్ గెలవాలంటే 26ఓవర్లలో మరో145 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో ఇంకా 7 వికెట్లు ఉన్నాయి.

వాణిజ్యం

## చిన్న బ్యాంకుల్లోనూ సీనియర్ సిటిజన్స్‌కు అధిక వడ్డీ!



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** అధిక వడ్డీ కోరుకునే వారికి పలు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇపుడు అధిక వడ్డీలు ఆఫర్ చేస్తున్నాయి. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 3 సంవత్సరాల మెచ్యూరిటీ టెన్యూర్ గల్ డిపాజిట్లకు గరిష్టంగా 8.15 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్ రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి అసలు, వడ్డీ కలిపి రూ. 6,21,830 వరకు వస్తాయి. స్లైస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 18 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు టెన్యూర్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ అందిస్తోంది. ఇందులో సీనియర్ సిటిజన్ రూ.5 లక్షలు జమ చేస్తే 3 ఏళ్ల నాటికి చేతికి అసలు వడ్డీ కలిపి రూ. 6,15,850 వరకు వస్తుంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం 2 ఏళ్ల నుంచి 3 సంవత్సరాల వరకు మెచ్యూరిటీ ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఏకంగా 8 శాతం వడ్డీ ఇస్తోంది. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం 3 ఏళ్ల టర్మ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.50 శాతం మేర వడ్డీ అందిస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత చేతికి మొత్తం రూ. 6,12,000 పైన అందుతాయి. చాలా మంది స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెనకడుగు వేస్తారు. అయితే, వీటిల్లోనూ డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత బీమా కవరేజీ ఉంటుంది.

### నెలలో రూ.23,885 కోట్ల

## ఎఫ్‌పిఐల విత్‌డ్రా!




**ముంబయి, అక్టోబరు 5:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి సెప్టెంబరు నెలలో రూ. 23,885 కోట్ల రూపాయలు విత్‌డ్రాచేసుకునానరు. దీనితోఈ ఏడాది ఇప్పటివరకూ మార్కెట్లనుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.1.58 లక్షలకోట్లుగా ఉన్నాయని డిపాజిటరీ డేటా వివరాలతో స్పష్టం అవుతోంది. వరుసగామూడోనెలలో కూడా విదేశీ ఇన్వెస్టర్లు విత్‌డ్రాకే మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. ఆగస్టులో 34,990 కోట్లు, జులైలో 17,700 కోట్లు కూడా విత్ అయ్యాయి. మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ సంస్థ ప్రిన్సిపల్ మేనేజర్ హిమాంశు శ్రీవాస్తవా మాట్లాడుతూ ఈ అమ్మకాలు అనేక అంశాలతోముడిపడి ఉన్నాయని, అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత పాలసీ మార్పులు వంటివి కూడా తోడవుతున్నాయన్నారు. అలాగే భారత దిగుమతులపై అమెరికా 50శాతం సుంకాలు, హెచ్‌వన్‌బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంపు వంటివి ఎగుమతి ఆధారిత రంగాల సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని చెప్పారు. వీటితోపాటు భారత్‌రూపాయి గణనీయంగా పతనం అయింది. డాలరుతో రూపాయి మారకం విలువలు రికార్డుస్థాయికి క్షీణించాయి. జిఎస్టీ హేతుబద్ధీకరణతో కొంతమేర మార్కెట్లకు ఊతం ఉంటుందని కొందరు ట్రేడర్లు చెపుతున్నారు. ఇప్పటికీ కూడా భారత్ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధిచెందుతునన దేశంగా పరిగణించవచ్చుని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. భారత్ డెట్ మార్కెట్లలో ఎఫ్‌పిఐలు 1085 కోట్లు పెట్టుబడులు పెట్టారు. డెట్ మార్కెట్లలో ఎఫ్‌పిఐల పరిమితి 1213 కోట్లవరకూ ఉంది. ఆపరిమితికి లోబడే విదేశీ పెట్టుబడులు వచ్చినట్లు విశ్లేషకుల అంచనా.

### ఈక్విటీలపై కార్పొరేట్

## త్రైమాసిక ఫలితాలు



### ఈ వారంలో సెన్సెక్స్, నిఫ్టీల ట్రేడింగ్‌లో కీలక పరిణామాలు

**ముంబయి, అక్టోబరు 5:** భారత్ ఈక్విటీ మార్కెటుకు ఈ వారంలో అంతర్జాతీయ పరిణామాలు స్థూల ఆర్థిక గణాంకాలతోపాటు ఐటి దిగ్గజాలు టిసిఎస్ వంటి వాటి కార్పొరేట్ ఫలితాల ప్రభావం అధికంగా ఉంటుంది. విదేశీ ఫండ్స్ రాకపైనా ట్రేడర్లు దృష్టిసారిస్తారు. సెప్టెంబరులో ఎఫ్‌పిఐలు ఎక్కువ విత్‌డ్రా కావడంతో ట్రేడర్లు అప్రమత్తం అయ్యారు. ఈ వారం రెండోత్రైమాసికం ఫలితాల సీజన్‌గా ఉంటుంది. టిసిఎస్ ఈనెల 9న ఫలితాలు వెల్లడిస్తుంది. హెచ్ఎస్‌బిసి సర్వీస్, కాంపోజిట్ పిఎంఐ గణాంకాలు కూడా అదేరోజువ ఇడుదలవుతాయి. అలాగే ఇప్పటివరకూ బ్యాంకింగ్‌రంగంలోని రుణాలు, డిపాజిట్ల వృద్ధికూడా ప్రభావితంచేస్తాయన్నది అంచనా. ఇక ఈ వారంలోనే భారీ ఐపిఒలు వస్తున్నాయి. టాటాక్యాపిటల్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వంటి మెగా ఐపిఒలు వస్తున్నాయి. అలాగే ఫెడ్‌రిజర్వు మినిట్స్, నిరుద్యోగ గణాంకాలు, వినియోగరంగ సెంటిమెంట్‌లు కూడా ఈ వారం మార్కెట్లకు కీలకం అవుతాయని విశ్లేషకుల అంచనా. డాలరుతో రూపాయి మారకం విలువలు, పదేళ్ల బాండ్ల రాబడులు, బంగారం వెండి ఆభరణాల ధరవరలు కూడా ఈక్విటీసూచీల్లో ఆరంగ కంపెనీలపై ప్రభావంచూపిస్తాయి. అలాగే ఐటి దిగ్గజాల్లో కొనసాగుతున్న లేఆఫ్‌లు, విదేశీ ఉద్యోగులకు అమెరికా టెక్ కంపెనీల ఉద్వాసన వంటివి టెక్కీరంగం షేర్లపై ప్రభావం ఉంటుంది. గతవారంలో బిఎస్ఇ సెన్సెక్స్ 780.71 పాయింట్లుపెరిగితే నిఫ్టీ 239.55 పాయింట్లవరకూ పెరిగింది. శెలవులకారణంగా గతవారం కొద్దిరోజులే ట్రేడింగ్‌జరిగినా ఈ వారం రెండోత్రైమాసిక ఫలితాలు మార్కెట్లకు కీలకం కానున్నాయి.

## క్యాష్ ఆన్ డెలివరీలపై అదనపు ఛార్జీలు



### దోపడీని ఉపేక్షించమని కేంద్రం సీరియస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఆన్‌లైన్ కొనుగోళ్లలో వినియోగదారుల్ని ఆకర్షించే ముఖ్య సదుపాయాల్లో క్యాష్ ఆన్ డెలివరీ కూడా ఒకటి. అయితే ఇక్కడ ప్రముఖ ఇ కామర్స్ సంస్థలు ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నాయన్న ఫిర్యాదులపై కేంద్రం దృష్టిసారించింది. ఎట్టిపరిస్థితుల్లోనుపేక్షించేదిలేదని, కఠిన చర్యలు తప్పవని కేంద్ర వినియోగ వ్యవహారాలశాఖ హెచ్చరించింది. ఈకామర్స్ సంస్థలు సైలెంట్‌గా ఎక్కువ వసూలు చేస్తున్నాయన్న సంగతి అందరికీ తెలియకపోయినా ఇలా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్న ఇ కామర్స్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఇది కస్టమర్లను దోపిడీకి గురి చేయడమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై దర్యాప్తునకు ఆదేశించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. ఇటీవల పలు ఇ కామర్స్ సంస్థలు సీవోడీ (క్యాష్ ఆన్ డెలివరీ) ఆప్షన్ ఎంచుకున్నందుకు ప్రత్యేకంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లుగా వినియోగదారుల వ్యవహారాల విభాగానికి కంప్లైంట్స్ వచ్చాయి. ఇ కామర్స్ సంస్థలు ఆఫర్ హ్యాండ్లింగ్ ఫీజు, పేమెంట్ హ్యాండ్లింగ్ ఫీజు, ప్రొటెక్ట్ ప్రామిస్ ఫీజు అని కొత్త కొత్త ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. ఈ పోస్టుపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించారు. ఇలా అదనపు ఛార్జీలు వసూలు చేయడం అనేది వినియోగదారుల్ని తప్పుదోవ పట్టించి దోపిడీ చేసే చీకటి విధానమే అని అన్నారు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఇ కామర్స్ సెక్టార్‌లో పారదర్శకత, న్యాయమైన విధానాలు కొనసాగించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేసింది కేంద్రం. ఆన్‌లైన్ షాపింగ్ అనేది.. వినియోగదారులకు మరింత విశ్వసనీయంగా ఉండేలా ఇ కామర్స్ సంస్థల మోసపూరిత విధానాల్ని నియంత్రించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది.

## బిట్‌కాయిన్ రికార్డు ధర!



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ఈ రోజు మరోసారి సరికొత్త రికార్డుస్థాయికి చేరింది. ఆదివారం ఆసియా మార్కెట్లలో బిట్‌కాయిన్ ధర 125,689 డాలర్లకు చేరుకుంది. ఇది ఆగస్టు 14న సృష్టించిన మునుపటి గరిష్టం 124,514డాలర్లను అధిగమించింది. ఈ ఏడాది ఇప్పటివరకు బిట్‌కాయిన్ ధర 30శాతం కంటే ఎక్కువ పెరిగింది. బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్‌లో కొత్త పెట్టుబడులు ఈ ర్యాలీకి ఊతం ఇచ్చాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో బుధవారం నుంచి ప్రభుత్వ షట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. మార్కెట్ నిపుణులు దీనిని డీబేస్‌మెంట్ ట్రేడ్ అని పిలుస్తున్నారు. ఇక్కడ డాలర్ విలువ తగ్గుతుందనే భావనతో బిట్‌కాయిన్ వంటి ఆస్తులకు డిమాండ్ పెరుగుతోంది. స్టాక్స్, బంగారం, ఇతర సేకరణ వస్తువులు కూడా గరిష్ట స్థాయిలకు చేరుతున్నాయి. డాలర్ విలువ తగ్గుతుందన్న నేపథ్యంలో బిట్‌కాయిన్ లాభపడుతోందని క్రిప్టో ప్రైమ్ బ్రోకరేజ్ సంస్థ ఫాల్కన్‌ఎక్స్ మార్కెట్స్ కో హెడ్ జోషువా లిమ్ అన్నారు. అక్టోబర్ బిట్‌కాయిన్‌కు శుభవార్త తెచ్చే నెల అని చెప్పవచ్చు. ఎందుకంటే గత 10 సంవత్సరాల్లో 9 సార్లు ఈ నెలలోనే బిట్‌కాయిన్ ధర పెరిగింది. ఈ కారణంగా ఈ నెలను ఉప్టోబర్ అని పిలుస్తారు. ఇప్పుడు కూడా ఈ ట్రెండ్ కొనసాగుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ శుక్రవారం రికార్డు స్థాయిలకు చేరడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పెద్ద ఒప్పందాలు, బిట్‌కాయిన్‌పై పెరుగుతున్న నమ్మకం ఈ ర్యాలీకి ఊతమిచ్చాయి. అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో క్రిప్టో కరెన్సీలకు అనుకూలమైన చట్టాలు అమలులోకి వచ్చాయి. ఈ వాతావరణం బిట్‌కాయిన్ ధర పెరుగుదలకు దోహదపడింది. మైఖేల్ సేలర్ నేతృత్వంలోని స్ట్రాటజీ పబ్లిక్ కంపెనీలు బిట్‌కాయిన్‌ను పెద్ద ఎత్తున కొనుగోలు చేసేలా చేశాయి. ఈ వ్యూహం ఇతర చిన్న క్రిప్టోలైన ఈథర్ వంటి ఆస్తులకు కూడా విస్తరించింది.

## జూలియన్ ఆగ్రో బంపర్ ఆఫర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** లార్జ్ క్యాప్ కేటగిరిలోని కన్‌స్ట్రక్షన్ సెక్టార్ సంస్థ జూలియన్ ఆగ్రో ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ బంపర్ ఆఫర్ ఇచ్చింది. తమ షేర్ హోల్డర్లకు ఉచితంగా షేర్లు ఇస్తామని తెలిపింది. కంపెనీ బోర్డు డైరెక్టర్స్ 1:1 రేషియోలో బోనస్ షేర్లు ఇచ్చేందుకు అంగీకరించారు. 100 షేర్లు కొన్న వారికి మరో 100 షేర్లు ఉచితంగా లభిస్తాయి. ఇక ఈ బోనస్ షేర్ల రికార్డు డేట్ ఈనెల 6గా నిర్ణయించారు. ఈ కంపెనీ షేర్లు అక్టోబర్ 6న ఎక్స్‌బోనస్ ట్రేడ్ చేయనున్నాయి. జూలియన్ ఆగ్రో ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ కంపెనీ స్టాక్ రూ. 10 లోపు ధర ఉన్న ఒక పెన్నీ స్టాక్. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం ఇటీవలే కంపెనీ బోర్డు డైరెక్టర్స్ భేటీ అయ్యి 1:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయడానికి ఆమోదం తెలిపారు. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరును తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్న వారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉండే 1 ఈక్విటీ షేరుని బోనస్ రూపంలో ఇస్తాని తెలిపింది. ఇక ఈ బోనస్ షేర్లు ఇచ్చేందుకు రికార్డు డేట్ ఈనెల 6గా బోర్డు డైరెక్టర్స్ నిర్ణయించారు. ఆ తేదీలోపు షేర్లు కొన్నవారికి ఉచిత షేర్లు పొందేందుకు అర్హత లభిస్తుంది. మరోవైపు కంపెనీకి బోర్డు డైరెక్టర్స్ మరోసారి ఈనెల 21వ తేదీ సమావేశం కానుంది. 2026 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నెలతో ముగిసే రెండవ త్రైమాసికానికి ఆడిట్ చేయని కంపెనీ ఆర్థిక ఫలితాలను ఆమోదించనున్నారు. రెండో మధ్యంతర డివిడెండ్ సైతం ఆమోదం తెలుపనున్నట్లు కంపెనీ వెల్లడించింది. గత వారంలో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్లో జూలియన్ ఆగ్రో ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ స్టాక్ ధర 2.48 శాతం నష్టంతో రూ. 6.86 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ. 17.22, కనిష్ఠ ధర రూ. 6.55 వద్ద ఉన్నాయి. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 41 కోట్ల వద్ద ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps